ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కడప

fb.com/vaartha Digital

Published from Kadapa, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-9-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 222 పేజీలు: 10+4 వెల: 6.50


భారత్, మారిషస్ మధ్య దృఢమైన ద్వైపాక్షిక బంధం

అమెరికాలో ఉధృతంగా 'కిస్సింగ్ బగ్'

5



## పెండింగ్ బిల్లుల ఆమోదంపై ఇంకా సస్పెన్స్

### తీర్పు రిజర్వు చేసిన 'సుప్రీం'!

రాష్ట్రపతి, గవర్నర్ల వ్యవహారంపై 10 రోజులపాటు సాగిన విచారణలు

సుప్రీం తీర్పుకోసం పలురాష్ట్రాలు ఉత్కంఠతో ఎదురుచూపు

భవిష్యత్తులో అనుసరించే మార్గదర్శకాలపై సుప్రీం ఏం చెప్పబోతోంది!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:** పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే ఆటోమెటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ >>2


# అంచనాలు అందుకోండి

## ప్రభుత్వ విజయాల్లో కలెక్టర్లు కీలకం

### మానవీయకోణంతో పనిచేయండి

### 12 జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం

### వారితో విసిలో మాట్లాడిన సిఎం చంద్రబాబు



గురువారం కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ విజయాల్లో కలెక్టర్లే కీలకం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎం మాట్లాడారు. సమర్థవంతమైన పాలన అందించే విషయంలో వారికి దిశా నిర్దేశం చేశారు. 360 డిగ్రీల్లో పనితీరు పరిశీలించి మీకు కలెక్టర్లుగా అవకాశం ఇచ్చాను...నా ఆలోచనలు, అంచనాలు అందుకోండి...బెస్ట్ పెర్ఫామెన్స్ ఇవ్వండి అని సిఎం సూచించారు. సిఎం అంటే కామన్ మ్యాన్ అని నేను చెపుతున్నా.. మీరూ అదేపాటించండి.. ప్రజలకు అందుబాటులో ఉండండి.. నిత్యంవారితో మమేకం అవ్వండి... అన్నింటికీ రూల్స్ కాదు... మానవీయ కోణంలో పనిచేయండి. అప్పుడే మీకు, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది అని సిఎం అన్నారు.

**ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాలి**

కలెక్టర్లుగా పోస్టింగులు ఇస్తున్న సందర్భంగా సిఎం మాట్లాడుతూ" నేను 1995లో మొదటి సారి సిఎం అయ్యాను. 30 ఏళ్లలో 15 యేళ్ల సిఎంగా ఉన్నాను. ఎంతో మంది అధికారులను నియమించాను. చాలా మందితో పనిచేయించుకున్నాను. అయితే ఈ సారి కలెక్టర్లకు పోస్టింగ్‌ల విషయంలో మరింత గట్టి కసరత్తు నిర్వహించాను. గతంలో ఎప్పుడూ ఇంత కసరత్తు చేయలేదు. దీనికి కారణంఉంది. అనేక సమస్యల మధ్య ఏడాది క్రితం మనం పాలన ప్రారంభించాం. ప్రజలు మాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వాటిని తీర్చాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో ఇప్పటికే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. వీటిని మరింత వేగంగా ముందుకు తీసుకువెళ్లాల్సి ఉంది. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే కలెక్టర్లే కీలకం. మీపనితీరే ప్రభుత్వానికి విజయాలను తెచ్చి పెడుతుంది. 1995లో >>2



డెహ్రాడూన్‌లో వరదబాధితులతో ప్రధాని మోదీ

## వరద బాధిత ఉత్తరాఖండ్‌కు రూ.1200 కోట్ల తక్షణసాయం: ప్రధాని మోడీ

**డెహ్రాడూన్, సెప్టెంబరు 11:** వరదలు, భారీ వర్షాలతో అతలాకుతలం అయిన ఉత్తరాఖండ్ రాష్ట్రానికి తక్షణ ఉపశమనంగా రూ.1200 కోట్లు ఆర్తికసాయం అందిస్తామని ప్రధాని నరేంద్రమోడీరాష్ట్ర ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. కుండపోత వర్షాలు, కొండచరియలు విరిగిపడటం, ఆపై వరదలతో అతలాకుతలం అయిన రాష్ట్రాన్ని అన్నివిదాలా ఆదుకుంటామని చెప్పారు. ఇందుకోసం ప్రధానిమోడీ మరణించిన కుటుంబాలకు రూ.2 లక్షలు, తీవ్ర గాయాలపాలయిన వారికి ఒక్కొక్కరికీ 50 వేల వంతున పరిహారం అందించనున్నట్లు తెలిపారు.



గురువారం తిరుమలలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలమ్మకి స్వాగతం పలుకుతున్న టిటిడి అధికారులు

## తిరుమలలో కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్

### నేటి ఉదయం అభిషేకసేవ దర్శనం

**తిరుమల,సెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకోవడానికి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ గురువారం సాయంత్రం ఇక్కడకు చేరుకున్నారు. ఆమెకు పద్మావతి అతిథిగృహాల ప్రాంతంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ మురళీకృష్ణ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. కాగా నేటి ఉదయం స్వామివారి అభిషేకసేవలో పాల్గొని శ్రీవారిని దర్శించుకోనున్నారు. రెండురోజుల తిరుపతి,తిరుమల పర్యటనకోసం ఆమె గురువారం మధ్యాహ్నం తిరుపతికి విచ్చేశారు. రాష్ట్రమంత్రి పయ్యావుల కేశవ్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ స్వాగతం పలికారు.

# విషజ్వరాలతో విలవిల

## ఎన్టీఆర్ జిల్లాలో ఇద్దరు మహిళలు మృతి



అర్బన్ ఆస్పత్రిలో రోగులను పరామర్శిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,సెప్టెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** డయేరియా, విష జ్వారాలతో ఎన్‌టిఆర్ జిల్లాలో ఇద్దరు మహిళలు మరణించారు. విజయవాడలో డయేరియా ప్రబలి ఒకరు మరణించారు, సుమారు 50 మంది వరకు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు..విరోచనాలు, వాంతులతో బాధపడుతున్న విజయవాడ న్యూ రాజరాజేశ్వరి పేటకు చెందిన శ్రీరామ నాగమణి (61) ప్రభుత్వాస్పత్రిలో చేరారు. చికిత్స పొందుతూ మరణించారు. అతిసార బారిన పడిన సుమారు 50 మంది వరకు విజయవాడ ప్రభుత్వాస్పత్రి, వివిధ అర్బన్ హెల్త్ సెంటర్లలో చికిత్స పొందుతున్నారు. రాజరాజేశ్వరిపేటలో నమోదు ప్రబలుతున్న డయేరియా కేసుల నేపథ్యంలో ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ పలు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం 41 మందికి చికిత్స అందిస్తున్నామని, అందరి పరిస్థితి నిలకడగా >>2



## తురకపాలెంలో వైద్యనిపుణుల బృందం సమగ్ర పరిశీలన

### గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడి

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 11:** గుంటూరు గ్రామీణ మండలం తురకపాలెం గ్రామంలో వైద్యారోగ్య పరిస్థితిని జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం(ఎన్ సీ డీ సీ) ఎన్ సీ డీ సీ సంయుక్త సంచాలకులు డా. హేమలత, డా. ప్రవీణ్ నేతృత్వంలోని నిపుణుల బృందం సమగ్ర పరిశీలన గురువారం కొనసాగిందని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ తెలిపారు. గుంటూరు మెడికల్ కళాశాలలోని ఎస్ పీ ఎం బృందం మరియు ప్రైవేటు ఆసుపత్రులలోని ఇన్ఫెక్షన్స్ వ్యాధుల నిపుణులు మరణకారణాలపై విశ్లేషణ కొనసాగుతుందన్నారు. గుంటూరు సమగ్ర ఆసుపత్రి నిపుణులైన వైద్యులు రోగులకు వీశి సెషన్లు నిర్వహించి, మందులు ఇతర పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రత, సురక్షిత ఆహార అలవాట్లపై అవగాహన కార్యక్రమాలు వైద్యారోగ్యశాఖ అధికారులు విస్తృతంగా నిర్వహిస్తున్నారన్నారు. వైద్యరోగ్య శాఖ రాష్ట్ర స్థాయి నిపుణుల కమిటీ గ్రామ ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ అసాధారణ మరణాలపై విచారణ >>2

# ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు



### పురోగమనంలో పారిశ్రామిక అభివృద్ధి

### రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు ఖరారు: మంత్రి భరత్

**విజయవాడ,సెప్టెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రధాన ప్రతి పక్షం ఎన్ని అడ్డంకులు సృష్టించినా సరే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగ అవకాశాలను కల్పించి తీరుతామని పరిశ్రమలు, వాణిజ్యం.ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అన్నిరంగాల్లో సమగ్రాభివృద్ధి చెందుతున్నదన్నారు. గత ప్రభుత్వ హయాంలో తిరోగమనంలో ఉన్న పారిశ్రామిక అభివృద్ధి నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో పురోగమనంలో ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రే మన రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్నందున, ఆయన మీద ఉన్న విశ్వాసంతో ప్రభుత్వం ఏర్పడి కేవలం 15 మాసాల కాల వ్యవధిలోనే దాదాపు రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు ఖరారు అయ్యాయన్నారు. అయితే రాష్ట్రంలో జరుగుచున్న పారిశ్రామిక పురోగమనాన్ని ఓర్వలేని ప్రధాన ప్రతి పక్షం తప్పుడు కథనాలతో విషం చిమ్ముతున్నదన్నారు. ఏ పరిశ్రమకు అయినా భూమిని కేటాయించే విషయంలో ప్రభుత్వం ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ ఎన్నో స్థాయిల్లో వెరిఫికేషన్లు అయిన తదుపరి మాత్రమే ఆ భూమికి సేల్ అగ్రిమెంట్ చేయడం జరుగుతుందన్నారు. పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన విషయంలో ప్రభుత్వం నిర్థేశించిన నిబంధలను నెరవేర్చిన తదుపరే సేల్ డీడ్ >>2

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

# 10 మంది నక్సల్స్ హతం

### కేంద్రకమిటీ సభ్యుడు మనోజ్ మృతి

### ఇద్దరు పోలీసులకు తీవ్ర గాయాలు

### విమానంలో రాయ్‌పూర్‌కు తరలింపు



కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రత బలగాలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని గరియాబాద్, సుక్మా జిల్లాల సరిహద్దు దండకారణ్యంలోని ధానా మలేవాహి ప్రాంతంలో గురువారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో ఆపరేషన్ కగార్‌లో భాగంగా భద్రత బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారాస పడడంతో ఇరు వర్గాల మధ్య ఒక్కసారిగా ఎదురుకాల్పులు చోటు చేసుకున్నట్లు చత్తీస్‌ఘడ్ సుక్మాజిల్లా పోలీస్ అధికారులు వెల్లడించారు. ఈ భీకర భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మోడం బాలకృష్ణ అలియాస్ మనోజ్ మృతి చెందినట్లు తెలుస్తుంది. ఈయనతో పాటు ఈ ఎన్‌కౌంటర్‌లో మరో 10మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. మరోపక్క సత్తర్ వంతెన ప్రాంతంలో 800 మీటర్ల ముందు నక్సలైట్లు అమర్చిన మందు పాతరలను గుర్తించిన భద్రత బలగాలు ఆ ఎల్ఈడి మందు పాతర పేళడంతో సెర్చ్ అపరేషన్‌లో ఉన్న భద్రత బలగాల ఇన్‌స్పెక్టర్ దివాన్‌సింగ్ గుర్జార్, >>2



## నేపాల్ తాత్కాలిక ప్రధానిగా కుల్మన్ ఘీసింగ్!

### హింసాకాండ నుంచి తెప్పరిల్లుతున్న జనం

**కఠ్మాండూ, సెప్టెంబరు 11:** రాజకీయ అస్థిరతలో కూరుకుపోయిన నేపాల్‌కు తాత్కాలిక ప్రధానిగా కుల్మన్ ఘీసింగ్ బాధ్యతలు తీసుకోకున్నట్లు తెలుస్తోంది. ఆయన పేరును జన్-జడ్ ప్రతిపాదించగా.. అన్ని వర్గాల నుంచి ఆమోదం లభించినట్లు సమాచారం. మారికాసేపట్లో ఈ నియామకంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. నేపాల్‌లో తాత్కాలిక ప్రభుత్వాధినేత రేసులో మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కి, కాఠ్మాండూ మేయర్ బాలేంద్ర షా, విద్యుత్ బోర్డు మాజీ ఎండి కుల్మన్ ఘీసింగ్ పేర్లు వినిపించాయి. ఇందులో కర్కి నేపాల్ అత్యున్నత న్యాయస్థానానికి సిజెగా పనిచేసిన ఏకైక మహిళ కావడం విశేషం. ఇక బాలేంద్ర షా.. బెంగళూరులో ఉన్నత విద్యను అభ్యసించారు. తాత్కాలిక నేత ఎంపికలో అధ్యక్షుడికి,జెన్-జెడ్‌కు సహకరిస్తామని నేపాలీ కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన >>2



నేపాల్ నుండి ఎపికి ప్రత్యేక విమానంలో బయలుదేరిన తెలుగు వారు


## నేపాల్‌లోని ఎపి వాసుల తరలింపు వేగిరం

### ఇప్పటికి సురక్షితంగా భారత్ చేరుకున్న 22 మంది

### ప్రత్యేక విమానంలో మరో 12 మంది తరలింపు

### రెండో రోజు సమీక్ష చేసిన మంత్రి లోకేశ్


**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** నేపాల్‌లోని తెలుగువారినందరిని తమతమ స్వస్థలాలకు చేర్చేందుకు చేపట్టిన కార్యచరణ మంచి ఫలితాలను ఇస్తోందని ఏపీ మానవ వనరుల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు.ఇప్పటికే అక్కడ చిక్కుకున్న తెలుగువారిని స్థానికంగానే సురక్షిత ప్రాంతాల్లో ఉంచామన్నారు.వారందరిని ఖట్మాండునుంచి విమానాల్లో విశాఖ,విజయవాడ చేరుస్తున్నామన్నారు.రేపటి కల్లా వారందరిని వారి స్వస్థలాలకు చేర్చాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. నేపాల్ లో చిక్కుకున్న ఏపీ వాసులను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా గురువారం రెండో రోజు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో సమీక్షలో పాల్గొన్న హోంమంత్రి అనిత, మంత్రులు కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, ఇతర ఉన్నతాధికారులుపరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశంఇప్పటికే ఖాట్మండూ >>2



ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద సమీక్ష నిర్వహించిన మంత్రులు లోకేష్, దుర్గేష్

## నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో 'సిట్' సోదాలు

**విజయవాడ,సెప్టెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేస్తున్నారు. సునీల్ రెడ్డికి చెందిన పదికంపెనీల్లో సోదాలు జరుగుతున్నాయి. పది కంపెనీలకు గానూ ఐదు కార్యాలయాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నంల్లోని ఐదు కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్3 స్నేహ హౌస్, బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 2 సాగర్ సొసైటీ, కాటేదాన్ రాజేందర్ నగర్, ఖైరతాబాద్ కమలాపురి కాలనీ ఫేజ్ వన్‌లో ఉన్న కార్యాలయాల్లో సోదాలు చేస్తున్నారు. వాల్తేర్‌రోడ్ వెస్ట్‌వింగ్ విశాఖపట్నంలో ఉన్న మరో కార్యాలయంలో సోదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ విశాఖపట్నంల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు సిట్ అధికారులు హైదరాబాద్‌లోని 8 కంపెనీలకు గానూ 4 కార్యాలయాలు, విశాఖపట్నంలోని రెండు కంపెనీల్లో ఒక కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారు సునీల్ రెడ్డి.ఆర్ ఆర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ స్మార్ట్ ఇన్‌ఫ్రా కాన్, గ్రీన్ టెక్ ఇంజనీరింగ్ >>2



బెంగళూరులో గురువారం జరిగిన పార్లమెంటరీ అసోసియేషన్ 11వ సమావేశంలో పాల్గొన్న అనంతరం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ స్పీకర్ హరివంంశ్, సిఎం సిద్ధరామయ్య

# అంచనాలు అందుకోండి

>> తొలి సారి సిఎంగా ఉన్నప్పుడు చాలా ధృడంగా, కఠినంగా ఉండేవాడిని. ఫైల్స్ క్లియరెన్స్ వంటి కార్యక్రమాలతో అధికారులను పరుగులు పెట్టించే వాడిని. పని విషయంలో ఎక్కడా రాజీ ఉండేది కాదు. ఆ పనితీరు అధికారులకు, ఉద్యోగులకు కొంత కష్టంగా అనిపించినా ప్రగతిలో మార్పు కనిపించింది. అభివృద్ధి వేగవంతం అయ్యింది. అదొక్కటే కాదు... ఎప్పుడు విపత్తు ఉన్నా అధికారులకంటే ముందు నేను వెళ్లే వాడిని... తుఫాన్లు, వరదలు, విపత్తులు వచ్చినప్పుడు ముందు నేనే వెళ్లే వాడిని. విశాఖలో హుద్ హుద్ సమయంలో ఫ్లైట్ కూడా వెళ్లని పరిస్థితుల్లో ముందుగా వెళ్లి 10 రోజులు అక్కడే ఉన్నాను. ఇలాంటి చర్యల వల్ల ప్రజలకు ఆందోళన పోతుంది. ప్రభుత్వం సాయం చేస్తుంది అనే నమ్మకం కలుగుతుంది. స్పందించే ప్రభుత్వంగా అంతా గుర్తిస్తారు. అధికారంలో రిస్క్ ఉంటుంది. లీడర్స్ అనే వాళ్లు రిస్క్ తీసుకోవాలి అప్పుడే ఫలితాలు వస్తాయి. ఫ్యాక్షన్, నక్సలిజం, మత ఘర్షణల విషయంలో సమర్థులైన అధికారులకు స్వేచ్ఛనిచ్చి పనిచేయించాను. దీంతో ఫలితాలు వచ్చాయి. అధికారుల సహకారం, సమన్వయం, మంచి టీంతోనే నేను ఫలితాలు సాధించాను" అని చంద్రబాబు నాయుడు అన్నారు

**మీరే నాం టీమ్**

కలెక్టర్‌గా పనిచేయడం అంటే మీకు మంచి గుర్తింపు వస్తుంది. ప్రజల జీవితాల్లో మార్పులు తేవడానికి మంచి అవకాశం కలెక్టర్ ఉద్యోగం. మీరు క్షేత్ర స్థాయిలో పనిచేస్తే ప్రతిదానిలో మార్పు చూపించవచ్చు. సాంఘీక సంక్షేమ హాస్టల్ కు వెళ్లి వసతులు చూడండి. ప్రభుత్వ ఆస్తులు రక్షించడంలో మీరే కీలకం. నాడు హైదరాబాద్ లో ఒక అధికారి ఉండే వారు... ఆయనకు పూర్తి అధికారాలు ఇచ్చాను. దీంతో ల్యాండ్ మాఫియాకు చెక్ పెట్టారు. కబ్జాదారులపై ఉక్కుపాదం మోపారు. ఒక తాహసీల్దారు బదిలీ అయితే కొత్తగా వచ్చే వాళ్లు.... ల్యాండ్ రికార్డులు అప్పగించడమే కాదు....క్షేత్ర స్థాయికి వెళ్లి ప్రభుత్వ ఆస్తులు చూపించి వాటి రక్షణ అంశాలు వివరించి బాధ్యతలు అప్పగించే వారు. ఆ స్థాయిలో పనిచేశాం కాబట్టే నాడు ఫలితాలు చూపించాం. కలెక్టర్లుగా మీరు బాధ్యతగా, పారదర్శకంగా ఉంటే... మీ కింది అధికారులు కూడా వాటిని పాటిస్తారు. మీరు వారిలో స్ఫూర్తి నింపాలి. జిల్లా కలెక్టర్ల ఎంపికలో నాకున్న అవకాశాల్లో మీరే బెస్ట్ ఆప్షన్స్ అని సెలక్ట్ చేశాను, మీరు బెస్ట్ ఫెర్మామెన్స్ చూపాలి. నాలుగో సారి ముఖ్యమంత్రిగా ఉన్న నా టీం మీరే. పనిచేస్తే ప్రోత్సహిస్తా.....ఆశించిన ఫలితాలు రాకపోతే మాత్రం క్యారీ చెయ్యను. ఇదే సమయంలో నేను పొలిటికల్ గవర్నెన్స్ అని చెపుతున్నా. ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పిన దాంట్లో మంచి చెడు చూడండి...ప్రజలకు ఉపయోగపడేది అయితే మానవీయ కోణంలో పనిచేయండి. నేను తప్పు చేయమని చెప్పను. పొలిటికల్ గవర్నెన్స్ అంటే తప్పు చేయమని కాదు. కలిసి పనిచేయమని. ప్రజా ప్రతినిధులకు ఇచ్చే గౌరవం వారికి ఇవ్వండి. పొలిటికల్ గవర్నెన్స్ చేసిన సమయంలో నేను ఓడిపోలేదు... ఎక్కువ బ్యూరో క్రటిక్ గవర్నెన్స్ చేసినప్పుడే రాజకీయంగా నష్టపోయాను" అని ముఖ్యమంత్రి అన్నారు.

**ఇతర జిల్లాలతో పోటీ పడండి**

"మీ నిర్ణయాలు క్రియేటివ్ గా, ఇన్నోవేటివ్ గా ఉండాలి... కేంద్ర ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి... ప్రతి దానికీ డబ్బులు లేవు అని కూర్చుంటే పని అవ్వదు. నేను అన్ని రాష్ట్రాల కంటే ఏపీ నెంబర్ 1 గా ఉండాలి అని అందరితో పోటీ పడుతుంటా.... మీరు కూడా అన్ని జిల్లాల కంటే ముందు ఉండాలని ఇతర జిల్లాలతో పోటీ పడాలి. ముందుండాలి అనే కసి, పట్టుదల మీకు కనిపించాలి. అసత్యాలు ప్రచారం చేసే మీడియా, సోషల్ మీడియా విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ఫస్ట్ అవర్ లోనే మీరు రెస్పాండ్ అవ్వాలి. మనం చేసేది ప్రజల్లోకి వెళ్లాలి.... లేకపోతే అసత్యాలే నిజం అని ప్రజలు నమ్మే అవకాశం ఉంది. కలెక్టర్ అనేది అధికారం కాదు. అహంకారం, ఈగోలు వద్దు.... కామన్ మ్యాన్ గా ఉండాలి" అని సిఎం అన్నారు.

**ఏపీలో 12 జిల్లాలకు నూతన కలెక్టర్స్**

ఏపీలో సుదీర్ఘ కసరత్తు తరువాత సీఎం చంద్రబాబు 12 జిల్లాలకు కొత్త కలెక్టర్లుగా నియమించారు.ఈ క్రమంలో సమాచార శాఖ సంచాలకులు హిమాన్షుశుక్లా, ఇంటర్ స్థాయి విద్యాశాఖ ఉన్నతాధికారి కృతికా శుక్లాను కలెక్టర్లుగా బదిలీ చేసారు.పార్వతిపురం మన్యం జిల్లాకు ప్రభాకర్ రెడ్డి విజయనగరం జిల్లాకు రామసుందర్ రెడ్డి తూర్పుగోదావరి జిల్లాకు కీర్తి చేకూరు గుంటూరు జిల్లాకు తమీమ్ అన్సారియా పల్నాడుకు కృతిక శుక్లా.. బాపట్ల వినోద్ కుమార్ ప్రకాశం రాజబాబు ..నెల్లూరు హిమాన్షు శుక్లా.. అన్నమయ్య నిషాంత్ కుమార్ కర్నూలు జిల్లాకు ఎ. సిరి అనంతపురం ఆనంద్ సత్యసాయి జిల్లాకు శ్యామ్ ప్రసాద్. నెల్లూరు జిల్లాకు హిమాన్షు శుక్లాలను కలెక్టర్లుగా నియమించారు.

## బిల్లుల ఆమోదంపై ఇంకా సస్పెన్స్!

>> తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్ ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇక ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం కోర్టు నిజంగా అలాంటి టైమ్ లైన్‌లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరఫు న్యాయవాది ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు. అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ ఇవ్వడమే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపి వేతపై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్కంఠతతో చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

## సమగ్ర పరిశీలన

>> కొనసాగుతుందన్నారు. ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లు ఇళ్లను సందర్శించి సేకరించిన 103 రక్తనమూనాలలో ద్నివిళీ - 23, లీళిళీతి - 1, లీళీళీతి - 4, ప్రొసెస్లో - 6, నెగటివ్ - 69 ఉన్నాయన్నారు. మెలియోడోసిస్ అనుమానిత కేసులలో ప్రస్తుతం 5 మంది రోగులు ఆసుపత్రిలో చేరి ఉన్నారని . వీరి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని, నిపుణులైన వైద్యులు నిరంతర పర్యవేక్షణలో చికిత్స జరుగుతుందని, అవసరమైన మందులు అందిస్తున్నారన్నారు. జిల్లా పంచాయితీ శాఖ ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో 22 మంది మునిసిపల్ శానిటరీ కార్మికులు, ఒక శానిటరీ సూపర్వైజర్ పర్యవేక్షణలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. 22 కీమీ రహదారులు శుభ్రపరచారని, 9 ఆహార శిబిరాల వద్ద పారిశుద్ధ్య పనులు నిర్వహించారన్నారు. ట్రాక్టర్లు, జెసీబీ సహాయంతో కాలువలలో పూడిక తీత, జెసీబీ సహాయంతో చెత్త తొలగిస్తున్నారన్నారు. ఆర్ డబ్ల్యూ ఎస్ ఆధ్వర్యంలో గ్రామంలో 4,000 లీటర్ల సామర్థం గల 27 ట్యాంకర్లు 4000 సామర్థం, 3 ట్యాంకర్లు 12,000 సామర్థం తో త్రాగునీటిని సరఫరా చేస్తున్నారని, అదనంగా గ్రామస్తులకు 549 వాటర్ క్యానులు సరఫరా చేస్తున్నారన్నారు. గ్రామంలో బుధవారం రాత్రి భోజనం 3,066 మందికి ,గురువారం ఉదయం అల్పాహారం 3189మందికి, మధ్యాహ్న భోజనం 3,321 మందికి అందించడం జరిగిందన్నారు.

## 10 మంది నక్సల్స్ హతం

>> కానిస్టేబుల్ ఆలం మునేష్‌లు తీవ్ర గాయాలపాలవడంతో వారిని హుటాహుటిన విమానంలో రాయపూర్ ఆసుపత్రికి తరలించారు. ఎన్‌కౌంటర్ మృతుల్లో తెలంగాణ ప్రాంతానికి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మోడం బాలకృష్ణకు సంబంధించిన మరిన్ని పూర్తి వివరాలు తెలియవల్సి ఉందని, సుక్మాజిల్లా పోలీసులు వెల్లడించారు. ఒక్కసారిగా చత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో పచ్చటి చెట్ల ఆకులపై రక్తపు మరకలు మరోసారి ఎర్రవనంగా మార్చాయి. ఇప్పటికే కొంతకాలంగా కాల్పుల మోతలతో అట్టుడుకిపోయిన దండకారణ్యం రెండు మాసాలుగా పడుతున్న వర్షాలతో అభయారణ్యం ఒక్కసారిగా పచ్చటి చీర పర్చినట్లుగా మారిపోయింది. దండకారణ్యంలో పగలు, రేయి బేధంలేకుండా భద్రత బలగాలు ఇంక చెట్టు, పుట్ట శోదిస్తునే ఉన్నారు. కొద్ది రోజుల క్రితం బీజాపూర్‌లోని నేషనల్ పార్క్‌లో జరిగిన ఆపరేషన్‌లో పదుల సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఇది జరిగిన కొద్ది రోజులకే తిరిగి కేంద్ర కమిటీ మావోయిస్టు నేత పాత మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నాయకుడిగా తెలుస్తుంది. ఈయనతో పాటు పదిమంది మావోయిస్టులను కోల్పోవడం ఆపార్టీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లు అయింది. ఈ నెల 21నుండి మావోయిస్టు పార్టీ స్థాపన వార్షికోత్సవాలు జరుపుకోవడానికి మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీలు ఇప్పటికే సన్నదమవుతున్న తరుణంలో పిఎల్జిఏ బలగాలకు భారీ నష్టం చవిచూడవల్సి వచ్చింది. ఈ ఎన్‌కౌంటర్‌పై పూర్తి వివరాలు తెలియవల్సి ఉంది.

## రాజధాని అమరావతిలో వరల్డ్ బ్యాంకు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు బృందం పర్యటన

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 11:** రాజధాని అమరావతిలో ప్రపంచ బ్యాంకు ఆసియా అభివృద్ధి బ్యాంకుల(జూతీ తిదీతీ) బృందం పర్యటప్రజారాజధాని అమరావతి నగర అభివృద్ధి, మౌలిక వసతుల ప్రాజెక్టు కింద అమలవుతున్న పర్యావరణ, సామాజిక రక్షణ కార్యకలాపాలను పరిశీలించేందుకు వరల్డ్ బ్యాంక్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు బృందం 2 రోజులపాటు రాజధానిలో పర్యటిస్తోంది. తొలి రోజు బృందంలోని సభ్యులు మొదటగా గెజిటెడ్ అధికారుల టైప్ 1 2 నివాస సముదాయాలు, నాన్ గెజిటెడ్ అధికారుల నివాస సముదాయాలు, ని6 ట్రంక్ రోడ్, ఎల్పీఎస్ జోన్ 2తి, 1తి నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, ఆయా సైట్లలో పనిచేస్తున్న కార్మికులకు గుత్తేదారు సంస్థలు అందిస్తున్న మౌలిక వసతులను జూతీ తిదీతీ బృందం పరిశీలించి దిళిదీతి అధికారులు, ఆయా సంస్థల ప్రతినిధులకు పలు సూచనలు చేసింది. తర్వాత అనంతవరంలో ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ నర్సరీ, తుళ్లూరులోని దిళిదీతి స్కిల్ హబ్ ప్రాంగణం, వి9 ట్రంక్ రోడ్ పనులు, శాఖమూరు, నీరుకొండ రిజర్వాయర్‌ల వద్ద పర్యావరణ, సామాజిక రక్షణ చర్యలను జూతీ తిదీతీ బృందం పరిశీలించింది. అలాగే దిళిదీతి స్కిల్ హబ్ ప్రాంగణం వద్ద పలువురు స్థానికులు, అక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులతో బృందంలోని సభ్యులు మాట్లాడారు. అమరావతిలో పనులు జరుగుతున్న సైట్లలో దిళిదీతి అధికారులు, పర్యావరణ, సామాజిక రక్షణ విభాగం(నిళీలీగీ), కార్మికుల ఆరోగ్య భద్రత(వీబీళీ) విభాగం సిబ్బంది.. పర్యావరణ, సామాజిక రక్షణకు, కార్మికుల ఆరోగ్య భద్రతకు అనుసరిస్తున్న ప్రమాణాలను వివరించారు.

## 20 లక్షల ఉద్యోగాలు

>> చేయడం జరుగుతుందన్నారు. అయితే ఈ ప్రక్రియపై ప్రధాన ప్రతిపక్షానికి ఎటు వంటి అవగాహన లేకుండా ఇప్కో, హెచ్.ఎఫ్.సి.ఎల్., ఎలీప్, వారాహి ఆక్వా ఫార్మ మరియు జై కుమార్ సంస్థలకు అడ్డగోలుగా భూములు ఇవ్వడం జరిగిందనే తప్పుడు కథనంతో విషం జిమ్మడం జరిగిందన్నారు. ఇప్కో, హెచ్.ఎఫ్.సి.ఎల్., ఎలీప్ సంస్థలకు గతంలోని ఒప్పందాల మేరకే భూములను కేటాయించడం జరిగిందని, వారాహి ఆక్వా ఫార్మ మరియు జై కుమార్ సంస్థలు వారి సొంత స్థలాల్లో ప్రైవేట్ పార్కుల అభివృద్ధికి అనుమతించడం జరిగిందన్నారు.

ఈ భూములతో ఏపిఐఐసికి ఏమాత్రం సంబందం లేదన్నారు. ప్రధానప్రతిపక్షం అనేది నిర్మాణాత్మకమైన పాత్రను పోషిస్తూ రాష్ట్రాభివృద్ధికి సహకరించాలే కానీ, ఇటు వంటి తప్పుడు కథనాలతో రాష్ట్ర పురోభివృద్ధిని అడ్డుకోవడం సరికాదన్నారు. ప్రధాన ప్రతిపక్షం తమ ప్రవర్తనను మార్చుకోకుండా ఇదే పందాలో ప్రవర్తిస్తే వచ్చే ఎన్నికల్లో మరింత ఘోర పరాభవానికి గురి కాక తప్పదనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

### నేపాల్ తాత్కాలిక ప్రధానిగా

## కుల్మన్ ఘీసింగ్!

>> సంగతి తెలిసిందే. ప్రభుత్వ నేతల అవినీతిపై నేపాల్‌లో చెలరేగిన హింస కాస్త సద్దుమణిగింది. తీవ్ర హింసాత్మక ఘటనలు జరగడంతో మంగళవారమే ప్రధాని కెపి శర్మ ఓలి సహా, పలువురు మంత్రులు రాజీనామా చేయడంతో ఆందోళనకారులు శాంతించారు. దేశంలో శాంతిభద్రతల బాధ్యతలను మంగవారం రాత్రి నుంచే చేపట్టిన సైన్యం.. కర్ఫ్యూ విధించి కాఠ్మాండూ వీధుల్లో కవాతు నిర్వహించిన సంగతి తెలిసిందే.

## వారం - వర్జ్యం

12-09-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
పంచమి ఉ.10.00
భరణి మ.12.00
వర్జ్యం : రా.11.06-12.35
దు.ఉ.8.23-9.12, మ.12.29-1.18
శుభసమయం : ఉ.6.30-7.30, సా.6.30-7.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** మీ పేరును, పలుకుబడిని హోదాను ఉపయోగించి కీలకమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

**వృషభం:** భవిష్యత్తును బంగారుబాటగా మలచుకొనే ప్రణాళికలను రూపొందించుకుంటారు.

**మిథునం:** భాధ్యతలు సక్రమంగా నిర్వహించి పలువురి ప్రశంసలు పొందుతారు.

**కర్కాటకం :** అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**సింహం:** మీ ప్రతిభా పాటవాలు వెలుగు చూస్తాయి. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**కన్య :** ఇళ్లు, వాహనాలు కొనుగోలు యత్నాలు సాగిస్తారు. నూతన విద్యావకాశాలు లభిస్తాయి.

**తుల :** నూతన పెట్టుబడులకు తగిన లాభం పొందుతారు. ఇంటా బయటా అనుకూలం.

**వృశ్చికం:** సన్మానాలు, సత్కారాలతో హడావిడిగా కాలం గడుపుతారు. వాహనయోగం.

**ధనుస్సు:** ఆర్థిక విషయ వ్యవహారాలు, వృత్తి ఉద్యోగ వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి.

**మకరం:** మాతృ వర్గీయులు మీ సహాయ సహకారాలు అందుకుంటారు. శుభవార్తలు.

**కుంభం:** ఎంత సాధించినా ఇంకా సాధించాలనే తృప్తిలేని ధోరణి మానసిక ప్రశాంతతను దూరం చేస్తుంది.

**మీనం :** దూరప్రాంత ప్రయాణాలలో వస్తు భద్రత పట్ల జాగ్రత్తలు పాటించండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## విషజ్వరాలతో విలవిల

>> ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. చికిత్స తీసుకొని ఆరోగ్యం మెరుగుపడటంతో ఇప్పటి వరకు 22 మంది డిశ్చార్జ్ అయ్యారని తెలిపారు. ప్రత్యేక వైద్యాధికారులతో ఆర్ఆర్ పేటలో 24గంటల పాటు సేవలు అందించే విధంగా వైద్య శిబిరంను ఏర్పాటు చేశామని తెలిపారు. ముందు జాగ్రత్తగా కుళాయి నీటి సరఫరా ఆపేసి 15 ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. డయేరియా కేసులపై కలెక్టర్ కార్యాలయంలో 91549 70454తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ప్రకటించారు. పరిస్థితి చక్కదిద్దేందుకు, సమన్వయానికి రెవెన్యూ, వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక బృందాలు ఆర్ఆర్ పేటలో ప్రతి ఇంటినీ పర్యవేక్షిస్తున్నాయన్నారు. బాధితుల ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. తాగునీరు, ఆహార నమూనాలను పరీక్షలకు పంపామని, ముందు జాగ్రత్తగా న్యూ రాజరాజేశ్వరి పేటలో కుళాయి నీటి సరఫరాను ఆపేసి ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. మహిళ మృతికి, అతిసార ఘటనకూ ఎటువంటి సంబంధంలేదన్నారు. అలాగే నందిగామ పట్టణంలో విష జ్వరంతో సముద్రాల మహి (22) అనే మహిళ మృతిచెందారు. రెండు రోజుల క్రితం మంగళగిరి ఎయిమ్స్‌లో చేరిన ఆమె అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు.

## 11 మంది ఐఎఫ్‌ఎస్‌ల బదలీ

**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 11 మంది ఐఎఫ్ఎస్‌లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు సీఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.పర్యావరణ అభివృద్ధి కార్పొరేషన్ ఎండీగా రాజేంద్రప్రసాద్‌ను అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఎండిగా ఎస్ఎస్ శ్రీధర్ ఏపీ కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శిగా ఎస్ శ్రీ శర్వాణన్‌ను,అటవీ అభివృద్ధి కార్పొరేషన్ రీజినల్ మేనేజర్‌గా ఎస్.శ్రీకాంతనాథ్‌రెడ్డి,శ్రీశైలం ప్రాజెక్ట్ టైగర్ సర్కిల్ ఫీల్డ్ డైరెక్టర్‌గా బి.విజయ్‌కుమార్, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ కర్నూలు సర్కిల్‌గా బివిఎ కృష్ణమూర్తిని రాష్ట్ర సిల్వికల్చరిస్ట్ బయోటెక్నాలజీ రీసెర్చ్ సెంటర్ అధికారిణిగా ఎం.బబితను,డిప్యూటీ కన్సర్వేటర్‌గా ఎఫ్ ఫారెస్ట్ జిజి నరేంద్రన్‌ను,.తిరుపతి డీఎఫ్ఓగా వి.సాయిబాబాను.ఆత్మకూరు అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా జి.విఘ్నేశ్ అప్పారావును,నెల్లూరు అటవీ అభివృద్ధి కార్పొరేషన్ రీజినల్ మేనేజర్‌గా పి.వివేక్‌ను నియమించారు.



మొదటి మహిళల సెయిలింగ్ సముద్ర ప్రదక్షి ణను గురువారం ముంబయిలో వర్చువల్‌గా ప్రారంభించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



ఢిల్లీలో సిఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలుసుకున్న గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు

## మళ్లీ ఢిల్లీకి సిఎం

**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.దేశ రాజధాని ఆయన అక్కడి నివాశ గృహంలో బసచేసారు.శుక్రవారం ( ఈనెల 12)న జరిగే ఉప రాష్ట్రపతి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. గన్నవరం విమానాశ్రయం నుంచి సాయంత్రం 6.30 గంటలకు ఢిల్లీ వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఎ భాగస్వామ్య పక్షంగా ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతికి తిరుగు ప్రయాణం అవుతారు.ఇక ఢిల్లీలో గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు సీఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

### నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో

## 'సిట్' సోదాలు

>> సిస్టమ్స్, శేఖర్ ఫౌండేషన్, గ్రీన్ టెల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ కార్ట్ మీడియా, వయోలేటా ఫర్నిచర్స్, గ్రీన్ స్మార్ట్, జెన్సిస్ పెట్రో కెమికల్స్ అండ్ లాజిస్టిక్స్, గ్రీన్ ఫ్యూయల్స్ గ్లోబల్ ట్రేడింగ్ కంపెనీలు నిర్వహిస్తున్నారు సునీల్ రెడ్డి. ప్రైవేట్ లిమిటెడ్, లిలిశి, ఫౌండేషన్ హోదాల్లో సునీల్ రెడ్డి కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేస్తుండటంతో కీలక ఆధారాలు లభ్యమయ్యే అవకాశాలు ఉన్నాయి.

## నేపాల్‌లోని ఎపి వాసుల తరలింపు వేగిరం

>> చేరుకున్న ఏపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక విమానంఖాట్మండూ నుంచి ఏపీ వాసులతో మధ్యాహ్నం 3 గం.లకు విశాఖ, అనంతరం తిరుపతి విమానాశ్రయానికి చేరుకోనున్న ప్రత్యేక విమానంఅందుబాటులో ఉన్న కూటమి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా విమానాశ్రయాలకు వెళ్లి రాష్ట్ర వాసులను స్వాగతించాలని ఆదేశించిన మంత్రి లోకేష్‌విశాఖ, తిరుపతి విమానాశ్రయాలకు చేరుకున్న ఏపీ వాసులను తిరిగి వారి స్వస్థలాలకు చేర్చే బాధ్యతను కూటమి ఎమ్మెల్యేలకు అప్పగించిన మంత్రి లోకేష్‌అందుకు తగ్గ వాహనాలు, ఇతర సదుపాయాలు సమకూర్చాలని ఆదేశించిన మంత్రి లోకేష్ ఆయన సూచనలు ఆదేశాలకనుగుణంగా అధికారులు చేపట్టిన కార్యచరణతో ఇప్పటికే నేపాల్ లో చిక్కుకున్న పలువురు ఏపీ వాసులు సురక్షితంగా భారతదేశానికి చేరుకున్నారు. మరికొందరు భారత సరిహద్దుల వద్దకు చేరుకున్నారు. మొదటగా హేటౌడా నుంచి బస్సులో బయలుదేరిన 22 మంది బీహార్ సరిహద్దు ద్వారా భారత్‌లోకి ప్రవేశించారు. అదేవిధంగా సిమికోట్ నుంచి ప్రత్యేక విమానం ద్వారా 12 మందిని ఉదయం 9 గంటలకు భారత సరిహద్దులోని నేపాల్ గంజ్ కు తరలించారు. అక్కడి నుంచి వీరిని వాహనాల ద్వారా లక్నోకు తరలించనున్నారు. లక్నో నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక విమానంలో పంపే ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు. నేపాల్ లోని పోక్రా కు ప్రత్యేక విమానం ఈ ఉదయం 9.30కి చేరుకుంది. ఏపీ వాసులతో 10 గంటలకు ఖాట్మాండు వైపు బయలుదేరింది. ఖాట్మాండు విమానాశ్రయానికి ఇప్పటివరకు 133 మంది ఏపీ వాసులు చేరుకున్నారు. మరో 43 మంది మార్గమధ్యలో ఉన్నారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక విమానం ఈ ఉదయం 9.30 గం.లకు ఢిల్లీ నుంచి బయలుదేరింది. నేపాల్ లోని పరిస్థితులను ఎప్పటికప్పుడు ఆర్టీజీఎస్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా మంత్రి నారా లోకేష్ సమీక్షిస్తున్నారు. ఏపీ వాసులకు అవసరమైన ఆహారం, నీరు, ఇతర సౌకర్యాల కల్పనకు అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీచేయడం జరిగింది. ఢిల్లీలోని ఏపీ భవన్ ఏర్పాటుచేసిన అత్యవసర హెల్ప్ లైన్ ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులు గమనిస్తున్నారు. ప్రత్యేక విమానాల కోసం పౌర విమానాయాన మంత్రిత్వ శాఖతో నిరంతరం సంప్రదింపులు చేస్తున్నారు. వివిధ గ్రూపులుగా నేపాల్ లోని 12 ప్రాంతాల్లో 217 మంది ఏపీ వాసులు చిక్కుకున్నారు. వీరంతా ఖాట్మాండు, హేటౌడా, పోక్రా, సిమికోట్ తదితర ప్రాంతాల్లో తలదాచుకున్నారు. వీరందరినీ ప్రత్యేక విమానాలు, రోడ్డు మార్గం ద్వారా సురక్షితంగా రాష్ట్రానికి తీసుకువచ్చి.. వారిని స్వస్థలాలకు చేర్చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను కూటమి ప్రభుత్వం పూర్తిచేసింది.

**పోఖరా నుంచి ఖాట్మండూ బయలుదేరిన తెలుగు పౌరులు**

మంత్రి లోకేష్ చొరవతో నేపాల్ లోని పోఖరా నుండి 10మంది తెలుగుపౌరులు మధ్యాహ్నం 12:40 గంటలకు ప్రత్యేక విమానంలో ఖాట్మండూ బయలుదేరారు. వారంతా 1:15 గంటలకు ఖాట్మండూ చేరుకుంటారు. ఈ మధ్యాహ్నం ఖాట్మండూ నుంచి విశాఖ బయలుదేరే ఇండిగో విమానంలోనే వారిని కూడా రాష్ట్రానికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఖాట్మండూ నుంచి ఏపీ పౌరులను రాష్ట్రానికి రప్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆర్ టి జి ఎస్ వార్ రూమ్ నుంచి మంత్రి లోకేష్ నిర్వహించిన సమీక్షలో డిల్లీ లోని ఏపీ భవన్ ప్రత్యేకాధికారి అర్జా శ్రీకాంత్, మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాస్, కందుల దుర్గేష్, జనసేన నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, బండిరెడ్డి రాము, సీనియర్ ఐఏఎస్ అధికారులు ముఖేష్ కుమార్ మీనా, కోన శశిధర్, కాటంనేని భాస్కర్, కృతిక శుక్లా, అజయ్ జైన్, నారాయణ భరత్ గుప్తా, ప్రఖర్ జైన్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలాఉండగా నేపాల్ నుండి రాష్ట్రానికి రాబోతున్న వారికి స్వాగతం పలికేందుకు కూటమి ప్రజా ప్రతినిధులు ఆయా ఎయిర్ పోర్టులకు చేరుకుంటున్నారు. ఇక ఇప్పటికే నేపాల్ లో చిక్కుకున్న పలువురు ఏపీ వాసులు సురక్షితంగా భారతదేశానికి చేరుకున్నారు. మరికొందరు భారత సరిహద్దుల వద్దకు చేరుకున్నారు. మొదటగా హేటౌడా నుంచి బస్సులో బయలుదేరిన 22 మంది బీహార్ సరిహద్దు ద్వారా భారత్‌లోకి ప్రవేశించారు. అదేవిధంగా సిమికోట్ నుంచి ప్రత్యేక విమానం ద్వారా 12 మందిని ఉదయం 9 గంటలకు భారత సరిహద్దులోని నేపాల్ గంజ్ కు తరలించారు. అక్కడి నుంచి వీరిని వాహనాల ద్వారా లక్నోకు తరలించనున్నారు. లక్నో నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక విమానంలో పంపే ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు. నేపాల్ లోని పోక్రా కు ప్రత్యేక విమానం ఈ ఉదయం 9.30కి చేరుకుంది. ఏపీ వాసులతో 10 గంటలకు ఖాట్మాండు వైపు బయలుదేరింది. ఖాట్మాండు విమానాశ్రయానికి ఇప్పటివరకు 133 మంది ఏపీ వాసులు చేరుకున్నారు. మరో 43 మంది మార్గమధ్యలో ఉన్నారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక విమానం ఈ ఉదయం 9.30 గం.లకు ఢిల్లీ నుంచి బయలుదేరింది. నేపాల్ లోని పరిస్థితులను ఎప్పటికప్పుడు ఆర్టీజీఎస్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా మంత్రి నారా లోకేష్ సమీక్షిస్తున్నారు. ఏపీ వాసులకు అవసరమైన ఆహారం, నీరు, ఇతర సౌకర్యాల కల్పనకు అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీచేయడం జరిగింది. ఢిల్లీలోని ఏపీ భవన్ ఏర్పాటుచేసిన అత్యవసర హెల్ప్ లైన్ ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులు గమనిస్తున్నారు. ప్రత్యేక విమానాల కోసం పౌర విమానాయాన మంత్రిత్వ శాఖతో నిరంతరం సంప్రదింపులు చేస్తున్నారు. వివిధ గ్రూపులుగా నేపాల్ లోని 12 ప్రాంతాల్లో 217 మంది ఏపీ వాసులు చిక్కుకున్నారు. వీరంతా ఖాట్మాండు, హేటౌడా, పోక్రా, సిమికోట్ తదితర ప్రాంతాల్లో తలదాచుకున్నారు. వీరందరినీ ప్రత్యేక విమానాలు, రోడ్డు మార్గం ద్వారా సురక్షితంగా రాష్ట్రానికి తీసుకువచ్చి.. వారిని స్వస్థలాలకు చేర్చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను కూటమి ప్రభుత్వం పూర్తిచేసింది.

# పాలనపై 'పట్టు' దిశగా అడుగులు!



## పరిపాలన భవనంలో ఇఒ సింఘాల్ తనిఖీలు

**తిరుమల,సెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పరిపాలనపై మరింత పట్టుకలిగించుకునే దిశగా నూతన ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ అడుగులు వేస్తున్నారు. గతంలో ఈయన ఇఒగా మూడు సంవత్సరాలు నాలుగునెలల కాలం బాధ్యతలు కొనసాగించిన అనుభవం ఉన్నప్పటికీ అప్పటి పరిస్థితులు ఇప్పటి పరిస్థితుల్లో ఉద్యోగుల్లో సేవాభావం,వేగవంతమైన పనితీరును ఆశించే రీతిలో కదులుతున్నారు. ఇందులో భాగంగా రెండవసారి ఇఒగా బాధ్యతలు చేపట్టిన సింఘాల్ గురువారం ఉదయం తొలిసారిగా తిరుపతిలోని టిటిడి పరిపాలనభవనం చేరుకున్నారు. అక్కడ అన్ని విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులను స్వయంగా ఇఒనే వెళ్ళి కలసి పలకరించారు. కార్యాలయం పనివేళల్లో ఉద్యోగుల హాజరు, చేస్తున్న పని తదితర అంశాలను నిశితంగా గమనించారు. అంతేగాక ఆయా విభాగాలకు సంబంధించి రోజువారీగా రికార్డులను తనిఖీ చేశారు. సేవాసంస్థలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. అంకితభావంతో విధులు నిర్వహించడం...నూతన సాంకేతికతను మరింత గా అందిపుచ్చుకుని భక్తులకు అవసరమైన మేరకు సేవలందించాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా గతంలో ఇఒగా పనిచేసిన సమయంలోనే టిటిడి పరిపాలన భవనాన్ని ఆధునీకరించడం, అన్ని హంగులతో తీర్చిదిద్దే ప్రణాళికలు సింఘాల్ మదిలో తోచిన ఆలోచనే. మళ్ళీ ఇఒగా రావడంతో ప్రధానంగా ఆయన తన తొలిరోజునే అకౌంట్స్, అన్నదానం ,బోర్డ్‌సెల్, ఐటి,సోషల్‌మీడియా, ఇంజనీరింగ్, విద్య, ప్రజాసంబంధాల కార్యాలయం,ఎస్టేట్ కార్యాల యాలను సందర్శించారు. ఆయా విభాగాల్లో అధికారులు, సిబ్బందితో ఆప్యా యంగా పలకరించారు. అందరూ కలసికట్టుగా పని చేసి టిటిడికి మరింతగా మంచిపేరు తీసుకువద్దామని సూచించారు. రాష్ట్రప్రభుత్వం తరహాలో టిటిడిలో మినీసచివాలయం పాలన ఉందని, ఉద్యోగులు, సిబ్బంది,అధికారులు సేవాభావంతోనే పనిచేయాలన్నారు. ఉద్యోగుల సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సానుకూలంగా పరిష్కరిస్తానని సింఘాల్ తెలిపారు. అంతకుముందు పరిపాలన భవనంలోని ఆయన ఛాంబర్‌లో ఇఒగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌సింఘాల్‌ను తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయం అర్చకులు, స్థానిక ఆలయాల అర్చకులు , పండితులు వేదాశీర్వచనం చేశారు. అధికారులు, ఉద్యోగులు ఇఒను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఎసిఎఒ బాలాజీ, అదనపు ఎఫ్‌ఎసిఎఒ రవిప్రసాద్, సిఇ టివి సత్యనారాయణ, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, ఉద్యోగ సంఘాల నాయకులు చీర్లకిరణ్, రవికుమార్, శివ,పవన్, తేజేశ్వర్, మాధవ్, ఈశ్వర్‌నాయక్, ఉమ, భరత్,అంకయ్య తదితరులు ఉన్నారు.

## రూ.200 కోట్ల పెట్టుబడితో రానున్న యాంబర్‌ఎంటర్‌ప్రైజెస్

**విజయవాడ, సెప్టెంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న అమరావతి క్వాంటమ్ వ్యాలీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక కీలక పెట్టుబడిని ప్రకటించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జరిగిన సమావేశంలో అంబర్ ఎంటర్‌ప్రైజెస్ ఇండియా లిమిటెడ్ ఛైర్మన్, జస్‌బీర్ సింగ్ అమరావతిలో భారతదేశపు మొదటి క్వాంటమ్ క్రయోజెనిక్ కంపోనెంట్స్ సౌకర్యం ఏర్పాటుకు దశలవారీగా ..200 కోట్లు పెట్టుబడి పెట్టడానికి కంపెనీ నిబద్ధత వ్యక్తం చేశారు.ఆధునాతన క్రయోజెనిక్ పరిష్కారాల అభివృద్ధిని సులభతరం చేయడం ద్వారా భారతదేశపు దేశీయ క్వాంటమ్ హార్డ్‌వేర్ వ్యవస్థను బలపరచడంలో ఈ ప్రతిపాదిత ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది సూపర్ కండక్టింగ్ క్వాంటమ్ కంప్యూటర్‌లకు అవసరమైన సాంకేతికత మరియు భారత ప్రభుత్వ జాతీయ క్వాంటమ్ మిషన్‌లో కీలక ప్రాధాన్యతగా ఉంది. ఈ వ్యూహాత్మక కార్యక్రమం అమరావతిని సాంకేతిక ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మార్చాలన్న లక్ష్యానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ అడుగులు వేస్తుంది. ఈ సందర్భంగా జస్‌బీర్ సింగ్ మాట్లాడుతూ "ఈ ప్రాజెక్ట్ క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యవస్థను నిర్మించే భారతదేశ ప్రయాణంలో పెద్ద ముందడుగుగా నిలుస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఈ లక్ష్యంలో భాగస్వామ్యం అవ్వడం గర్వం మరియు మరింత ఉత్సాహాన్ని ఇస్తుంది. తరువాతి తరం సాంకేతిక పరిజ్ఞానాలలో భారతదేశ నాయకత్వానికి మా వంతు సహకారం అందించడానికి ఎదురు చూస్తున్నాం.' అంబర్ ఎంటర్‌ప్రైజెస్ పెట్టు బడిని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఈ మైలురాయి భవిష్యత్ పరిశ్ర మలకు ఆంధ్రప్రదేశ్ ప్రాధాన్య గమ్య స్థానంగా మారడాన్ని మరింత బలపరుస్తుందని పేర్కొన్నారు. ఐబీఎం మరియు గిదిలీ క్వాంటమ్ కంప్యూటర్‌లతో కలిసి జాతీయ క్వాంటమ్ మిషన్ యొక్క బలమైన మద్దతుతో అమరావతి క్వాంటమ్ వ్యాలీ కార్యక్రమం క్వాంటమ్ కంప్యూటింగ్ మరియు అధునాతన ఎలక్ట్రానిక్స్ వంటి అత్యాధునిక రంగాలలో పరిశోధన, ఆవిష్కరణలు మరియు కీలక భాగాల తయారీకి దృఢమైన పునాది వేస్తుందన్నారు. జాతీయ క్వాంటమ్ మిషన్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ జె.బి.వి. రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొని క్వాంటమ్ సాంకేతిక పరిజ్ఞానాలకు బలమైన దేశీయ సరఫరా గొలుసు నిర్మాణంలో ఈ ముఖ్యమైన అడుగుకు మద్దతు ప్రకటించారు.

ఈ ప్రకటనతో యాంబర్ ఎంటర్‌ప్రైజెస్ ఆంధ్రప్రదేశ్ క్వాంటమ్ వ్యాలీ లక్ష్యాలకు మద్దతు ఇస్తున్న ప్రముఖ భాగస్వాముల జాబితాలో చేరింది.

ప్రపంచ వేదికపై క్వాంటమ్ రంగంలో భారతదేశ ప్రాధాన్యతను పెంచడం మరియు క్వాంటమ్ సాంకేతిక విప్లవంలో రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలిపింది.

## మైనింగ్ లీజుల అనుమతుల కోసం.. కో ఆర్డినేషన్ కమిటీలు

**విజయవాడ,సెప్టెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** మైనింగ్ లీజులకు అవసరమైన అన్ని అనుమతులు దక్కేలా చూసేందుకు రాష్ట్ర,జిల్లా స్థాయిల్లో వివిధ శాఖల అధికారులతో కో-ఆర్డినేషన్ కమిటీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. లీజుదారులకు ఇబ్బందులు లేకుండా,మైనింగ్ రంగానికి ఊతమిచ్చేలా ప్రభుత్వం మైనర్ మినరల్ పాలసీ-2025ను తీసుకొచ్చింది. అయితే పర్యావరణ అటవీ అనుమతులు,రెవిన్యూ శాఖ నుంచి నిరభ్యంతర ధృవపత్రాలు...లభించకపోవడంతో 1500 వరకు చిన్న తరహా ఖనిజాల లీజులు,150 వరకు ప్రధాన ఖనిజాల లీజుల్లో ఎటువంటి కార్యకలాపాలూ మొదలుకాలేదు. దీంతో ఈ అనుమతులన్నీ వచ్చేలా చూసేందుకు రాష్ట్ర జిల్లా స్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. రాష్ట్రస్థాయి కమిటీల్లో గనుల శాఖ,పర్యావరణ,అటవీ శాఖ,పరిశ్రమలు, రెవిన్యూ శాఖల కార్యదర్శులు,ఏపీ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ,రాష్ట్ర పర్యావరణ మదింపు సంస్థ మెంబర్ కార్యదర్శి అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్,గనుల శాఖ డైరెక్టర్ ఉంటారు. ఇందులో న్యాయ నిపుణులు..ఆయా మైనింగ్ అసోసియేషన్లకు చెందినవారు ఆహ్వానితులుగా ఉంటారు.జిల్లా స్థాయి కమిటీల్లో చైర్మన్‌గా ఉంటారు. జిల్లా గనుల శాఖ అధికారి మెంబర్ కన్వీనర్‌గాను,డివిజనల్ గనులశాఖ అధికారి,జిల్లా అటవీ అధికారి,జోనల్ పర్యావరణ ఇంజనీర్,తహాసీల్దార్లు సభ్యులుగాను, న్యాయనిపుణులుగాను,మైనింగ్ లీజు దారుల సంఘాల ప్రతినిధులు ఆహ్వానితులుగా ఉంటారు.ఈ కమిటీ జిల్లా స్థాయిలో అన్ని అనుమతులు సకాలంలో దక్కేలా చూడనుంది.

## మద్యం కేసులో నిందితుడు పైలా దిలీప్‌కు హైకోర్టు నోటీసులు

**విజయవాడ,సెప్టెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో నిందితుడు రాజ్ కెసిరెడ్డి ప్రధాన అనుచరుడు పైలా దిలీప్‌కు(ఏ-30) బెయిలు మంజూరు చేస్తూ విజయవాడ ఎసిబి కోర్టు గత నెల 28న ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ సిఐడి దాఖలు చేసిన పిటీషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. దిలీప్‌కు నోటీసులు జారీ చేసింది. విచారణను ఈ నెల 15కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. అంతకుముందు సీఐడీ తరపున ప్రత్యేక పీపీ,సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు కెసిరెడ్డితో కలిసి దిలీప్ కీలక పాత్ర పోషించారన్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమలేశుని మేల్‌ఛాట్ వస్త్రాలకు వారణాశి మఠాధిపతి విరాళం



**తిరుమల,సెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఏడాదిపాటు వినియోగించే 55 మేల్‌ఛాట్‌వస్త్రాలను విరాళంగా అందించేందుకు వారణాశి కాశీమఠం మఠాధిపతి సమ్యమేంద్రతీర్థస్వామి విరాళాల డిడిని పంపారు. ఆ డిడిని ఆ మఠం ప్రతినిధి కె.నారాయణ షెనోయి ద్వారా 55 మేల్‌ఛాట్‌వస్త్రాలకు 43.45లక్షల రూపాయలు డిడిని పంపారు. ఆయన ఆలయంలో రంగనాయకుల మండపంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, జ్యోతులనెహ్రూ సమక్షంలో అందజేశారు.

## టిటిడి బోర్డులో తాజాగా మరో సభ్యుడు నియామకం

### -పారిశ్రామికవేత్త సుదర్శన్‌వేణుకు అవకాశం



**తిరుమల,సెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానాల పాలనవ్యవహారాలు పర్యవేక్షణకు నియామకమైన ధర్మకర్తలమండలిలో ప్రభుత్వం తాజాగా ఓ సభ్యుడి నియామకం చేపట్టింది. గత ఏడాది నవంబర్‌లో బిఆర్‌నాయుడు అధ్యక్షతన ఏర్పాటైన ధర్మకర్తలమండలిలో 29మంది సభ్యులను ప్రభుత్వం ఖరారుచేసింది. అయితే అలా సభ్యత్వం దక్కించుకున్న కర్నాటకకు చెందిన మాజీ సిజెఐ దత్తుకు చంద్రబాబు అవకాశం ఇచ్చినా ఆయన ఆ పదవికి దూరంగా ఉన్నారు. ఇప్పుడు పదినెలల తరువాత ఆయన స్థానంలో తాజాగా సుదర్శన్‌వేణుకు అవకాశం లభించింది. గతంలోనూ ఈయన 2023లో అప్పటి వైసిపి ప్రభుత్వంలోని టిటిడి బోర్డులో సభ్యుడుగా కొనసాగాడు. ఇప్పుడు మరోసారి ఆయనకు కూటమి ప్రభుత్వం టిటిడి బోర్డు సభ్యుడుగా అవకాశం కల్పించింది. ఆయన మరో రెండురోజుల్లో తిరుమలకు చేరుకుని ప్రమాణస్వీకారం చేసే సమాచారం ఉంది. అయితే తాజాగా కొనసాగుతున్న బోర్డుకు ఉన్న పదవీకాలానికే వేణు సభ్యుడుగా కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## గోవిందుని దర్శనానికి పలువురు విఐపిలు

### శ్రీవారి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి



**తిరుమల,సెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని, సుఖసంతోషాలతోఉండాలని దేవుని ప్రార్ధించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయంనైవేద్యాల విరామ సమయంలో ఆర్టీసి ఛైర్మన్ నారాయణరావు, ఎంఎల్ఎ రమేశ్‌బాబు, గుమ్మనూరు జయరాం, ప్రభుత్వ చీఫ్‌విప్ బొలిశెట్టి శ్రీనివాస్, ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్, కిల్లికృపారాణి, ప్రభుత్వ విప్ గణబాబు,టిడ్కో ఛైర్మన్‌వేములపాటి అజయ్‌కుమార్ వేర్వేరుగా ఉదయం ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శివయ్య సేవలో జార్ఖండ్ మాజీ సిఎం



**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరుని సేవలో గురువారం మాజీ జార్ఖండ్ ముఖ్యమంత్రి సరయురాయ్ తన సన్నిహితులతో కలసి శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ప్రోటోకాల్ ఎఇఒ విద్యాసాగర్, మోహన్, ఎపిఆర్ఓ శ్రీనివాస్ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి ఆలయ ప్రధాన్యత గురించి విద్యాసాగర్‌రెడ్డి వివరించారు. రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి తెలిపారు.

## కాకినాడ ఎంపి సంస్థకి సైబర్ షాక్!

### వాట్సాప్ డిపితో రూ.92 లక్షలు కొట్టేసిన కేటుగాళ్లు

### రూ.7 లక్షలు మాత్రమే ఫ్రీజ్ చేసిన పోలీసులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** జనసేన పార్టీ కాకినాడ ఎంపీ, టీటైమ్స్ సంస్థ అధినేత ఉదయ్ శ్రీనివాస్ పేరును అడ్డం పెట్టుకుని సైబర్ నేరగాళ్లు భారీ మోసానికి తెరలేపారు. ఎంపీ ఫొటోను వాట్సాప్ ప్రొఫైల్ చిత్రంగా పెట్టి, ఆయన సంస్థకే చెందిన ఫైనాన్స్ మేనేజర్‌ను నమ్మించి ఏకంగా రూ.92 లక్షలు కాజేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన విషయాలను పరిశీలిస్తే టీటైమ్ సంస్థలో చీఫ్ ఫైనాన్స్ మేనేజర్‌గా పనిచేస్తున్న గంగిశెట్టి శ్రీనివాసరావుకు గత నెల 22న ఓ అపరిచిత నంబర్ నుంచి వాట్సాప్ సందేశం వచ్చింది. ఆ నంబర్ ప్రొఫైల్ ఫొటోగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ చిత్రం ఉండటంతో అది ఆయనేనని శ్రీనివాసరావు భావించారు. తాను కొత్త నంబర్ వాడుతున్నానని, అత్యవసరంగా కొంత డబ్బు పంపాలని సైబర్ నేరగాళ్లు సందేశాలు పంపారు.తన యజమానే అడుగుతున్నారని పూర్తిగా విశ్వసించిన మేనేజర్, ఎటువంటి క్రాస్ చెక్ చేసుకోకుండా నేరగాళ్లు సూచించిన వేర్వేరు బ్యాంకు ఖాతాలకు మొత్తం 11 విడతల్లో రూ.92 లక్షలు బదిలీ చేశారు.ఈ నెల 8న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తన కంపెనీ బ్యాంకు ఖాతాలను తనిఖీ చేస్తుండగా కొన్ని అనుమానాస్పద లావాదేవీలను గుర్తించారు. వెంటనే ఫైనాన్స్ మేనేజర్‌ను ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. తాను డబ్బుల కోసం ఎలాంటి సందేశాలు పంపలేదని, తన ఫోన్ నంబర్ కూడా మారలేదని ఎంపీ స్పష్టం చేయడంతో మేనేజర్ నివ్వెరపోయారు.తాము మోసపోయామని గ్రహించిన వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, నగదు బదిలీ జరిగిన రెండు వారాల తర్వాత ఫిర్యాదు అందడంతో అప్పటికే నేరగాళ్లు ఎక్కువ మొత్తాన్ని డ్రా చేసుకున్నారు. పోలీసులు తక్షణమే స్పందించి కేవలం రూ.7 లక్షల మొత్తాన్ని మాత్రమే ఫ్రీజ్ చేయగలిగారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నేటి నుండి రాలయసీమ రంగస్థలి నృత్యకళోత్సవాలు

**తిరుపతి,సెప్టెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతిలో రాయలసీమ రంగస్థలి స్వర్ణోత్సవ నృత్యకళోత్సవాలు నేటి నుండి (శుక్రవారం)మూడు రోజులపాటు జరగనున్నాయి. ఈ నృత్యకళోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను గురువారం ఉదయం బిజెపి నాయకుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి, రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి ,కళాకారులు కెఎన్ రాజ, విజయభాస్కర్‌రెడ్డి, సురేష్‌స్వామి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు ఆవిష్కరించారు. తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో శ్రీకృష్ణ దేవరాయ కళాదర్బార్ వేదికపై నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా వివిధ రాష్ట్రాల నుండి కళాకారులను ఆహ్వానించి ఏకతాటిపైకి తీసుకువచ్చి వారికి వసతి, భోజనం సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. వారివారి ప్రతిభ ప్రదర్శనలకు పురస్కారాలు అంద జేయడం జరుగుతుందని గోపీనాథరెడ్డి తెలిపారు.

## భక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృత సేవలు

### - బ్రహ్మోత్సవాల్లో పారిశుధ్యానికి ప్రాధాన్యత

**తిరుమల,సెప్టెంబర్ 11ప్రభాత వార్త ప్రతినిధి:** బ్రహ్మోత్స వాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు విస్తృతంగా కల్పించాలని, ఎప్పటికప్పుడు అవసరమైన సేవలు అందించాలని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ అధికారులకు నిర్దేశం చేశారు. బ్రహ్మోత్స వాల సమయంలో మాఢవీధుల్లో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామని, ఇందుకు అవసరమైన సిబ్బందిని అదనంగా డిప్యూటేషన్‌పై నియమించుకోవాలని సూచించారు. సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాల ఏర్పాట్లు, అధికారుల సేవలపై



గురువారం రాత్రి తిరుమల అన్నమయ్యభవనంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ మురళీకృష్ణ, సిఇ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ సింఘాల్ సమీక్షనిర్వహించారు.

## హోమి బాబా కేన్సర్ సెంటర్‌లో 3 సూపర్ స్పెషాలిటీ కోర్సులు

**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా క్యాన్సర్ వ్యాధి ప్రబలుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో 3 క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ కోర్సులను ప్రారంభించటానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. ఏపీ వైద్య ఆరోగ్యశాఖాధికారుల సమాచారాన్ని అనుసరించి విశాఖపట్నంలోని ప్రఖ్యాత హోమి బాబా క్యాన్సర్ హాస్పిటల్,పరిశోధనా కేంద్రంలో 3 ఎంసిహెచ్ కోర్సులను ప్రారంభించడానికి వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. ఈ మేరకు ఎంసిహెచ్ సర్జికల్ ఆంకాలజిలో ప్రతి ఏడాది 2 సీట్లకు, ఎంసిహెచ్ గైనకలాజికల్ ఆంకాలజీ లో 4 సీట్లకు, డిఎమ్ మెడికల్ ఆంకాలజిలో 4 సీట్లకు ప్రవేశాలు జరుగుతాయి. ఈ 3 విభాగాల్లో రాష్ట్రంలో ప్రస్తుతం 13 ఎంసిహెచ్ సీట్లు మాత్రమే ఉన్నాయి. 120 పడకల తో కూడిన హోమి బాబా క్యాన్సర్ హాస్పిటల్ మరియు పరిశోధనా కేంద్రం భారత ప్రభుత్వం వారి పూర్తి గ్రాంటుతో అణుశక్తి విభాగం పర్యవేక్షణలో నడుస్తున్న సంస్థ.

## శానిటరీ టెండర్లతో 'భోళాశంకరునికి శఠగోపం'

### గడువుకు ముందే మళ్లీ టెండర్లు ఎవరి కోసం?

### శ్రీకాళహస్తి ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 11 ప్రభాతవార్త** రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో శానిటరీ నిర్వహణ,మనుషుల్ని సరఫరా,స్వీపింగ్‌కు సంబంధించి దేవాదాయశాఖ తీసుకున్న నిర్ణయంతో ఒక్కొక్క దేవాలయంలో భక్తులు సమర్పించిన కానుకలు హారతి కర్పూరంలా కరిగిపోతాయని ప్రతిపక్షాలు శివమెత్తాయి. గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయం ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు ప్రభుత్వంలో జరుగుతున్న లొసుగులపై శివమెత్తారు. ఒక్క శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ ఒప్పంద కాలం ఇంకా ఏడాది ఉండగా రద్దు చేసి కొత్తగా అస్మదీయులకు కట్టబెట్టుటకు నిర్ణయం తీసుకోవటం దారుణమని శ్రీనివాసులు వివరించారు. దేవాదాయశాఖ తీసుకున్న నిర్ణయంతో ఒక్క శ్రీకాళహస్తీశ్వరునికే సుమారు రూ.10కోట్లు శఠగోపం పడుతుందని మాజీ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. ప్రస్తుతం శ్రీకాళహస్తీశ్వరాలయంలో యశ్వంత్ ఎంటర్ ప్రైజస్‌కు చెందిన కాంట్రాక్టర్ ఒక నెలకు రూ.36.99లక్షలకు టెండర్లు దక్కించుకొని నిర్వహిస్తున్నట్లు వివరించారు. గతంలో తాము అధికారంలో ఉన్నపుడు ఇది రూ.30లక్షలకే నిర్వహించేవారమని వివరించారు. ప్రస్తుతం టెండర్ దారునికి వచ్చే ఏడాది ఆగస్టు వరకు ఉందని తెలిపారు.అయితే ఆలయ ఇఒ ఆఘమేఘాల మీద టెండర్‌ను రద్దు చేసి కొత్తగా టెండర్లు నిర్వహించి శానిటరీ పనులను 'పద్మావతి ఎంటర్ ప్రైజెస్‌కు రూ.76.66లక్షలకు అప్పగించారని ఆరోపించారు.పాత టెండర్ దారునికి ఏడాది ఉన్న రద్దు చేసి కొత్త టటెండర్ దారునికి నెలకురూ.40లక్షలు అదనంగా చెల్లించుటకు అంతేకాక టెండర్ మొత్తంతో పాటు 18శాతం జిఎస్‌టి చెల్లించుటకు నిర్ణయం తీసుకోవటం గమనిస్తే అధికారులు ఏం చేస్తున్నారనేది ప్రశ్నార్థకంగా మారిందని ధ్వజమెత్తారు. అంతే రూ.సుమారు 37లక్షలకు పనులు చేస్తున్న చోట రూ.94.51లక్షలు చెల్లించుటకు నిర్ణయం తీసుకోవటం గమనిస్తే శివయ్య కు భక్తులు సమర్పిస్తున్న హుండీ కానుకలకు ఎసరు పెట్టారని విమర్శించారు.ఒరెండేళ్ళలో సుమారు రూ.10కోట్లు ఒక్క శివయ్య సొత్తులనే ధారాదత్తం చేయటానికి సాహసించటం గమనిస్తే అధికారుల దేవుని సొత్తులు కూడా దొడ్డిదారిన ధారాదత్తం చేయటానికి సాహసించటం దారుణమన్నారు.

## టిటిడి ఆస్పత్రుల్లో వైద్యులు సేవలకు సిద్ధంకావాలి



**తిరుమల,సెప్టెంబర్ 11ప్రభాత వార్త ప్రతినిధి:** శ్రీవారిసేవ తరహాలో టిటిడి ఆస్పత్రుల్లో రోగులకు నిపుణులైన వైద్యులతో వైద్యసేవలు అందించేందుకు టిటిడి సిద్ధమైందని, ఇందుకు స్వచ్ఛం దంగా సేవాభావంతో పనిచేసే వైద్యులకు ఆహ్వానం పలకాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఆస్పత్రుల్లో ఈసేవకుల సేవలను త్వరలోనే ప్రారంభించాలని ఆదేశించారు. గురువారం రాత్రి అన్నమయ్యభవనంలో స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్, బర్డ్ డైరెక్టర్ డాక్టర్ జి,జగదీష్, పద్మావతిచిన్నపిల్లల హృదయాలయం డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, టిటిడి సిఎంఒ డాక్టర్ నర్మద, ఎస్వీఆయుర్వేద ఆస్పత్రి చీఫ్ డాక్టర్ రేణూదీక్షిత్,ఐటి జిఎం ఫణికుమార్‌నాయుతో కలసి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమీక్షించారు. టిటిడి ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలకు వైద్యసేవారంగంలో అనుభవజ్ఞులైన వైద్యులను శ్రీవారిసేవకు ఆహ్వానించాలని సూచించారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.
టెండర్ నం. : GTL-EM-38-2025-26
తేది : 10.09.2025
భారత రాష్ట్రపతి తరపున, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్వహణ/ గుంతకల్ వారు క్రింది పనులకు ఇ-టెండర్‌లు కోరుతున్నారు.
టెండర్ నం.: GTL-EM-38-2025-26, పని యొక్క పేరు: ఫోన్-ABS ఫేజ్-II క్రింద స్టేషన్ స్థాయి పెంపుదల ప్రతిపాదన. (1) Exg స్టేషన్ బహిరంగ ఏరియా యొక్క పునర్నిర్మాణం (2) PF 2&3 పై కొత్త వెయిటింగ్ హాల్, రిటైరింగ్ గదులు మరియు గ్రానైట్ ఫ్లోరింగ్ యొక్క ఏర్పాటు. (3) సర్క్యులేటింగ్ ఏరియాలలో రెండింటిలో ఒక కొన అభివృద్ధిలు. (4) PF 2&3 మరియు 4&5 పై COP యొక్క ఏర్పాటు. (5) PF నం.1 పై కొత్త అప్పర్ క్లాస్ వెయిటింగ్ హాల్. (6) తక్కువ ఎత్తు ఉన్న పాత ఆఫీస్‌ల కూల్చివేత. (7) డిజిటల్ ప్రదర్శన బోర్డ్-విద్యుత్ ఏర్పాట్లు. సుమారు విలువ (రూ): 4,29,90,620.66/-, ముగింపు తేదీ, సమయం: 03.10.2025 15.00 గం. వద్ద.
టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in లాగిన్ అవ్వండి. టెండర్ సవరణ ఏదైనా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును. టెండర్‌దారులు ఉచితంగా http://www.ireps.gov.in నుండి టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
గమనిక : ఇ-టెండర్‌లో పాల్గొనటం / బిడ్‌కు టెండర్‌దారుడు చెల్లుబాటైన DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) కలిగి ఉండవలెను.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ నిర్వహణ / గుంతకల్
A1391
తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://ww.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.


## విద్య, ఉపాధి, వ్యాపారరంగంలో ట్రాన్స్‌జెండర్స్‌కి సహాయం అందించాలి : మంత్రి డోలా బాల వీరాంజనేయులు



**విజయవాడ,సెప్టెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** విద్య, ఉపాధి, వ్యాపారరంగంలో ట్రాన్స్‌జెండర్స్ కి సహాయం అందించాలిఏపీ సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కోరారు.వారికి సామాజికంగా తగిన గుర్తింపు ఇవ్వాలన్నారు.వారి ప్రతిభ,సమర్ధతకు ప్రభుత్వం పూర్తి అండగా నిలవాలన్నారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డా.వీరేంద్ర కుమార్ అధ్యక్షతన వికసిత్ భారత్ 2027 వీడియో కాన్ఫరెన్స్ గురువారం జరిగింది.వెలగపూడి సచివాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి స్వామి పాల్గొన్నారు.ఈ సమావేశంలో పలు అంశాలు మంత్రి స్వామి ప్రస్తావించారు. ఎస్సీ, ఎస్టీ దివ్యాంగుల చట్టాలపై దేశంలోని అన్ని విద్యాసంస్థల్లో అవగాహన కల్పించాలని కోరారు.ఆరోగ్య బీమా పథకాలలో వయస్సు పరిమితి తొలగించాలన్నారు.వయో వందన హెల్త్ ఇన్సూరెన్స్ అర్హత వయస్సును తగ్గించాలన్నారు.మహిళా వృద్ధులకు ప్రత్యేక రాయితీలు కల్పించి సులభ వడ్డీతో రుణాలు ఇవ్వాలన్నారు.డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై పాఠశాలలు, కళాశాలల స్థాయిల్లో విద్యార్థులకు పాఠ్యాంశం ప్రవేశపెట్టాలన్నారు.డీఅడిక్షన్ సెంటర్ల సిబ్బందికి వేతనాలు నేషనల్ హెల్త్ మిషన్ సిబ్బందితో సమానంగా పెంచాలి పాఠశాలలు, కళాశాలల్లో జెండర్ సెన్సిటైజేషన్ మాడ్యూల్స్ ప్రవేశపెట్టాలని కోరారు.

వార్త

సమయస్ఫూర్తి, వివేకము, చాకచక్యము, కార్యశూరత ఉన్నవాడికి సర్వత్రా విజయం లభిస్తుంది.

-స్వామి వివేకానంద

# మాటలతో ధరలు తగ్గవు!


సన్నాయి నొక్కులే తప్ప సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. అదుపు అజ్ఞాలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారుదారులపై ఉక్కుపాదం మోపుతామని పాలకులు పదేపదే మాటలు చెప్తున్నారు తప్ప ఆచరణలో ఏమాత్రం చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదే పరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాట మాత్రం పాతదే అన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళన వ్యక్తం చేసి, రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతున్నారు.ముఖ్యంగా ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. అన్నింటికంటే ప్రధానంగా పండుగల సీజన్‌లో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమ ధర సృష్టించి ధరలు పెంచుకుంటున్నారు. ఒక రోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్న ధర మరో నగరంలో ఉండడం లేదు. ఇలా ధరలు కొండెక్కడానికి కారకులెవరు? కారణాలు ఏమిటో? ఎవరికి చెప్పుకోవాలో? చర్యలు ఎవరు తీసుకుంటారో? దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి కూడా కొట్టుమిట్టాడుతున్నారు. పోని ఉత్పత్తి చేస్తున్న రైతుకు ధర వస్తున్నదంటే అదీ లేదు. అక్కడ పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. ఎరువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణలో యూరియా కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. సమయం మించిపోతుండడంతో నల్లబజారులో యూరియా కొనడానికి కూడా రైతన్నలు వెనుకాడడం లేదు. గత పదేళ్లలో కాంప్లెక్స్ ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో ఉత్పత్తి చేస్తున్న రైతులకు ధరలు ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు పాతాళలోకానికి పడిపోతుంటే వారి వద్ద నుంచి ప్రైవేట్ గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా ఆకాశానికి ఎక్కి కూర్చుంటున్నాయి. ఇది ఇప్పటికిప్పుడు కొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఈ విషయం పాలకులకు తెలియంది కాదు. సమీక్షలు చేస్తున్నారు. ధరల నియంత్రణ విషయంలో ఆదేశాలు ఇస్తున్నారు. కానీ అవి అమలు కావడం లేదు. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సు పొందినా కొందరు నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఈ దోపిడీకి గురికాకుండా వినియోగదారులను కాపాడి అటు రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు రైతుల భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. దళారులను అదుపు చేయలేకపోగా కొన్నిప్రాంతాల్లో వారితోనేకుమ్మక్కై పోతున్నారు. రైతుల సమస్య పరిష్కారం వైపుప్రయత్నాలు చేయడంలేదు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి ఉప న్యాసాలు ఇచ్చే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదేప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేస్తున్నారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు కనుగొన్నారో కానీ రైతుల పాలిట శాపాలుగా పరిణమిస్తున్నాయి. ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నికకావాల్సిన రైతుల ప్రతినిధులకు బదులు నేతలు తమ అనుచరులను, సన్నిహితులను, కార్యకర్తలను ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాసాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజలచే తిరస్కరించబడిన వారు,ఎన్నికల్లో పోటీచేసే సత్తాలేనివారు, ప్రజాసేవఅంటే ఏమిటో తెలియనివారిని ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు. పాలకుల దయాదాక్షిణ్యాలమీద ఎంపికైన పాలకమండళ్లు కొన్ని ప్రాంతాల్లో నామ మాత్రంగా మిగిలిపోతున్నాయి. మరికొన్నిచోట్ల దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాయి. రైతులనుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు.ఒక రింగ్‌గా ఏర్పడి కొనుగోళ్ల ధరలనుదళారులే నిర్ణయించే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. అవసరం అనుకుంటే పోటీగా ఇతరప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి స్థానిక రైతులఉత్పత్తులనుదెబ్బతీస్తున్నారు. దేశవ్యాప్తంగా అధికశాతం మార్కెట్ యార్డుల్లో ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. అందుకే ధరలు ఎప్పుడు పెరుగుతాయో, ఎప్పుడు తగ్గుతాయో, ఎందుకు జరుగుతున్నదో చెప్పలేని పరిస్థితి. గత మూడు, నాలుగేళ్లుగా వరి సాగు పెరగడమేకాక ఇబ్బడిముబ్బడిగా దిగుమతులు వస్తున్నాయి. అయినా బియ్యంధర ఏమాత్రం తగ్గడంలేదు. తెలంగాణ ప్రభుత్వం చౌకదుకాణాల ద్వారా దొడ్డుబియ్యానికి బదులు సన్నబియ్యం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో కొంతమేరకు పెరుగుదల ఆగిందని చెప్పొచ్చు. సమృద్ధిగా పంటల దిగుబడి లభించిన భారతావనిలో ఇతర సరుకులతోపాటు బియ్యం ధరలు కూడా ఆకాశాన్ని అంటడం సామాన్యులకు అంతుపట్టడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా కొందరు వ్యాపారులు వేలాది టన్నులు నిత్యావసర వస్తువులను అక్రమంగా నిల్వ చేసుకుంటున్నారు. ఇది ప్రభుత్వానికి తెలియందికాదు. ధరల విషయంలో పరిస్థితులు విషమిస్తున్నప్పుడు సామాన్యులు ఇక్కట్లకు గురవుతున్నప్పుడు ప్రభుత్వమే చర్యలకు నాంది పలకాలి. కానీ ఆ పరిస్థితులు కన్పించడం లేదు. ఏదిఏమైనా పెరిగిపోతున్న ఈ ధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేద, బలహీనవర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. ఈ సమస్యలను ఇలాగే నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో పాలకులు భారీ మూల్యం చెల్లించక తప్పదు.

"విద్య లేకపోయినప్పటికీ గర్వించేవాడు, దరిద్రుడైనప్పటికీ పెద్ద ఎత్తులు వేసేవాడు, పనులు చేయనప్పటికీ ధనాన్ని ఆశించేవాడు మూర్ఖుడు."



డబ్ల్యు ఎమర్సన్

"డబ్బు ఉన్నప్పుడు ఎడాపెడా ఖర్చు చేయడం, లేనప్పుడు ఇతరుల దగ్గర చేతులు చాచడం వల్ల మన వ్యక్తిత్వం దెబ్బతింటుంది."



మహాత్మా గాంధీ

# సమస్యల పరిష్కారానికి చర్చలే ఏకైక మార్గం

**ఐక్యరాజ్యసమితి వివిధ మానవ హక్కుల సంస్థలతో సహా అంతర్జాతీయ సమాజంలో పెరుగుతున్న హింస పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల హై కమీషనర్ వోల్కర్ టర్క్ మాట్లాడుతూ నేపాల్ ప్రజల ఆందోళనలను పరిష్కరించడానికి 'చర్చలు ఉత్తమమైన ఏకైక మార్గం' అని పేర్కొన్నారు. అంతర్జాతీయ సమాజం నేపాల్‌లో నేరుగా జోక్యం చేసుకునే అవకాశం లేనప్పటికీ, అన్ని పార్టీలు సంయమనం పాటించాలని, మానవ హక్కులను గౌరవించాలని, శాంతియుత పరిష్కారాన్ని కనుగొనాలని ప్రోత్సహించడంలో అంతర్జాతీయ ఒత్తిడి, దౌత్యం కీలకపాత్ర పోషిస్తాయి. భవి ష్యత్తులో ఇలాంటి సంక్షోభాలు జరగకుండా నిరోధించడానికి, పారదర్శకమైన, జవాబుదారీగా ఉండే పాలనను నిర్మించడానికి అంతర్జాతీయ సంస్థలు సహాయం చేయగలవు. నేపాల్‌లో జరుగుతున్న హింస ప్రజల, ముఖ్యంగా యువత ఆవేదనను పరిష్కరించకుండా రాజకీయ స్థిరత్వం సాధ్యం కాదని గుర్తుచేస్తుంది. ముఖ్యంగా యువతలో ఈ టెక్నాలజీ ఉంది. వారికి తమ ఆందోళనలను తెలియజేయడానికి సోషల్ మీడియా ఒక సాధనంగా మారింది.**

డి. జయరాం

నేపాల్‌లో ఇటీవల చోటు చేసుకున్న రాజకీయ అల్లర్లు, హింస దేశాన్ని కకావికలం చేశాయి. ఈ హింసకు వ్యతిరేకంగా చెలరేగిన నిరసనల తర్వాత ప్రధానమంత్రి కె.పి. శర్మ ఓలి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ సంక్షోభానికి తక్షణ కారణాలు ఉన్నప్పటికీ, కొన్ని దశాబ్దాలుగా పేరుకుపోయిన సమస్యలు కూడా దీనికి ప్రధాన కారణం. ప్రస్తుత హింసకు సోషల్ మీడియా నిషేధం ఒక నిప్పురవ్వ లాంటిది. కానీ ఈ అశాంతికి మూల కారణం నేపాల్ ప్రజలలో, ముఖ్యంగా యువతలో పేరుకుపోయిన తీవ్రమైన అసంతృప్తి. ఇటీవలి హింసకు ప్రధాన కారణం, ప్రభుత్వం 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను నిషేధించడం. వీటిలో ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్ వంటివి ఉన్నాయి. కొత్త నిబంధనలకు ఈ ప్లాట్‌ఫారమ్‌లు కట్టుబడి ఉండలేదని ప్రభుత్వం పేర్కొంది. అయితే యువత సారథ్యంలోని "జెన్ జడ్' ఉద్యమం, ఈ నిషేధాన్ని భావప్రకటన స్వేచ్ఛపై ప్రభుత్వం చేసిన ప్రత్యక్ష దాడిగా, ప్రజల గొంతు నొక్కే ప్రయత్నంగా భావించింది. చాలా మంది యువతకు, చిన్న వ్యాపారాలకు ఈ ప్లాట్‌ఫారమ్‌లు సమాచారం, వార్తలు, ఆర్థిక కార్యకలాపాలకు అత్యంత ముఖ్యమైనవి. దశాబ్దాలుగా ఉన్న అవినీతి, రాజకీయ స్తబ్దతతో విసిగిపోయిన యువతకు ఈ నిషేధం చివరి అస్త్రంలా మారింది. మొదట శాంతియుతంగా ప్రారంభమైన నిరసనలు, పోలీసులతో జరిగిన హింసాత్మక ఘర్షణలకు దారితీశాయి. ఈ ఘర్షణల్లో కనీసం 19 మంది ప్రాణాలు కోల్పోగా, సుమారు నాలుగు వందల మంది గాయపడ్డారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని మరింత పెంచి ప్రభుత్వం వ్యతిరేక ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది.సోషల్ మీడియా నిషేధం ఒక ఉత్ప్రేరకం మాత్రమే, కానీ ఈ నిరసనలకు ప్రధాన కారణాలు చాలా కాలంగా పేరుకుపోయిన వ్యవస్థాగత సమస్యలు. నేపాల్ ప్రజలు, ముఖ్యంగా యువత, విస్తృతమైన అవినీతి, బంధుప్రీతి రాజకీయ నాయకుల విలాసవంతమైన జీవితాలను చూసి విసిగిపోయారు. అయితే, ప్రజలు మాత్రం కష్టాలు పడుతున్నారు. తమ దేశ ప్రజలు విదేశాలకు వెళ్లి పంపే డబ్బుతో నేపాల్ ఆర్థిక వ్యవస్థ కొంత మెరుగైనప్పటికీ, స్వదేశంలో ఉపాధి అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. యువతలో నిరుద్యోగ రేటు 20శాతం ఉండటం వల్ల చాలామంది యువత తమ స్వదేశంలో భవిష్యత్తు లేదని భావిస్తున్నారు.రాజకీయ వ్యవస్థ కూడా తీవ్ర అసంతృప్తికి కారణం. 2008లో రాచరికం నుండి ఫెడరల్ డెమొక్రటిక్ రిపబ్లిక్‌గా మారిన తర్వాత, నేపాల్ రాజకీయాలు నిలకడగా లేవు. బలహీ



నమైన సంకీర్ణ ప్రభుత్వాలు, నాయకులు తరచుగా మార్పులు దేశ దీర్ఘకాల అభివృద్ధిని అడ్డుకున్నాయి. దీంతో ప్రజల్లో రాజకీయ గందరగోళం, వైఫల్యం అనే భావన బలంగా నాటుకుపోయింది. ప్రస్తుత నిరసనలకు ప్రధానంగా 'జెన్ జడ్' ఉద్యమం నాయకత్వం వహిస్తోంది. దీనికి ఒకే ఒక నాయకుడు లేరు. ఈ యువత తమ సందేశాన్ని చేరవేయడానికి, నిరసనలు నిర్వహించడానికి సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నారు. అవినీతికి ముగింపు పలకాలని, హింసకు కారణమైన పోలీసులు జవాబుదారీగా ఉండాలని, వ్యవస్థాగత సంస్కరణలు తీసుకురావాలని ఈ ఉద్యమం డిమాండ్ చేస్తోంది. రాజీనామా చేసిన ప్రధాని కె.పి. శర్మ ఓలి ప్రభుత్వం అనేక తీవ్రమైన పొరపాట్లు చేసింది. మొదటగా, సోషల్ మీడియా నిషేధం ఒక పెద్ద తప్పిదం. ఇది ప్రజల పౌర స్వేచ్ఛను గౌరవించకపోవడాన్ని, ప్రజల జీవితాల్లో ఈ ప్లాట్‌ఫారమ్‌ల ప్రాముఖ్యతను గుర్తించకపోవడాన్ని స్పష్టం చేసింది. రెండవది, నిరసనకారులపై కాల్పులు, టియర్ గ్యాస్ ప్రయోగించడం ద్వారా పోలీసులు హింసకు పాల్పడటం పరిస్థితిని మరింత దిగజార్చింది. ఇది ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న బాధ్యతారాహిత్యాన్ని చూపింది. ఈ క్రూరమైన చర్య ఆగ్రహాన్ని మరింత పెంచింది. చివరగా, అవినీతిపై చర్యలు తీసుకోకపోవడం, దేశ ప్రాథమిక ఆర్థిక సమస్యలను పరిష్కరించలేకపోవడం ఈ తిరుగుబాటుకు కారణం అయ్యాయి. పరిస్థితిని అదుపులోకి తేవడానికి తక్షణ పరిష్కారం చర్చలు, జవాబుదారీతనం. నేపాల్ ఆర్మీ, అధ్యక్షుడు ఇద్దరూ నిరసనకారులను శాంతియుత చర్చలకు ఆహ్వానించారు. పరిష్కారాలు కేవలం నాయకుడిని మార్చడంతోనే ఆగకూడదు. ఈ అశాంతికి దారితీసిన లోతైన సమస్యలను పరిష్కరించాలి. కొత్త,అందరినీ కలుపుకునే ప్రభుత్వం, స్థిరమైన రాజకీయ వ్యవస్థ కోసం ఎన్నికల సంస్కరణలు, అవినీతిని అరికట్టడానికి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి సరైన చర్యలు తీసుకోవాలి. ఐక్యరాజ్యసమితి వివిధ మానవ హక్కుల సంస్థలతో సహా అంతర్జాతీయ సమాజంలో పెరుగుతున్న హింస పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల హై కమీషనర్ వోల్కర్ టర్క్ మాట్లాడుతూ నేపాల్ ప్రజల ఆందోళనలను పరిష్కరించడానికి 'చర్చలు ఉత్తమమైన ఏకైక మార్గం' అని పేర్కొన్నారు. అంతర్జాతీయ సమాజం నేపాల్‌లో నేరుగా జోక్యం చేసుకునే అవకాశం లేనప్పటికీ, అన్ని పార్టీలు సంయమనం పాటించాలని, మానవ హక్కులను గౌరవించాలని, శాంతియుత పరిష్కారాన్ని కనుగొనాలని ప్రోత్సహించడంలో అంతర్జాతీయ ఒత్తిడి, దౌత్యం కీలకపాత్ర పోషిస్తాయి. భవిష్యత్తులో ఇలాంటి సంక్షోభాలు జరగకుండా నిరోధించడానికి, పారదర్శకమైన, జవాబుదారీగా ఉండే పాలనను నిర్మించడానికి అంతర్జాతీయ సంస్థలు సహాయం చేయగలవు. నేపాల్‌లో జరుగుతున్న హింస ప్రజల, ముఖ్యంగా యువత ఆవేదనను పరిష్కరించకుండా రాజకీయ స్థిరత్వం సాధ్యం కాదని గుర్తుచేస్తుంది. ముఖ్యంగా యువతలో ఈ టెక్నాలజీ ఉంది. వారికి తమ ఆందోళనలను తెలియజేయడానికి సోషల్ మీడియా ఒక సాధనంగా మారింది. ●

# ప్రోత్సాహమే మనోధైర్యానికి మూలాధారం

రామ కిష్టయ్య సంగన భట్ల

సెప్టెంబర్ 12న జాతీయ ప్రోత్సాహక దినోత్సవం జరుపుకోవడం వెనుక ఒక లోతైన మానవీయ భావజాలం దాగి ఉంది.మనిషి జీవనంలో విజయాలు, పరాజయాలు, ఆనందం, దుఃఖం, ఆశలు, నిరాశలు పరంపరగా ఎదురవుతుంటాయి.కానీ ఈ విభిన్న అనుభవాల మధ్య నిలబెట్టేది మనోధైర్యం. ఆ మనోధైర్యాన్ని నిలబెట్టే శక్తి ప్రోత్సాహమే. ఒక మనిషి మాట మరొక మనిషికి ప్రాణాధారమవుతుందని చెప్పడానికి ఇది అత్యుత్తమ ఉదాహరణ. జాతీయ ప్రోత్సాహక దినోత్సవం మొదట అమెరికాలో 2007లో ఆవిర్భవించింది. ప్రతి మనిషి సామర్థ్యం అపారమైందే కాని దాన్ని వెలికితీయడానికి ప్రేరణ కావాలి' అన్న ఆలోచనతో ఈ రోజు ఏర్పాటైంది. ఆలోచన ఒక దేశానికి పరిమితంకాకుండా ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 12న ఈ దినాన్ని గుర్తుచేసుకుంటూ సానుకూల ఆలోచనలు పంచుకుంటున్నారు. ప్రోత్సాహం ఎందుకు అవసరమంటే, అది కేవలం ఒక శబ్దం కాదు, ఒక శక్తి. ఒక చిన్నపిల్ల తొలిసారి నడక మొదలు పెట్టినప్పుడు తల్లి చెప్పే 'నీకు వస్తుంది' అన్న మాటే బలాన్నిస్తుంది. విద్యార్థి పరీక్షల భారం ఎదుర్కొన్నప్పుడు గురువు చెప్పే 'నువ్వు చేయగలవు' అన్న మాటే ధైర్యాన్నిస్తుంది. క్రీడాకారుడు ఓటమి తర్వాత నిరుత్సాహానికి లోనైనప్పుడు స్నేహితుడు చెప్పే తర్వాతి సారి నీ విజయం ఖాయం" అన్న మాటే అతనిని తిరిగి లేస్తుంది. ఈ మాటల్లో దాగి ఉన్న ప్రేరణతోనే మనిషి అసాధ్యాన్ని సాధ్యం చేస్తాడు. సమాజంలో ప్రోత్సాహం ఒక బంధాన్ని పెంచుతుంది. మనం ఇతరులను అభినందించినప్పుడు, ప్రోత్సహించినప్పుడు వారితో ఉన్న బంధం మరింత దృఢమవుతుంది. ఉద్యోగ స్థలంలో సహోద్యోగికి ఒక ప్రశంస, కుటుంబంలో బిడ్డకు ఒక అభినందన, స్నేహితునికి ఒక ధైర్య వాక్యం – ఇవన్నీ కలిసి ఒక సానుకూల వాతావరణాన్ని సృష్టిస్తాయి. పరిశో



ధనల ప్రకారం ఉద్యోగ ప్రదేశాల్లో ప్రోత్సాహక వాతావరణం ఉంటే ఉత్పాదకత 30 శాతం పెరుగుతుందని, విద్యార్థులు 40 శాతం ఎక్కువగా ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్తారని నిర్ధారించబడింది. ఇది గణాంకాల రూపంలో ప్రోత్సాహం శక్తిని స్పష్టంగా చూపిస్తుంది. ఈ రోజు పాటించాల్సిన విధానం చాలా సులభం. కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలి, సహోద్యోగులకు ధైర్యం చెప్పాలి, వెనుకబడిన వారికి సానుకూల మద్దతు అందించాలి. ఒక చిన్న సహాయం కూడా ఒక పెద్ద ప్రోత్సాహమవుతుంది. ఉదాహరణకు, చదువులో ఇబ్బంది పడుతున్న విద్యార్థికి సహాయం చేయడం, బిజీగా ఉన్న స్నేహితుని పనిలో తోడ్పడడం, ఒక వృద్ధునికి ధైర్యం చెప్పడం వంటి చిన్న చర్యలు గొప్ప ఫలితాలు ఇస్తాయి. మన భారతీయ సంస్కృతిలో ప్రోత్సాహం ప్రత్యేక స్థానం కలిగి ఉంది. వేదాల్లో మంచి మాట 'వంద యజ్ఞాల కంటే శ్రేష్ఠం' అని చెప్పబడింది. కవి గురజాడ అప్పారావు 'దేశమంటే మట్టి కాదు, మనుషుల సమూహం' అన్నప్పుడు కూడా పరస్పర ప్రోత్సాహమే ఒక సమాజాన్ని నిర్మిస్తుందని సూచించారు. తాళ్ళపాక అన్నమయ్య, త్యాగరాజు కీర్తనల్లోనూ భక్తిని ప్రేరేపించే ఉత్సాహ వాక్యాలే ప్రధానంగా కనిపిస్తాయి. ప్రోత్సాహం ఇవ్వడం మనకర్తవ్యం మాత్రమే కాదు, మన సంస్కృతి కూడా. ఈ రోజు మనకు గుర్తుచేస్తున్నది – ప్రోత్సాహం ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఒక సమాజాన్నీ మార్చగలదు. ఒక చిన్న వాక్యం, ఒక ఆశాజనకమైన దృష్టి, ఒక మధురమైన అభినందన – ఇవన్నీ కలిసి నిస్సహాయుడిని స్ఫూర్తివంతుడిగా మార్చగలవు. జాతీయ ప్రోత్సాహక దినోత్సవాన్ని కేవలం ఒక రోజుకు పరిమితం చేయకుండా ప్రతీ రోజూ మనం ఆచరించాలి. మన కుటుంబం, మన స్నేహితులు, మన సహచరులు మాత్రమే కాదు, మన పరిచయం లేని వ్యక్తికైనా ఒక చిరునవ్వు, ఒక సానుకూల మాట ఇవ్వగలిగితే అదే నిజమైన ప్రోత్సాహం అవుతుంది. ప్రోత్సాహం ఇస్తే ప్రేరణ కలుగుతుంది, ప్రేరణతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, ఆత్మవిశ్వాసం విజయానికి దారితీస్తుంది. ఈ శాశ్వత సత్యాన్నే ఈ ప్రోత్సాహక దినోత్సవం మనకు గుర్తుచేస్తుంది. ●

# ప్రజావాక్కు



## రాహుల్ జర జాగ్రత్త

మోడీ,అమిత్‌షాలపై అనుచితవాఖ్యలు చేశారని ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఇంకా మరికొన్ని కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొని న్యాయస్థానాల చేత మందలింపులకి గురైన రాహుల్ గాంధీ చైనా, భారత్ భూభాగంలో కొంత ఆక్రమించుకుంటున్నదని వ్యాఖ్యపై ఈ మధ్య సుప్రీం కోర్టుచే మందలింపబడ్డారు. ఒక జాతీయ పార్టీకి చెందిన ఎమ్.పి లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు భవిష్యత్ ప్రధానిగా ప్రచారం పొందుతున్న రాహుల్ గాంధీ సంయమనం లేకుండా ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతున్నారు. తరచు అగ్రహావేశాలను ప్రదర్శిస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థులను తీవ్ర పదజాలంతో దూషిస్తున్నారు. సరిహద్దుల్లో ఏం జరుగుతుందో మన దేశానికి చెందిన సైనికులు ఏంచేస్తున్నారో తెలియకుండా మిడిమిడి జ్ఞానంతో వ్యాఖ్యలు చేస్తూ నవ్వులపాలవుతున్నారు.

- మిథునం, హైదరాబాద్

## కుటుంబ నిర్వహణ ఒక కళ

**కుటుంబ** నిర్వహణ ఒక కళ. అది అందరికీ లేకపోవడం వల్ల కుటుంబ వ్యవస్థ అతలాకుతలం కావడానికి కారణమౌతుంది. సాటి మానవ ప్రవర్తనపై కనీస అవగాహన లేనిదుస్థితివచ్చింది. మొరటుప్రవర్తన, సుఖలాల సత్యం, సుఖాలకు అడ్డుపడే రక్తసంబంధీకులనైనా చంపడానికి వెనుకాడకపోవడం. చివరకు నేను నా భార్య/భర్త అనే సిద్ధాంతం పోయి'నేనే నేను' 'నేను నేనే' పాలసీ వచ్చింది. అంత్య నిష్ఠూరంకంటే ఆది నిష్ఠూరమే మంచిదని పిల్లలకు పెళ్లి కాగానే ఇంట్లో ఉంచుకోవాలంటే భయపడుతూ వేరుపడేయటం ఆచారమైనది.కుటుంబ విలువలు, కట్టుబాట్లు లేకుండా ఎవ్వరిష్టం వారిదయింది.

- డా. దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

## అక్షర జ్ఞానం అవసరం

**దేశంలో** ఆర్థికఅసమానతలు తొలగాలంటేప్రజలకు కనీస అక్షరజ్ఞానం అవసరం. అందుకే పిల్లలకు కనీస అక్షర జ్ఞానం కల్పించాలి. లేదంటే బాలలు బాల కార్మికులుగా మారే అవకాశం ఉంది. అలాగే కనీస విద్యాభ్యాసం వల్ల సమాజంలో స్వతహాగా జీవించగలరు. ప్రభుత్వం కూడా దేశంలోఅక్షరాస్యతా శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రతి వ్యక్తి అక్షర జ్ఞానం సంపాదించాలి.

- డి. చాంద్ బాషా, కర్నూలు

## అనుకున్నట్లుగానే జరిగింది..

**అందరూ** అనుకున్నట్లుగానే ఉపరాష్ట్రపతిగా ఎన్.డి.ఎ. నిలబెట్టిన అభ్యర్థి సి.పి. రాధాకష్ణన్ గారు 152 ఓట్ల మెజారిటీతో తన ప్రత్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డిగారి మీద విజయం సాధించారు. ఈ ఎన్నికలో క్రాస్ ఓటింగ్ జరిగిందనేది నిర్వివాదాంశం. రెడ్డిగారి ఓటమి ఆశ్చర్యం కానే కాదు. తమ అస్థిత్వం నిలబెట్టుకోవడం కోసం ప్రతిపక్షం ఈ పోటీకి సమర్థుడైన వ్యక్తినే బరిలోకి దింపింది. భారతదేశ రెండవ ఉపరాష్ట్రపతిగా ఘనత వహించినడా.సర్వేపల్లి రాధాకృష్ణన్(తరువాత ఆయన రాష్ట్రపతి అయ్యారు) మాదిరిగా పెద్దల సభలో హుందాగా సభా గౌరవాన్ని పాటిస్తారని ఆశిద్దాం. ఈ విషయంలో బి.జె.పి. నాయకుడు అయిన వెంకయ్యనాయుడు గారు ఉపరాష్ట్రపతిగా ఆ పదవికి ఎంతో వెన్నె తీసుకువచ్చారు. ఇప్పుడు ఎన్నికయిన రాధాకృష్ణన్ గారు ఆ తరహాలో వ్యవహరించగలరని ఆశిద్దాం.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## మహిళలను భాగస్వాములను చేయాలి

**ఉపాధిలో** ఎక్కువ మంది అంటే దాదాపు సగం మంది కూలీలు మహిళలు ఉండడం గొప్ప సందర్భం తమిళనాడు, కేరళ, పంజాబ్, తెలంగాణలో ఉపాధి హామీ కూలీలు సగం మంది ఉండడం గొప్ప విషయం. ఉదాహరణకు చిన్న లేదా కొత్త గ్రామ పంచాయితీలలో దాదాపు గత నాలుగు అయిదు ఏండ్లుగా దాదాపు 50 నుండి 60 శాతం మధ్యలో మహిళా కూలీలు ఉంటున్నారు. ఆయితే ఉపాధి హామీకి నిధుల కేటాయింపు తగ్గడం అంటే మహిళల ఆర్థిక స్థిరత్వం దెబ్బతీసినట్లు. ఇక పోతే ఉపాధి హామీకి మహిళ సంఘాలకు ఒక సమన్వయం ఫామ్ చేయడం గొప్ప విషయం. ప్రభుత్వం ప్రవేశపెట్టే వన మహోత్సవం కార్యక్రమంద్వారా చెట్లకు రక్షకులుగా మహిళలను భాగాస్వాములను చేయొచ్చు.

- భారత అవినాష్, జనగామ

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

**రైతులు** తమపశువులకు సోకేసీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి. వర్షాకాలంలో పశువులకు లంపి స్కిన్ మిగతా వ్యాధులు మేకలు గొర్రెలకు కూడా రోగాలు వస్తాయి. ముద్దపు చర్మవ్యాధి సోకితే పాడిరైతుకు ఆర్థికంగా తీవ్రనష్టం వాటిల్లుతుంది. పాల దిగుబడి గణనీయంగా తగ్గి రైతుకు ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగులుతుంది. పశు సంవర్ధక శాఖ గ్రామాలవారీగా పశువులకు ముందస్తు టీకాలు వేయాలి.

-కె. సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

# మరపురాని మన 'కీర్తిచక్ర' ధారి



బండారు రామ్మోహన రావు

ఇంట్లో ఈగల మోత బయట పల్లకి మోత అన్నట్లు మన తరం వీరుడు మనరాజమహేంద్రవరానికి చెందిన తెలుగువాడు పందిళ్ళపల్లి శ్రీనివాస్‌గురించి మన తెలుగు రాష్ట్రాలలో ఎవరిని అడిగినా చాలామంది ప్రజలకు తెలియదు.కానీ అడవి దొంగ వీరప్పన్ గురించి అడగగానే టక్కునఆయన గురించి చెప్పేస్తారు. కానీ వీరప్పన్ నే గడగడలాడించిన పందిళ్ళపల్లి శ్రీనివాస్ గురించి కర్ణాటకలోని సత్యమంగళం అడవుల్లో మనుషులనే కాదు చెట్లు, పుట్టలు,రాళ్లు, రప్పలు,నదులు, కాలువలు పక్షులు, పశువులు ముఖ్యంగా ఏనుగులతో పాటు వేటిని అడిగినా మమ్మల్ని కాపాడిన దేవుడు పందిళ్ళపల్లి శ్రీనివాస్ అని సగర్వంగా చెబుతాయి. అడవి దొంగ వీరప్పన్‌ను ముప్పుతిప్పలు పెట్టి సంకెళ్లతో బంధించిన ధీరోదాత్తుడు కీర్తి చక్ర పందిళ్ళపల్లి శ్రీనివాస్. ఆ తర్వాత వీరప్పన్ పారిపోవడం మళ్లీ ఆయనను పట్టుకునే పోరాటంలో వీరప్పన్ మోసపూరిత లొంగుబాటు ప్రతిపాదనను నమ్మిఆయుధాలు లేకుండా ఆయన వద్దకు వెళ్లిన పందిళ్ళపల్లి శ్రీనివాస్ చివరికి వీరమరణం పొందారు. రాముడు రావణుని చంపెను అని హీరోను పొగిడే కాలం నుండి ఈ రోజుల్లో విలనీ హీరోయిజం పెరుగుతున్న ఈ రోజుల్లో వీరప్పన్‌చే చంపబడ్డ శ్రీనివాస్ అని రాస్తున్నాము. అదే పెద్ద విషాదం. వీరమరణం పొందిన హీరో పందిళ్ళపల్లి శ్రీనివాస్ కంటే వెనకనుంచి దాడి చేసి కిరాతకంగా శ్రీనివాస్‌ని చంపిన విలన్ అడవి దొంగ వీరప్పన్ అంటే అందరికీ తెలుసు. మన తెలుగువాడైన శ్రీనివాస్ తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలోని కామరాజుపేటలో 1954 సెప్టెంబర్ 12న పందిళ్ళపల్లి అనంతరావు, జయలక్ష్మి దంపతులకు జన్మించారు. రాజమహేంద్రవరం ఫిషర్స్ కాలనీ పాఠశాలలో ప్రాథమిక విద్య పూర్తి చేశారు. 1975 నుంచి 1977 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ చదివి బంగారు పథకాన్ని పొందారు. 1978లో యుపిఎస్సి పరీక్షలు రాసి ఉత్తీర్ణుడై 1979లో ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్‌కు ఎంపికయ్యారు. 1981 నాటికి శిక్షణ పూర్తి చేసుకున్నాడు. 1981లో ఇండియన్ ఫారెస్ట్ సర్వీసులో కర్ణాటక క్యాడర్ అధికారిగా ఉద్యోగ జీవితం ప్రారంభించాడు. కర్ణాటకలోని చామరాజనగర్‌లో అసిస్టెంట్ కన్జర్వేటివ్ ఫారెస్ట్‌గా తొలి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించాడు. అదే ఏడాది చిక్ మగులూరు కేంద్రంగా అడవిలోని కలపతో పాటు ఏనుగు దంతాల స్మగ్లింగ్ నిరోధక బాధ్యతలతో డిప్యూటీ కన్జర్వేటివ్ ఫారెస్ట్‌గా పదోన్నతి పొందాడు. అదనపు బాధ్యత అయిన అక్రమరవాణా నిరోధాన్ని శ్రీనివాస్ చాలాశ్రద్ధతో నిర్వ హించాడు. ఆ క్రమంలో అదే అడవుల్లో ఏనుగులను చంపి ఏనుగు దంతాలను అక్రమ రవాణా చేస్తున్నవీరప్పన్‌ను ఎదుర్కొన్నాడు. నిజాయితీగల ఒక పోలీసు అధికారిగా ఫారెస్ట్ హెడ్ క్వార్టర్ చామరాజనగర్‌లో ఉండకుండా అడవి దొంగ వీరప్పన్ స్వగ్రామమైన గోపీనాథం గ్రామంలోనే ఒక చిన్న పెంకుటింటిలో సాదాసీదాగా జీవించారు. అక్కడి ప్రజలతో మమేకమై పోలీస్ డ్రెస్ కంటే మామూలు దుస్తులతో ఆహార్యంతో తిరుగుతూ ఆ గ్రామ ప్రజలతో మమేకమైపోయారు. గోపీనాథం గ్రామంతోపాటు చుట్టు పక్కల అటవీ గ్రామాల్లోని ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. అప్పటికే ఎంతో మంది ఫారెస్ట్ అధికారులను కిరాతకంగా చంపి బహిరంగంగా శరీరం నుండి వారి తలలను నరికి వేరుచేసి



నేడు పి. శ్రీనివాస్ జయంతి

గోపీనాథం గ్రామంలో ప్రదర్శించి గ్రామస్తులను భయభ్రాంతులను చేసిన వీరప్పన్ ను 1985లో సజీవంగా బంధించి మైసూరు జిల్లా బూడిద పాడు అటవీ శాఖ అతిథి గృహంలో బంధించాడు. అయితే వీరప్పన్ చాకచక్యంగా నిర్బంధం నుంచి తప్పించుకొని పారి పోయాడు. అప్పటికే అవినీతిపరులైన చాలామంది ఫారెస్ట్ అధికారులు వీరప్పన్‌కి తమ వ్యూహాలు ముందస్తుగానే వెల్లడిస్తూ తమపై అధికారుల ఆనుపానులు అందిస్తూ వారి ద్వారా అవినీతి సొమ్మును ఆర్జించేవారు. ఇప్పుడు శ్రీనివాస్ వీరప్పన్‌తో పాటు తనతో పని చేస్తూ ఉన్న చుట్టుపక్కల ఉండే ఫారెస్ట్ అవినీతి అధికారులుతో కూడా పోరాటం చేయాల్సి వచ్చింది. ఎంతైనా ఇంటి దొంగ ప్రాణహాని కదా చివరికి అదే జరిగింది. వీరప్పన్ తప్పించుకోవడంతో ఆ నేరం పందిళ్ళపల్లి శ్రీనివాస్ పై పడింది. అప్పటికే కలప దొంగతనంలో ఏనుగు దంతాల అక్రమ రవాణాలో ఇటు అధికారులు అటు రాజకీయ నాయకులు కలిసి పనిచేయడం వల్ల వీరప్పన్ ఆట కట్టించడానికి వచ్చిన పందిళ్ళపల్లి శ్రీనివాస్‌పై కక్ష పెంచుకొని శ్రీనివాస్‌ను అక్కడి నుండి ట్రైనింగ్ పేరు మీద విదేశాలకు పంపించారు. 1985లో నిర్బంధం నుంచి తప్పించుకున్న వీరప్పన్ తన అక్రమ రవాణా కార్యకలాపాలు మరింత జాగ్రత్తగా సాగించాడు. శ్రీనివాస్ తన ఉద్యోగ బాధ్యతలు కొనసాగిస్తూ 1989లో అమెరికాకు పరిశోధన కోసం పర్యటించాడు. అడవుల్లో కార్చిచ్చులు వస్తే ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలి అనే అంశంతో పాటు కాలిపోతున్న అడవులను పరిరక్షించే చర్యలు వంటి అంశాలపై పరిశోధించి నేర్చుకోవడానికి శ్రీనివాస్ అమెరికా పర్యటన చేశాడు. శ్రీనివాస్ నేతృత్వంలోని అప్పటిదాకా పనిచేసిన బృందం శ్రీనివాస్ అధికారికంగా అమెరికా పర్యటనకు వెళ్లడం వల్ల నిర్వీర్యమైంది. అవినీతి అధికారులు వీరప్పన్‌తో కుమ్మక్కై మరొక వంద మంది ఫారెస్ట్ అధికారుల వీరప్పన్ అనుచరుల దాడులవల్ల ప్రాణాలు కోల్పోయారు. వీరప్పన్ ఆగడాలకు అంతులేకపోవడంతో కర్ణాటక అటవీశాఖ అభ్యర్థనమేరకు పందిళ్ళ పల్లి శ్రీనివాస్ 1990లో భారతదేశానికి హుటాహుటిన తిరిగి వచ్చాడు. అతను అమెరికా నుంచి భారతదేశానికి తిరిగి వస్తూనే సొంతూరైన రాజమండ్రికికూడా వెళ్లకుండా నేరుగా కర్ణాటకలోని సత్యమంగళం అడవుల్లో ఉన్న గోపీనాథం గ్రామానికి వెళ్లి అడవి బాధ్యతలుస్వీకరించాడు. వీరప్పన్‌కి ఆయువు పట్టు ప్రజల్లో పలుకుబడి సహా పలు అంశాలపై శ్రీనివాస్ వ్యూహాత్మకంగా దెబ్బ కొట్టడంతో వీరప్పన్‌కి ఎటు పాలు పోలేదు. వీరప్పన్‌కు నమ్మకమైన అనుచరుడు అర్జున్‌ను కూడా శ్రీనివాస్ మార్చారు. అదే అర్జున్‌తో శ్రీనివాస్ ఒంటరిగా వస్తే లొంగిపోతానని వీరప్పన్ శ్రీనివాస్‌కి కబురుపంపాడు. శ్రీనివాస్ 1991 నవంబర్ 10వ తేదీ తెల్లవారుజామున గోపీనాథం సమీపంలోని నెమళ్లకొండ వద్దకు శ్రీనివాస్ వెళ్ళాడు. శ్రీనివాసును చూడగానే వీరప్పన్ ఇచ్చిన సూచనలు అందుకొని అతని అనుచరుడు పలాండి శ్రీనివాసుని తుపాకీతో వెనక నుండి దొంగదెబ్బతో కాల్చిచంపాడు. అతని వెన్నంటి వచ్చిన మరో ముగ్గురు అటవీశాఖ ఉద్యోగులను కూడా దారుణంగా చంపేశారు. శ్రీనివాస్ తలను మొండెం నుంచి వేరుచేసి వీరప్పన్ అడవుల్లోకి తీసుకెళ్లారు. శ్రీనివాస్ హత్యతో వీరప్పన్ మరింత పెట్రేగి పోయి మరిన్ని హత్యలు కిడ్నాప్ లు చేయడం మొదలుపెట్టారు. దీంతో కర్ణాటక తమిళనాడు ఉమ్మడి గా 1991లో 'ఆపరేషన్ కుకూన్' అనే పేరు మీద ఒక ప్రణాళిక రచించింది. సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్ నాయకత్వంలో టాస్క్ ఫోర్స్ ఆపరేషన్ ప్రారంభించిన 14 ఏళ్ల తర్వాత 2004 అక్టోబర్ 18న వీరప్పన్‌తో పాటు అతని అనుచరులను మట్టుపెట్టారు. అంతటితో ఆ కథ ముగిసింది. ●

మన వి — ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భారత్ మారిషస్ మధ్య దృఢమైన ద్వైపాక్షిక బంధం



## ప్రధానిమోడీకి మారిషస్ అత్యున్నత పురస్కారం

**వారణాసి, సెప్టెంబరు 11:** భారత్, మారిషస్ రెండు దేశాలే కానీ వాటి ధృక్పథాలు ఒకటేనని ప్రధాని నరేంద్ర మోడీఅన్నారు. ఇరు దేశాలు కేవలం భాగస్వామ్యులు మాత్రమే కాదని ఒక కుటుంబమని పేర్కొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాంతో భేటీ అయిన ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సమావేశంలో పలు కీలక రంగాల్లో ఇరుదేశాల మధ్య ఒప్పందాలు జరిగాయి. భేటీ తర్వాత మాట్లాడిన ప్రధాని మోడీ, మారిషస్ ప్రత్యేక ఆర్థిక మండలి భద్రత, సముద్ర సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. స్థానిక కరెన్సీలో వాణిజ్యం చేసేందుకు ఇరుదేశాలు నిర్ణయించాయని చెప్పారు. స్వేచ్ఛాయుత, బహిరంగ, సురక్షితమైన, స్థిరమైన, సంపన్నమైన హిందూ మహాసముద్రం భారత్, మారిషస్ రెండింటికీ ఉమ్మడి ప్రాధాన్యమని మోడీపేర్కొన్నారు. భారత్ ఎల్లప్పుడూ హిందూ మహా సముద్ర ప్రాంతంలో మొదటి ప్రతిస్పందన దారుగా నిలుస్తుందనిచెప్పారు. చాగోస్ ఒప్పందం ముగిసినందుకు మారిషస్ ప్రజలను ప్రధాని మోడీ అభినందించారు. అది సార్వభౌమాధికారానికి చారిత్రక విజయంగా అభివర్ణించారు. భారత్ ఎల్లప్పుడూ వలసరాజ్యాల నిర్మూలనకు, మారిషస్ సార్వభౌమత్వాన్ని పూర్తిగా గుర్తించడానికి మద్దతు ఇచ్చిందని తెలిపారు. అత్యున్నత పురస్కారం అందుకున్న మోడీ రామ్‌గులాం ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్నారు.

సెప్టెంబరు 9వ తేదీన విచ్చేసిన ఆయన, 16 వరకు మన దేశంలో ఉండనున్నారు. తన పదవీ కాలంలో భారత్‌కు ఆయనరావడం ఇదే తొలి సారి. త్వరలో ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయోధ్య, తిరుపతిని సందర్శించనున్నారు. అయితే మోడీ, మార్చిలో మారిషస్‌ను సందర్శించారు. ఆ సమయంలో మారిషస్ అత్యున్నత పురస్కారం అందుకున్నారు. తమ దేశ అత్యున్నత పురస్కారం ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్‌ను మోడీకి రామ్‌గులాం ప్రకటించారు. ఆ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోడీ ఘనత సాధించారు. అయితేమరిషస్‌లో ఎక్కువ మంది భారత సంతతి వ్యక్తులే ఉంటారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తారు. ఆ దేశానికి కష్టమొస్తే మొదట స్పందించేది మన దేశమే. పలు విపత్తుల్లో ఆపన్నహస్తం అందించింది. కొవిడ్ సమయంలో ఆ దేశానికి 13 టన్నుల ఔషధాలు, 10 టన్నుల ఆయుర్వేద మందులు పంపిణీ చేసింది. ఇండియన్ ర్యాపిడ్ రెస్పాన్స్ మెడికల్ టీమ్‌ను అక్కడికి పంపించింది. అంతేకాదు, లక్షల వ్యాక్సిన్లను ఉచితంగా పంపించింది. మారిషస్ కూడా భారత్‌కు 200 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్స్‌ను విరాళంగా ఇచ్చింది. 2016లో మారిషస్‌కు భారత్ స్పెషల్ ఎకనామిక్ ప్యాకేజ్ ప్రకటించింది. అక్కడ మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రాజెక్ట్, సుప్రీంకోర్టు భవనం, ఇఎన్‌టి ఆస్పత్రి, సోషల్ హౌసింగ్ ప్రాజెక్ట్, విద్యార్థుల కోసం డిజిటల్ టేబుల్స్ కోసం రూ. 3వేల కోట్లు ప్రకటించింది. పలు ప్రాజెక్టుల కోసం మరో రూ.4వేల కోట్లు అప్పు రూపంలో ఇచ్చేందుకు ముందుకొచ్చింది. ఇవేకాకుండా ఉపాధ్యాయ్ ట్రెనింగ్ సెంటర్, జవహర్‌లాల్ నెహ్రూ ఆస్పత్రి, సుబ్రమణ్య భారతి కంటి ఆస్పత్రి, నేషనల్ లైబ్రరీ, పోలీస్ అకాడమీ, రాజీవ్ గాంధీ సైన్స్ సెంటర్, స్వామి వివేకానంద ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్ ప్రాజెక్టులకు భారత్ ఆర్థిక సాయం చేస్తోంది.



## పారిపోతున్న ఖైదీలపై సైనికుల కాల్పులు
### నేపాల్‌లో మళ్లీ ఉద్రిక్తతలు

**కఠ్మాండూ, సెప్టెంబరు 11:** నేపాల్ జెన్-జెడ్ ఉద్యమకారులు చేపట్టిన ఆందోళనలను ఆసరాగా తీసుకొని జైళ్ల నుంచి ఖైదీలు పరారవుతున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రామెచాప్ జైలు నుంచి పారిపోతున్న కొందరు ఖైదీలపై ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయి. దీంతో దేశంలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గురువారం జైలు గేటు తాళాలను విరగ్గొట్టి ఖైదీలు పారిపోయేందుకు ప్రయత్నించారని చీఫ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శ్యామ్‌కృష్ణ థామా పేర్కొన్నారు. వారిని అడ్డగించేందుకు ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయన్నారు. ఈకాల్పుల్లో డజను మందికిపైగా ఖైదీలు గాయపడ్డారని వెల్లడించారు. అయితే, కాఠ్మాండూ, ఫోఖరా, లలిత్‌పుర్‌లోని జైళ్ల నుంచి ఇప్పటికే వందలాది మంది ఖైదీలు తప్పించుకున్నట్లు స్థానిక మీడియాపేర్కొంది. మొత్తం 7,000 మంది ఖైదీలు తప్పించుకున్నట్లు తెలుస్తోంది. ఇక, జైలు నుంచి పారిపోయి వస్తున్న నేపాలీ ఖైదీలను భారత సాయుధ పోలీసు దళం పట్టుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని సిద్ధార్థనగర్ సమీపంలోని 22 మంది నేపాలీ ఖైదీలను అడ్డుకున్నట్లు ఎస్‌ఎస్‌బి అధికారులుతెలిపారు. నేపాల్‌లో ఆందోళనల నేపథ్యంలో సరిహద్దుల్లో ఎస్‌ఎస్‌బినే భద్రతను పర్యవేక్షిస్తుంది. దేశంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని కాఠ్మాండూ మేయర్ బాలెన్ షా విజ్ఞప్తి చేశారు. గురువారం నిరసనకారులను ఉద్దేశిస్తూ ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'దయచేసి ఓపికపట్టండి. దేశంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటవుతుంది. ఆ తర్వాత కొత్తగా ఎన్నికలు కూడా జరుగుతాయి' అని రాసుకొచ్చారు. సామాజిక మాధ్యమాలపై నిషేధంతో ప్రారంభమైన జెన్-జడ్ ఉద్యమం.. అవినీతి వ్యతిరేక ఉద్యమంగా మారి హింసాత్మక ఘటనలకు దారితీసింది. కాఠ్మాండూతో సహా పలు నగరాల్లో పెద్ద ఎత్తున ఘర్షణలు జరగడంతో ఆర్మీ కర్ఫ్యూ విధించింది. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 25 మంది ప్రాణాలు కోల్పోగా.. 600 మందికిపైగా గాయపడ్డారు.



## మహారాష్ట్ర గవర్నర్‌గా వైదొలిగిన రాధాకృష్ణన్

**ముంబయి, సెప్టెంబరు 11:** మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి సిపి రాధాకృష్ణన్ వైదొలిగారు. ఇటీవలే జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఆయన గెలుపొందిన విషయం తెలిసిందే. రేపు ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో మహా గవర్నర్ పదవి నుంచి వైదొలిగారు. గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవ వ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ అధికారికంగా ప్రకటించింది. భారత 15వ ఉప రాష్ట్రపతిగా ఎన్డీఎఅభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. ఈ నేపథ్యల శుక్రవారం రాష్ట్ర పతి భవన్‌లో రాధాకృష్ణన్ చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.

## అదంతా నాపై జరుగుతున్న పెయిడ్ క్యాంపెయిన్!
### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపడం (ఇ20)పై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తీవ్రంగా స్పందించారు. అదంతా తనను రాజకీయంగా లక్ష్యంగా చేసుకుని, డబ్బులిచ్చి నడిపిస్తున్న ప్రచారం అని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. సొసైటీ ఆఫ్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ వార్షిక సదస్సులో పాల్గొన్న ఆయన, ఇథనాల్ మిశ్రమంపై వస్తున్న ఆందోళనలపై అడిగిన ప్రశ్నలకు ఈ విధంగా బదులిచ్చారు. మీ ఆటోమొబైల్ పరిశ్రమ ఎలా పనిచేస్తుందో, రాజకీయాలు కూడా అలాగే ఉంటాయి. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి డబ్బులు ముట్టాయి. అది రాజకీయంగా నన్ను దెబ్బతీయడానికే. అందులో ఎలాంటి నిజం లేదు. ప్రతి విషయం స్పష్టంగా ఉందని గడ్కరీ అన్నారు. ఇథనాల్ మిశ్రమం అనేది విదేశీ ఇంధన దిగుమతులకు ప్రత్యామ్నాయమని, ఖర్చు తక్కువని, కాలుష్య రహితమని, పూర్తిగా స్వదేశీ అని ఆయన పునరుద్ఘాటించారు. భారత్ ఏటా శిలా ఇంధనాల దిగుమతి కోసం భారీ మొత్తంలో ఖర్చు చేస్తోందని గడ్కరీ గుర్తుచేశారు. ఆ దిగుమతులను తగ్గించి, ఆ డబ్బును దేశ ఆర్థిక వ్యవస్థలో భాగం చేయడం మంచిది కాదా అని ఆయన ప్రశ్నించారు. మనం మొక్కజొన్న నుంచి ఇథనాల్‌ను ఉత్పత్తి చేస్తున్నాం.

ఈ విధానం వల్ల రైతులకు రూ. 45,000 కోట్లు లాభం చేకూరిందని ఆయన వివరించారు. కాలుష్యం కోణంలోనూ ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత కాలుష్య స్థాయిలు ఇలాగే కొనసాగితే ఢిల్లీ వాసుల ఆయుష్షు పదేళ్లు తగ్గిపోతుందని ఓ నివేదిక చెబుతోంది. ప్రపంచమంతా కాలుష్యాన్ని తగ్గించాలని అంగీకరిస్తోందని తెలిపారు. ఇ20 పెట్రోల్ వల్ల వాహనాల మైలేజీ తగ్గుతోందని, ఇంజిన్ భాగాల జీవితకాలం తగ్గిపోతోందని కొందరు వాహనదారులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ వాదనలు అవాస్తవమని ప్రభుత్వం కొట్టిపారేసింది. వాహన మైలేజీ అనేది కేవలం ఇంధనంపైనే కాకుండా, నడిపే విధానం, టైర్లలో గాలి, ఏసి వాడకం, సరైన నిర్వహణ వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేసింది. పైగా, ఇ20 పెట్రోల్ వల్ల మెరుగైన యాక్సిలరేషన్, రైడ్ క్వాలిటీతో పాటు కర్బన ఉద్గారాలు గణనీయంగా తగ్గుతాయని ప్రభుత్వం వాదిస్తోంది. ఈ విధానాన్ని వెనక్కి తీసుకుంటే కాలుష్య నియంత్రణలో సాధించిన ప్రగతిని కోల్పోవాల్సి వస్తుందని పేర్కొంది.



## అమెరికాలో ఉధృతంగా 'కిస్సింగ్ బగ్'!
### మూడు లక్షలమందికి ఈబగ్‌తో వచ్చిన చాగస్ వ్యాధి

**వాషింగ్టన్, సెప్టెంబరు 11:** అమెరికాలోని 32 రాష్ట్రాల్లో ఇపుడు కిస్సింగ్ బగ్ అంటే రక్తంపీల్చే పరాన్నజీవిద్వారా చాగా వైరస్ వ్యాపిస్తోంది. దేశంలోని వ్యాధినియంత్రణ, నివారణ సంస్థ సిడిసి ప్రజలకు తీవ్రస్థాయి ఆరోగ్య హెచ్చరికలు జారీచేసింది. కేవలం లాటిన్ అమెరికా సమస్యగానే ఉన్న ఈవ్యాధి ఇపుడు 32 రాష్ట్రాల్లో వేలాదిమందిలో ఉందని సిడిసి హెచ్చరించింది. ట్రైయాటోమైన్ బగ్స్ లేదా కిస్సింగ్ బగ్స్ అని పిలిచే కొన్ని రక్తాన్ని పీల్చే కీటకాలనుంచి వ్యాపిస్తున్న ట్రిపనోసోమా క్రూజీ అనే పరాన్నజీవివల్ల చాగస్‌వ్యాధి సోకుతున్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ ప్రాణాంతక కీటకాలు ప్రజలు నిద్రిస్తున్న సమయంలో నోరు, కళ్ల చుట్టూ కొరుకుతుందని అందుకే వాటికి ఆపేరు వచ్చిందని చెపుతున్నారు. ఈసంస్థ అధ్యయనం ప్రకారం అమెరికాలో మూడు లక్షలకంటే ఎక్కువమంది ఇప్పటికే చాగస్ వ్యాధిబారిన పడి ఉండవచ్చని అంచనా వేసింది. కానీ 2 శాతం కంటే తక్కువమందికి సోకిన చాగస్ కిస్సింగ్ బగ్‌నుంచే వచ్చిందని తేల్చింది. అయితే ఈ చాగస్‌వ్యాధి సంవత్సరాలపాటు దాగి ఉంటుందని, నష్టంజరిగేవరకూ కూడా కొన్ని కేసుల్లో వ్యాధి లక్షణాలు కనిపించవని చెపుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలప్రకారం ప్రతిఏటా సుమారు పది వేలమంది ఈచాగస్ వ్యాధితో మరణిస్తున్నారు.

## ట్రంప్ విధేయుడు చార్లీ కిర్క్‌ను కాల్చిహత్యచేసిన దుండగుడు



**వాషింగ్టన్,సెప్టెంబరు 11:** అమెరికాలోని యూటా రాష్ట్రంలో ఓ స్నైపర్ కోసం పోలీసులు, ఫెడరల్ ఏజెంట్లు ముమ్మరంగా గాలిస్తున్నారు. ప్రముఖ కన్జర్వేటివ్ యాక్టివిస్ట్, దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సన్నిహితుడు చార్లీ కిర్క్‌ను అత్యంత పకడ్బందీగా, ఓ భవనం పైకప్పునుంచి ఓ స్నైపర్ సింగిల్ బుల్లెట్‌తో చంపిన ఘటన తీవ్ర కలకలం రేపింది. హంతకుడిని పట్టుకునేందుకు అధికారులు పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టారు. యూటా వ్యాలీ యూనివర్సిటీలో జరిగిన 'ది అమెరికన్ కమ్‌బ్యాక్' అనే కార్యక్రమంలో ఈ దారుణం చోటుచేసుకుంది. సుమారు 3000 మంది పాల్గొన్న ఈ సభలో చార్లీ కిర్క్ ప్రసంగిస్తూ, తుపాకీ హింసపై అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తున్నారు. ఓ వ్యక్తి ట్రాన్స్‌జెండర్ మాస్ షూటర్ల గురించి అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తుండగా, ఒక్కసారిగా ఆయన గొంతు లోంచి రక్తంచిమ్మింది. ఏం జరిగిందో తెలుసుకునేలోపే ఆయన వేదికపైనే కుప్పకూలిపోయారు. వెంటనే ఆసుపత్రికి తరలించినా ఫలితం లేక పోయింది. ఈ ఘటనలో కిర్క్ మాత్రమే గాయపడ్డారని, మిగతా వారంతా సురక్షితంగా ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ దాడిని అత్యంత తీవ్రంగా పరిగణించిన పోలీసులు, క్యాంపస్‌లోని ఓ భవనం పైకప్పు నుంచి స్నైపర్ కాల్పులు జరిపిఉంటాడని బలంగా అనుమానిస్తున్నారు. సెక్యూరిటీ కెమెరా ఫుటేజ్‌లో నల్లటి దుస్తులు ధరించిన ఓ వ్యక్తి కనిపించాడని, అతడి కోసమే గాలిస్తున్నామని తెలిపారు. పోలీసులు కిర్క్‌పై కాల్పులు జరిపిన ప్రదేశం, అనుమానితుడు ప్రయాణించిన మార్గాలను యాక్టివ్ క్రైమ్ సీన్స్‌గా గుర్తించి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసు విచారణలో స్థానిక పోలీసులకు ఫెడరల్ ఏజెంట్లు కూడా సహకరిస్తున్నారు. ఈ హత్య నేపథ్యంలో దాదాపు 47,000 మంది విద్యార్థులున్న యూటా వ్యాలీ యూనివర్సిటీలో అధికారులు సెక్యూర్ ఇన్ ప్లేస్ ఆదేశాలు జారీ చేసి, క్యాంపస్‌ను గంటలపాటు మూసివేశారు. ఘటన తర్వాత ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించినప్పటికీ,వారికి ఈహత్యతో సంబంధం లేదని తేలడంతో విడుదల చేశారు. అయితే, పోలీసుల విచారణకు ఆటంకం కలిగించాడనే ఆరోపణలపై ఓ రాజకీయ కార్యకర్తపై కేసు నమోదు చేసినట్లు యూనివర్సిటీ పోలీసులు తెలిపారు. ప్రస్తుతం స్నైపర్‌ను పట్టుకోవడానికి పెద్ద ఎత్తున వేట కొనసాగుతోంది. ఈ హత్య వెనుక ఉన్న ఉద్దేశం ఏంటనేది ఇంకా తెలియరాలేదు. ఈ ఘటన అమెరికాలో రాజకీయ హింస, తుపాకీ సంస్కృతిపై మరోసారి తీవ్ర చర్చకు దారితీసింది.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలో క్రాస్ ఓటింగ్?

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 11:** ఉపరాష్ట్రపతి ఎన్నికల ఫలితాలు విపక్ష ఇండియా కూటమిలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఎన్డీఏ అభ్యర్థికి ఊహించిన దానికంటే 14 ఓట్లు అదనంగా లభించడంతో కూటమి ఐక్యతపై మరోసారి సందేహాలు మొదలయ్యాయి. ఇటీవలజరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, ఇండియా కూటమి తరఫున బరిలో నిలిచిన జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు మాత్రమే లభించాయి. వాస్తవానికి ఎన్డీఏకు ఉన్న సంఖ్యాబలం కంటే 14 ఓట్లు ఎక్కువగా పోలవ్వడంతో విపక్షాల శిబిరంలో క్రాస్ ఓటింగ్ జరిగిందని స్పష్టమైంది. ఈ ఫలితాలు ఇండియా కూటమిలోని పార్టీల మధ్య తీవ్ర అపనమ్మకాన్ని సృష్టించాయి. ఈ పరిణామాలపై ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్పందించారు. క్రాస్ ఓటింగ్ గురించి తాను ప్రత్యేకంగా మాట్లాడబోనని, జరిగిందంతా దేశ ప్రజలు గమనించారని ఆయన వ్యాఖ్యానించారు. పదవుల కోసం పార్టీల్లో చేరాల్సిన అవసరం తనకు లేదని ఆయన స్పష్టం చేశారు. పోలింగ్‌లో కొన్ని ఓట్లు చెల్లుబాటు కాకపోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని ఆయన అన్నారు. మరోవైపు ఈ క్రాస్ ఓటింగ్ వ్యవహారం ఇండియా కూటమిలో అంతర్గత ఆరోపణలకు దారి తీసింది. ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ ఒకరిపై ఒకరు అనుమానాలు వ్యక్తం చేసుకుంటున్నాయి. ఆర్జేడీ, జేఎంఎం, శివసేన (యూబీటీ) పార్టీలకు చెందిన కొందరు ఎంపీలు కూడా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడి ఉండవచ్చని జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.

## గుజరాత్‌లో 307 సింహాలు మృతి

**అహ్మదాబాద్, సెప్టెంబరు 11:** గుజరాత్‌లోని గత రెండేళ్లలో ఏకంగా 307 సింహాలు మృత్యువాత పడ్డాయి. ఆగస్టు 1, 2023 నుంచి జూలై 31, 2025 మధ్య 307 సింహాలు మరణించినట్టు గణాంకాలు వెల్లడయ్యాయి. అయితే వాటిల్లో కేవలం 16 శాతం మాత్రమే వృద్ధాప్యం వంటి సహజకారణాలతో మరణించాయి. మిగతా 70 శాతం సింహాలు అనారోగ్యం, తోటి జంతువులతో పోరాటాల కారణంగా చనిపోయాయి. ఈ మేరకు బుధవారం గుజరాత్ అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం డేటాను ప్రవేశపెట్టింది. చనిపోయిన సింహాల్లో 50 సింహాలు సహజ కారణాల వల్ల, 141 అనారోగ్యంతో, 74 అంతర్గత పోరువల్ల మరణించినట్టు సదరు డేటా వెల్లడించింది.

## అమెరికా చేసిందే మేమూ చేశాం
### ఖతార్‌లో దాడులను సమర్థించుకున్న నెతన్యాహు



**టెల్‌అవీవ్, సెప్టెంబరు 11:** హమాస్ కీలక నేతలే లక్ష్యంగా ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయెల్ దాడులు చేసిన సంగతి తెలిసిందే. దీన్ని పలు దేశాలు ఖండించాయి. అయితే, ఈ దాడులను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సమర్థించుకున్నారు. అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడులను.. అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చారు. గురువారం ఆయన ఓ వీడియోలో మాట్లాడారు. హమాస్‌తో యుద్ధానికి దారితీసిన అక్టోబరు 7 నాటి దాడులను ఆయన ప్రస్తావించారు. వీటిని అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చుతూ.. నాడు యుఎస్ ఎలా స్పందించిందో ప్రస్తుతం తాము అలాగే చేశామన్నారు. '9/11 దాడుల తర్వాత వాటికి కారణమైన ఉగ్రవాదులు ఏ దేశంలో ఉన్నా వెంటాడి హతమారుస్తామని నాడు అమెరికా చెప్పింది. దీనిపై ఐక్యరాజ్య సమితిలో తీర్మానం కూడా చేసింది. ఇప్పుడు మేము అది చేశాం' అని నెతన్యాహు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అఫ్ఘానిస్థాన్‌లో అల్-ఖైదా ఉగ్రవాదులను వెంటాడి, తర్వాత పాకిస్థాన్‌లో ఉన్న కరుడుగట్టిన ఉగ్రవాది, అల్‌ఖైదా నేత ఒసామా బిన్ లాడెన్‌ను అమెరికా బలగాలు చంపేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

తమ చర్యలను ఖండిస్తున్న పలు దేశాలను నెతన్యాహు తప్పుబట్టారు. ఆత్మరక్షణ కోసం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఇందుకు తమను ప్రశంసించాల్సింది పోయి.. తప్పుబడుతున్నారంటూ అసహనం వ్యక్తం చేశారు. మరోవైపు.. ఖతార్‌పై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. హమాస్‌కు ఆ దేశం సురక్షితమైన స్వర్గధామంగా మారిందన్నారు. ఉగ్రవాదులకు నిధులు సమకూరుస్తోందన్నారు. ఖతార్‌సహా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలను ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అలాంటి వారిని బహిష్కరించాలని, లేదంటే చట్టం ముందు నిలబెట్టాలన్నారు. అలా చేయకపోతే.. ఇజ్రాయెల్ చర్యలకు దిగుతుందన్నారు. కాల్పుల విరమణకు సంబంధించి యుఎస్ ప్రతిపాదించిన మేరకు దోహాలో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు భేటీ అయ్యారు. వీరి మధ్య చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో వారెవరూ ప్రాణాలు కోల్పోలేదు. అయితే, ఈ దాడులను ఖతార్‌తీవ్రంగా పరిగణించింది. భారత్‌తో సహా పలుదేశాలు ఈదాడులను ఖండించాయి.

## ఎన్నికల వేళ పాట్నాలో ఆర్జేడి నేత దారుణ హత్య

**పాట్నా, సెప్టెంబరు 11:** బీహార్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికల వేళ కాల్పులు కలకలం రేపుతున్నాయి. రాష్ట్రీయ జనతా దళ్ నేత, వ్యాపారి రాజ్‌కుమార్ రాయ్ (52) పాట్నాలోని రాజేంద్ర నగర్ సమీపంలో దారుణంగా హత్య చేయబడ్డారు. రాజేంద్ర నగర్ టెర్మినల్ సమీపంలోని గల్లీ నెంబర్ 17 వద్ద ఈ దాడి జరిగింది. ఇద్దరు గుర్తు తెలియని దుండగులు రాజ్‌కుమార్ రాయ్‌ను వెంబడించి, ఆరు బుల్లెట్లతో కాల్చి చంపారు. రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈ హత్య జరగడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.రాయ్ దాడి నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, దగ్గరి నుంచి కాల్పులు జరపడంతో కుప్పకూలిపోయారని సాక్షులు చెబుతున్నారు. సమాచారం తెలుసుకున్న తన అనుచరులు వెంటనే అతన్ని సమీప ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యులు ఆయన మృతి చెందినట్లు ధ్రువీకరించారు. పోలీసులు ఘటనా స్థలం నుంచి ఆరు బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. సమీపంలోని సిసిటివి ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. దీంతోపాటు స్థానికులను విచారిస్తున్నారు. ఫోరెన్సిక్ నిపుణులు కూడా ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

## సంక్షిప్తంగా..

### 30 మంది నేపాల్ ఖైదీలను పట్టుకున్న ఎస్ఎస్‌బి



**డెహ్రాడూన్, సెప్టెంబరు 11:** నేపాల్‌లో నెలకొన్న అశాంతిని ఆసరాగా చేసుకుని అక్కడి జైళ్లనుంచి తప్పించుకున్న ఖైదీలు భారత్‌లోకి ప్రవేశించేందుకు చేసిన యత్నాలను సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బి) బలగాలు భగ్నం చేశాయి. దేశంలోకి చొరబడేందుకు ప్రయత్నించిన 30మంది నేపాలీ ఖైదీలను ఉత్తర ప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల సరిహద్దుల్లో అదుపులోకి తీసుకున్నారు. ఈ పరిణామంతో కేంద్ర భద్రతా ఏజెన్సీలు భారత్‌నేపాల్ సరిహద్దులో హై అలర్ట్ ప్రకటించాయి. నేపాల్‌లో జరుగుతున్న హింసాత్మక నిరసనల మధ్య పలువురు ఖైదీలు జైళ్ల నుంచి పారిపోయారు. వీరిలో కొందరు భారత్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. అప్ర మత్తమైన ఎస్ఎస్‌బి జవాన్లు సరిహద్దుల్లో గస్తీని ముమ్మరం చేసి చొరబాట్లను అడ్డుకున్నారు. అరెస్టయిన వారిలో 17 మందిని ఉత్తరప్రదేశ్‌లో, మిగిలిన 13 మందిని బీహార్, పశ్చిమ బెంగాల్ సరిహద్దు ప్రాంతాల్లో పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బుధవారం సాయంత్రం ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.

### ఎబివిపి కార్యక్రమంలో కాంగ్రెస్ మంత్రి!

**బెంగళూరు, సెప్టెంబరు 11:** అనుబంధ విద్యార్థి సంస్థ అయిన ఎబివిపి నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనడం వివాదానికి దారితీసింది. ఇది రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చకు కారణమైంది. తుమకూరు జిల్లా తిప్టూరులో ఎబివిపి స్థానిక శాఖ 'రాణి అబ్బక్క రథయాత్ర', 'పంజిన పరేడ్' అంటే కాగడాల ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించింది. భారతీయ జనతా పార్టీ మద్దతుతో జరిగిన ఈ కార్యక్రమాన్ని హోంమంత్రి పరమేశ్వర స్వయంగా ప్రారంభించారు. సాధారణంగా బిజెపి, దాని సైద్ధాంతిక మాతృక అయిన ఆర్ఎస్ఎస్‌పై, వాటి అనుబంధ సంస్థలపై కాంగ్రెస్ నేతలు తీవ్ర విమర్శలు చేస్తుంటారు. మతతత్వ విభజనను ప్రోత్సహిస్తున్నాయని ఆరోపిస్తుంటారు. అలాంటిది, స్వయంగా హోంమంత్రే ఎబివిపి వేదికపై కనిపించడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. పరమేశ్వర చర్య తన పార్టీ సిద్ధాంతాలకు, ప్రకటించిన విధానాలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని, ఇది ఎబివిపికి పరోక్షంగా మద్దతు తెలపడమేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

### విమానంలో ఎసి పనిచేయక ప్రయాణీకులకు ఇక్కట్లు

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 11:** ఎయిర్ ఇండియా విమానాల్లో తరచూ తలెత్తుతున్న సాంకేతిక సమస్యలు ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. సింగపూర్ వెళ్లాల్సిన విమానంలో ఎసి పనిచేయక పోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. దాదాపు రెండు గంటలపాటు వేచిచూసినా ఆ సమస్య పరిష్కారం కాకపోవడంతో ప్యాసింజర్స్‌ను దించేశారు. 200 మందికిపైగా ప్రయాణికులతో ఎయిర్ ఇండియా చెందిన బోయింగ్ 7879 డ్రీమ్‌లైనర్ ఎయిర్‌క్రాఫ్ట్ బుధవారం రాత్రి 11గంటల సమయంలో సింగపూర్‌కు బయల్దేరాలి. సాంకేతిక సమస్య తలెత్తిందని అనౌన్స్‌మెంట్ చేశారు. రెండు గంటలు గడిచినా మరమ్మత్తులు పూర్తి కాలేదు. కారణం ఏంటనే తెలుపకుండానే ప్రయాణికులను విమానంలో నుంచి కిందకు దించేసి ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ బిల్డింగ్‌కు తరలించారు. అయితే ఈ ఘటనపై టాటాల ఆధ్వర్యంలోని ఎయిరిండియా ఇప్పటిదాకా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. అయితే ఎసి పనిచేయక పోవడం వల్లే సమస్య తలెత్తినట్లు తెలుస్తున్నది.

### పిఎంకెనుంచి కుమారుడిని తొలగించిన సీనియర్ నేత అన్బుమణి

**చెన్నై, సెప్టెంబరు 11:** పత్తలి మక్కల్ కచ్చి(పిఎంకె) వ్యవస్థాపకుడు ఎస్ రామదాస్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి ఆయన కుమారుడు అన్బుమణి రాందాస్‌ను తొలగించినట్లు ప్రకటించారు. అన్ని పోస్టుల నుంచి అన్బుమణిని తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తండ్రి ఆరోపించారు. కుమారుడిని కలుపు మొక్కతో పోల్చారు. కుటుంబంలో చెలరేగిన చిచ్చును చల్లార్చేందుకు అన్బుమణి పలుమార్గాల్లో ప్రయత్నాలు చేశారు. కానీ ఆయన ప్రయత్నాలు ఫలించలేదు. అన్బుమణిపై ఉన్న 16 ఆరోపణలకు సమాధానం ఇవ్వడం విఫలమైనట్లు ఆరోపించారు. తైలపురంలో ఉన్న ఫార్మ్‌హౌజ్‌లో జరిగిన భేటీ తర్వాత సీనియర్ రాందాస్ ఈ ప్రకటన చేశారు. పీఎంకే వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మాత్రమే కాదు, అతన్ని పార్టీ నుంచి పూర్తిగా వెలి వేస్తున్నట్లు సీనియర్ రాందాస్ తెలిపారు. అన్బుమణి అనే కలుపు మొక్కను పార్టీ నుంచి తొలగిస్తున్నట్లు ఆయన చెప్పారు.16 అభియోగాలపై వివరణ ఇవ్వాలని అన్బుమణికి షోకాజు నోటీసులు ఇచ్చమన్నారు. కానీ ఆయన వ్యక్తిగతంగా కానీ, లిఖితపూర్వకంగా కానీ సమాధానం ఇవ్వలేదన్నారు.

# కన్న కొడుకును చంపిన కసాయి తండ్రి

- ఇనుపరాడ్‌తో భార్యపై దాడి.. పరిస్థితి విషమం
- నిందితుడిని అప్పగించాలని రహదారిపై రాస్తారోకో



**దేవనకొండ, సెప్టెంబరు11, ప్రభాతవార్త:** కంటికి రెప్పలా కాపాడాల్సిన ఓ తండ్రి 8 నెలల కన్న కొడుకును నీటి డ్రమ్ములో ముంచి హత్య చేసి తోడుగా ఉండాల్సిన భార్యపై విచక్షణారహితంగా దాడి చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలు జిల్లా మండలకేంద్రమైన దేవనకొండ గ్రామానికి చెందిన చాకలి నరేష్ వెలుకూరు రెవెన్యూ పరిధిలోని సొంత పొలంలో ఉన్న గదిలో అవ్వ, తాతతో గత 10 రోజుల నుంచి భార్య శ్రావణి, కుమారుడు సాగర్‌తో కలిసి ఉన్నాడు. అయితే గురువారం ఉదయం 10 గంటల సమయంలో భార్య శ్రావణిపై ఇనుపరాడ్‌తో విచక్షణారహితంగా దాడి చేయడంతో రక్తపు మడుగులో పడింది. 8 నెలల కుమారుడు సాగర్‌ను నీటి డ్రమ్ములో ముంచి చంపేశాడు. ఈ సంఘటనను చూసిన నిందితుని అవ్వ, తాత పోలీసులకు సమాచారం తెలపడంతో రక్తపు మడుగులో పడిన శ్రావణిని అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న శ్రావణి పుట్టినిల్లు గోనెగండ్ల మండలం కులుమాల గ్రామం నుంచి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో వచ్చి పత్తికొండ-దేవనకొండ రహదారిపై బాబు మృతదేహంతో బైఠాయించారు. దీంతో 2 గంటలసేపు ట్రాఫిక్ స్తంభించింది. నిందితుడు నరేష్, తల్లిదండ్రులను, మేనత్తను అప్పగించాలని డిమాండ్ చేశారు. బాలుడు మృతదేహం వద్ద కుటుంబ సభ్యుల రోధనలు చూపరులను కలిచివేసింది. అయితే గత మూడేళ్ల క్రితం మొదటి భార్యను కూడా నిందితుడు నరేష్ హత్య చేశాడని, తమకు న్యాయం జరగకపోతే పోలీస్‌స్టేషన్ ఎదుటే పెట్రోలు పోసుకుని నిప్పు పెట్టుకుంటామని శ్రావణి కుటుంబ సభ్యులు పోలీసులను హెచ్చరించారు. బాధితా కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని సీఐ వంశీనాథ్ హామీ ఇవ్వడంతో సాగర్ మృతదేహాన్ని పత్తికొడ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించాఉ. నరేష్ భార్య శ్రావణి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.



సీపీఐ జాతీయ నేత సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ,వేదికపై టీడీపీ నేత తొండపు దశరథ్,వైకాంగ్రెస్ నేత బొత్ససత్యనారాయణ,కాంగ్రెస్ నేత కెవి రామచంద్రరావు,సీపీఎం మధు తదితరులు

# సమాజం కోసం శ్రమించే నాయకులను చరిత్ర ఎన్నటికీ మరువదు

-ప్రజల గుండెల్లో ఉదయించే సూరీడుగా భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు సురవరం సుధాకరరెడ్డి

- విజయవాడలో సిపిఐ జాతీయ నేత సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభలో టిడిపి, వైసిపి, కాంగ్రెస్, వామపక్షనేతలు

**విజయవాడ,సెప్టెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఉన్నతమైన ఆలోచనా విధానాలు,నిరంతరం సమాజం కోసం పరితపించే సైద్ధాంతిక విలువలున్న నాయకులను చరిత్ర ఎన్నటికీ మరువదని ఏపీలోని వివిధ అధికార,విపక్షనేతలు వ్యాఖ్యానించారు.కడవరకు ప్రజల కోసం పోరాడిన సురవరం ప్రతాపరెడ్డి తరతరాలకు ఆదర్శనీయులన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేసి, ప్రజల గుండెల్లో ఉదయించే సూరీడుగా భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు సురవరం సుధాకరరెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయా రాజకీయ పార్టీల నేతలు కొనియాడారు. అనారోగ్య కారణంగా ఇటీవల మరణించిన సీపీఐ జాతీయ నేత సురవరం సుధాకర్‌రెడ్డిని స్మరించుకుంటూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సంస్మరణ సభ విజయవాడలోని దాసరిభవన్‌లో గురువారం ఘనంగా జరిగింది. ఈ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజ్యసభ మాజీ సభ్యులు కేవీపీ రామచంద్రరావు, వైసీపీ శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్, సీపీయం మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎం. మధు తదితర నాయకులు సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తొలుత ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన తెలుగు నేలపై...వెలసిన సురవరమా...మరణమైన జననం గల మానవత సురవరమా అనే పాట వింటున్న వీక్షకుల గుండెలు బరువెక్కాయి. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలపై పోరాడే అజాతశత్రువుగా సురవరం సుధాకరరెడ్డి నిలిచిపోయారని స్పష్టం చేశారు. తెలంగాణాలో జన్మించిన ఇరు రాష్ట్రాల ప్రజలతో చెరగని అను బంధాన్ని కలిగి యున్న ఏకైక నాయకుడన్నారు. కొవ్వూరిజం సిద్ధాంతాల ఆశయ సాధన కోసం పనిచేసిన కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన సురవరం విద్యార్థి దశ నుండే ప్రజా ఉద్యమాలలో మరుగుతూ పాల్గొని తన్నదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. పార్టీ కోసం పని చేస్తున్న నాయకులు మరింత ఉన్నతంగా ఎదగాలని ఆ దిశగా కృషి చేసేవారని తెలిపారు. నిబద్ధతతో, వ్యక్తిత్వంతో రాజకీయాలు చేయడంతో పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలకు చెందిన నాయకులు, చివరికి బీజేపీకి చెందిన నాయకులు కూడా హైదరాబాద్‌లో జరిగిన సంస్మరణ సభలో పాల్గొని ఆయన సేవలను కొనియాడారని గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రజలు పక్షంగా పోరాడిన సురవరం సుధాకర్‌రెడ్డికి తెలంగాణ ప్రభుత్వం అరుదైన గౌరవం ఇచ్చి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించిందన్నారు. కార్మిక సేవలు ఉన్నంత వరకు స్థిరస్థాయిగా ప్రజల్లో ఎల్లప్పుడు గుర్తుంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ మాజీ సభ్యులు కేవీపీ రామచంద్రరావు మాట్లాడుతూ 60సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో నిబద్ధతతో అదే సిద్ధాంతాన్ని నమ్ముకుని చివరి వరకు కొనసాగిన నాయకుడు సురవరం అన్నారు. పార్టీ , నాయకుల పరంగా ఎన్నో అవమానాలు, కష్టాలు వచ్చిన చెరగని చిరునవ్వుతో ముందుగు సాగేవారని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంచి సత్సంబంధాలు ఉన్నాయని, బషీర్‌బాగ్ విద్యుత్ ఉద్యమంలో ప్రాణాలు సహితం లెక్కచేయకుండా ఉద్యమించారని గుర్తు చేశారు. ఆ ఉద్యమంలో పోలీసులు కాల్పుల్లో కార్యకర్తలు మరణానికి కారణం సురవరమని అప్పటి ప్రభుత్వం కేసు నమోదు చేసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అసెంబ్లీలో తీర్మానం చేసి రాజశేఖర్‌రెడ్డి రద్దు చేయించారని తెలిపారు. సమస్యలపై ఎవరైనా వినతిపత్రాలు తీసుకువస్తే పరిశీలించి నిర్ణయం తీసుకునేవారని, సురవరం తీసుకువచ్చిన వినతిపత్రాలను పరిశీలించకుండా సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకునేవారని తెలిపారు. ఆయన లేవనెత్తే సమస్యలు ప్రజల మేలు కోరకేనని వాటిని పరిశీలించవలసిన అవసరం లేదని రాజశేఖర్‌రెడ్డి అనేవారని గుర్తు చేశారు. యుపీఏ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పుడు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తూ కార్మిక, కర్షకుల కోసం చెందిన అంశాలపై దృష్టి సారించి హక్కుల సాధనకు కారణమైయ్యారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను వ్యతిరేకిస్తూ సీపీఐ విశాలాంధ్ర కోసం గట్టిగా నిలబడిందన్నారు. దీంతో సురవరం పోరాడారని తెలిపారు. విభజన అనంతరం యూపీఏ మహాసభ గుంటూరులో ఏర్పాటు చేసినప్పుడు సమైక్యాంధ్ర కోసం ప్రజలు ఆకట్టుకునే విధంగా అద్భుతంగా ప్రసంగించారని తెలిపారు. ఒక ఉద్యమ ధీరుడు ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వైసీపీ శాసనమండలి పక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ సీపీఐ నాయకత్వంతో తనకు అనుబంధం ఉందని, నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పోరాడిన సురవరం గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాలు సమాజానికి ఎంతో అవసరం అన్నారు. చిన్న చిన్న భిన్నాభిప్రాయాలు ఉన్న ఉభయ కమ్యూనిస్టు పార్టీల సిద్ధాంతాలు నేటి సమాజానికి అందించాలని పిలుపునిచ్చారు.

# గిరిజన ఉద్యమనేత చదల జానకి రామయ్య మృతి



**విజయవాడ,సెప్టెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య సమరయోధుడు,మైదాన ప్రాంత గిరిజన ఉద్యమనేత చదల జానకీ రామయ్య గురువారం మృతి చెందారు,శతాధిక వృద్ధుడైన చదల జానకీ రామయ్య ఉమ్మడి కృష్ణా జిల్లా నందిగామ తాలుకా కేంద్రంగా మైదాన ప్రాంత గిరిజనుల హక్కుల కోసం మొక్కవోని ధైర్యంతో పోరాడారు.అప్పట్లోనే 10వ తరగతి వరకు చదివిన చదల మైదాన ప్రాంత గిరిజనుల సంచార జీవనానికి అడ్డంకి వున్న చట్టాలకు వ్యతిరేకంగా పోరాడారు.జైళ్ళు పాలయ్యారు. ధక్కరు బాబా అనుచరునిగా, అయ్చుదేవర కాళేశ్వరరావు శిష్యునిగా ఆయన స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు.జాతీయ స్ధాయిలో గిరిజన సంఘం అధ్యక్షునిగా పనిచేసారు. ప్రజా నాట్యమండలి కళాకారునిగాను ఆయన మంచి గుర్తింపు పొందారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన సందర్భంలో ఆయన టీడీపీ వ్యవస్ధాపకులు ఎన్టీఆర్ రామారావు పిలుపు మేరకు ఆ పార్టీలో చేరారు.మరణించే వరకు అదే పార్టీలో పనిచేసారు.నందిగామ ఉపసర్పంచిగా ,రాష్ట్ర స్ధాయిలో పలు నామినేటేడ్ పదవులు నిర్వహించారు. నంది గామలో ఆయన పేరిట ఓ పెద్ద కాలనీ ప్రభుత్వం అది కారికంగా ఏర్పాటు చేసింది. ఎందరో అనాథలను ఆయన చదివించారు. నంది గామలో తన కుమారుడు ఇంట్లో జానకీ రామయ్య నేటి ఉదయం మర ణించారు. గిరిజన సమస్యలపై పలు రచనలు ఆయన చేసారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రశంసలతో పాటు పలు సంస్ధలు ఆయనకు అవార్డులు ఇచ్చి సత్కరించారు.ఆయన మృతి పట్ల సీఎం చంద్రబాబు నాయుడు,మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు,నెట్టెం రఘురామ్,మాజీ ఎంఎల్‌సీ టీడీ జనార్ధన్, వసంత నాగేశ్వరరావు,స్ధానిక ఎంఎల్‌ఏ ,ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ,ఎన్‌సీసీ అధ్యక్షులు డాక్టర్ జార్జిముల్లర్,రాష్ట్ర సామాజిక సాధికార సంస్ధ ఛైర్మన్,సీనియర్ జర్నలిస్టు పోతుల బాలకోటయ్య సంతాపం వ్యక్తం చేసారు.

# పట్టు రంగంలో దేశంలోనే ఎపి మొదటి స్ధానం

## ఎమ్మెల్యే రాజు, ఎంపిలు పార్ధసారధి, సెంట్రల్ సిల్క్ బోర్డు మెంబర్ అంబిక, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



ఉత్తమ పట్టు రైతులకు బహుమతులను అందజేస్తున్న ఎంపీ లు పార్ధసారధి, అంబిక లక్ష్మీనారాయణ

**మడకశిర టౌన్ సెప్టెంబర్ 11 ప్రభాతవార్త.** పట్టు పరిశ్రమ రంగంలో దేశంలోనే మన ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉన్నామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎంపీలు పార్ధసారధి,అంబికా లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో రాష్ట్రస్థాయి నా పట్టు నా అభిమానం కార్యక్రమన్ని నిర్వహించారు. రాష్ట్రస్థాయి నా పట్టు నా అభిమానం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఎంపీలు పార్ధసారధి, అంబికా లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీలు పార్ధసారధి,అంబికా లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ :కేంద్ర పట్టు పరిశ్రమ శాఖ,రాష్ట్ర పట్టు పరిశ్రమ శాఖ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి రైతులు, శాస్త్రవేత్తలు విచ్చేశారు. జపాన్, చైనా, దక్షిణ కొరియా నుండి అధికంగా సిల్క్ ను దిగుమతి చేసుకునేవారమని ప్రస్తుతం దేశంలో పట్టు పెంపకం అధికం కావడంతో 50 శాతం దిగుమతిని తగ్గించామన్నారు. బై వోల్టిన్ రకం పట్టు పెంపకంలో ముందు ఉన్నామన్నారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ: శాస్త్రవేత్తలు పరిశోధనల్లో కనుగొన్నవి రైతు పొలాల్లో కనిపించాలన్నారు. గత ప్రభుత్వం పట్టు పరిశ్రమ శాఖను నిర్లక్ష్యం చేసిందన్నారు. పట్టు పరిశ్రమ శాఖపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పట్టు పరిశ్రమ రైతులను కలిపి సమస్యలను తెలియజేశామన్నారు. తాను సైతం అసెంబ్లీలో పట్టు పరిశ్రమ సమస్యలపై మాట్లాడానన్నారు. ఇప్పుడు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో కూడా పట్టు రైతుల సమస్యలపై మాట్లాడుతానని అన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బంది ఉన్న పట్టు రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ : పట్టు పరిశ్రమ మడకశిర కు పుట్టినిల్లు అని పేర్కొన్నారు.

## సమర్థ జలనిర్వహణతోనే సాగు, మంచినీటి భద్రత: సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబర్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనూ నీటి ఎద్దడి అనేది తలెత్తకూడదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.అన్ని కాలాల్లోనూ జల వనరులు సమృద్ధిగా లభించేలా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు.ఈ మేరకు జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ఒక ఏడాది వర్షాలు సరిగ్గా లేకపోయినా, ఎగువ రాష్ట్రాల నుంచి వరద జలాలు రాకున్నా ఎలాంటి ఇబ్బంది రాకుండా నీటి నిర్వహణ చేపట్టాలని స్పష్టం చేశారు. గతేడాది ఇదే సమయంతో పోల్చుకుంటే ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదైందన్నారు., అయినప్పటికీ ఎక్కడా నీటి సమ్యస్య ఉత్పన్నం కానివ్వలేదని సీఎం అన్నారు. ఇది కేవలం సమర్థ నీటి నిర్వహణతోనే సాధ్యమైందని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుత జలాశయాల నిల్వలు, నీటి నిర్వహణ, ప్రాజెక్టుల పురోగతి, భూగర్భజలాలు...తదితర అంశాలపై గురువారం ముఖ్యమంత్రి తన క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 1,031 టీఎంసీల నీటి నిల్వలు రాష్ట్రంలో మేజర్, మీడియం, మైనర్ ప్రాజెక్టుల్లో మొత్తం 1,313 టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకు వీలుండగా ఇప్పటివరకు 1,031 టీఎంసీల నీటిని నిల్వ చేయగలిగామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలోని భారీ, మధ్య, చిన్న తరహా ప్రాజెక్టుల్లో 79 శాతం నీరు నిల్వ ఉందని అన్నారు. సెప్టెంబర్ మొదటివారానికే ఈ స్థాయికి నిండాయని వివరించారు. ఇందులో శ్రీశైలం సహా మేజర్ ప్రాజెక్టుల్లో 89 శాతం మేర, మీడియం జలాశయాలు 57 శాతం, మైనర్ ప్రాజెక్టుల్లో 39 శాతం మేర నీటి నిల్వలు ఉన్నాయని వెల్లడించారు.

## ప్రతి కార్యకర్త నాయకుడిగా ఎదగాలి, మోడీ నేతృత్వంలో దేశాభివృద్ధి :బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్

**అనకాపల్లి, సెప్టెంబర్ 11, ప్రభాత వార్త :** కార్యకర్త స్థాయి నుంచి నాయకుడిగా ఎదిగే పార్టీ భారతీయ జనతా పార్టీ ఒక్కటే అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ స్పష్టం చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన మాధవ్ తొలిసారిగా అనకాపల్లికి విచ్చేసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నాలుగు రోడ్ల సమీపంలో చాయ్ పే కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం చాయ్ పే లాంటి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రధాని మోదీ ముఖ్యమంత్రి ప్రధానిగా ఉన్న చాయ్ పే కార్యక్రమ ప్రాధాన్యతను విడవలేదన్నారు. అనంతరం అనకాపల్లిలో బిజెపి పార్టీ, ప్రజా పోరాటాల్లో విస్తృతంగా పాల్గొన్న బొడ్డేడ అచ్చం నాయుడు కు నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.

# సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి ఉంటే చప్పట్లు కొట్టాలని చంద్రబాబు ఎందుకు పలుసార్లు అడుక్కున్నారు?

స్పెషల్ ఫ్లైట్లో పవన్ కళ్యాణ్ అనంతపురం సభకు ఎందుకు వచ్చినట్లు..

చంద్రబాబును పొగిడేందుకే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ఇక్కడికి వచ్చారా?



**అనంతపురం, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురంలో కూటమి పార్టీలు కలిసి ఆర్భాటంగా సూపర్ సిక్స్ - సూపర్ హిట్ పేరుతో అనంతపురంలో సభ నిర్వహించారని ,ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ సహా 143 హామీలు ఇచ్చారని,15 నెలల్లో సూపర్ సిక్స్ హామీలు అమలు చేశామని నిన్న సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదం అని అనంతపురం వైసీపీ జిల్లా అధ్యక్షులు, సీనియర్ నేత అనంత వెంకట్రామిరెడ్డి ధ్వజమెత్తారు. నిజంగా కూటమి ప్రభుత్వం పథకాలన్నీ అమలు చేసి ఉంటే తప్పట్లు కొట్టండి అంటూ అనంతపురం సభలో సీఎం పలుసార్లు అడుక్కోవడం ఎందుకు? అన్ని సీఎం చెబుతాడని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అనంతపురం సభలో చెప్పాడని అంతమాత్రానికి స్పెషల్ ఫ్లైట్లో ఇక్కడికి ఎందుకు వచ్చాడని ? అనంతపురం సభలో సీఎంకు బయలు చేయడానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ వచ్చారని అనంత వెంకట్రామిరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురం వైసీపీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభలో కూటమి నేతల ప్రసంగాలు, వైఎస్ జగన్ పై, ఆ పార్టీపై చేసిన

### వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి

ఆరోపణలపై తనదైన రీతిలో అనంత వెంకటరామిరెడ్డి ఈ విధంగా స్పందించారు.అరకొరగా మూడు హామీలు అమలు చేసి అన్ని హామీలు అమలు చేసినట్లు.. ప్రజలంతా సంతోషంగా ఉన్నట్లు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు.నిజంగా హామీలు అమలు చేశామో లేదో చంద్రబాబు ,టిడిపి నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతపురం సూపర్ సిక్స్ సభలో పథకాల పేరు చెప్పి చేతులెత్తండి.. సూపర్ హిట్ అని చెప్పండి అంటూ సీఎం చంద్రబాబు ప్రాథేయపడ్డారు అని వెల్లడించారు. సూపర్ సిక్స్‌లో ఉన్న 20 లక్షల ఉద్యోగాల కల్పన, రూ.3 వేల నిరుద్యోగ భృతి ఎంత మందికి ఇచ్చారు? నిరుద్యోగ భృతి ఎంత మందికి వచ్చిందో చేతులెత్తండి అని చంద్రబాబు సభలో ఎందుకు అడగలేదు? ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెలా రూ.1500 ఎంత మందికి వచ్చిందో చేతులెత్తండి అని ఎందుకు అడగలేదు? ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు 50 ఏళ్లకే పింఛన్ ఎంత మందికి వస్తోందో చేతులెత్తండి అని ఎందుకు అడగలేదు? అనంత వెంకట్రామిరెడ్డి నిలదీశారు. వైఎస్ జగన్ హయాంలో 66 లక్షల మందికి పింఛన్లు ఇచ్చారు. కూటమి అధికారంలోకి వచ్చాక 15 నెలల్లో 4 లక్షల పింఛన్లకు కోత పెట్టారు. సభలో చంద్రబాబు నిస్సిగ్గుగా.. నిర్భయంగా అపద్ధాలు చెప్పారు. 47 ఏళ్ల రాజకీయ జీవితంలో చంద్రబాబువి అన్ని అపద్ధాలే.వైఎస్ జగన్‌ది ధృతరాష్ట్ర కౌగిలి కాదు..! చంద్రబాబుదే ధృతరాష్ట్ర కౌగిలి. ఆయన ధృతరాష్ట్ర కౌగిలిలో ఎన్టీఆర్ ఎలా బలి అయ్యారో అందరికీ తెలుసు. పిల్లనిచ్చి రాజకీయ బిక్ష పెట్టి ఆయనే బలైపోయారు. ఎన్టీఆర్ మాత్రమే కాదు రాష్ట్ర ప్రజలు కూడా చంద్రబాబు ధృతరాష్ట్ర కౌగిలిలో బలయ్యారు అయ్యారని ఆయన ఆరోపించారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న సమయంలో చంద్రబాబు ఒక్క ప్రాజెక్ట్ రూపొందించి పూర్తి చేసింది ఉందా?

## రాష్ట్రంలో ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర కింద రూ.15000 చొప్పున సాయం!

**విజయవాడ,సెప్టెంబరు 11,ప్రభాత వార్తప్రతి నిధి:** ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర కింద రూ.15000 చొప్పున సాయం రాష్ట్రంలో 2.90 లక్షల మంది ఆ వాహన చోదకులకు ఆర్థికసాయం అందుతుంది.స్త్రీశక్తి- ఉచిత మహిళా బస్సు ప్రయాణ పథకం అమలులోకి వచ్చిన నేపథ్యంలో ఆటో డ్రైవరులను ఆదుకుంటామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గతంలో వెల్లడించారు.తాజాగా ఆటో డ్రైవర్లకు ప్రతి ఏడాది రూ.15వేలు ఇస్తున్నట్లు సీఎం ప్రకటించారు.ఈ నిర్ణయంతో మొత్తంగా వారు రూ.435 కోట్ల మేర లబ్ధి పొందనున్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే స్త్రీశక్తి పథకాన్ని అమలు చేయగా, అది ఆరంభించే సమయంలోనే ఆటో డ్రైవర్లకు ఆర్థికసాయం ఇచ్చి ఆదుకుంటామని సీఎం ప్రకటించారు. ఆటో డ్రైవర్లు అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. ఆ మాట ప్రకారం ఈ దసరాకు వాహనమిత్ర పథకం కింద డ్రైవర్లకు ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వంలో వాహనమిత్ర కింద రూ.10 వేల చొప్పున మాత్రమే ఇచ్చారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వారికి రూ.15000 ఇవ్వనుంది. 2.90 లక్షల మందికి సాయం: సొంత వాహనం ఉండి దాన్ని నడిపే డ్రైవర్లకు ఈ పథకం వర్తిస్తుంది. 2023 24లో ఈ పథకం కింద 2.75 లక్షల మంది అర్హులున్నారు. ఇందులో ఆటో డ్రైవర్లు 2.5 లక్షల మంది, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్‌ల డ్రైవర్లు 25 వేల మంది ఉన్నారు.అయితే ఇప్పటి పరిస్థితుల్లో వీరి సంఖ్య మరో 15 వేల వరకు పెరిగి ఉంటుందని రవాణా శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

## ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియాపథకం అమలులో ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానం

**విజయవాడ,సెప్టెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా(పీఎంశ్రీ) పథకాన్ని ఉపయోగించుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందంజన నిలిచింది. ఏపీ విద్యాశాఖాధికారులు అందించిన సమాచారాన్ని అనుసరించి,దక్షిణాది రాష్ట్రాల్లో అత్యధిక పాఠశాలలు ఎంపికైన మొదటి రాష్ట్రంగా ఏపీ నిలవగా జాతీయ స్థాయిలో ఉత్తర్‌ప్రదేశ్ తర్వాత మన రాష్ట్రం 2వ స్థానంలో నిలిచింది.ఇందులో భాగంగా ఎంపికైన ప్రభుత్వ పాఠశాలలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 14,500 పాఠశాలలను కేంద్రం ఎంపిక చేయగా రాష్ట్రం నుంచి 982 పాఠశాలలు ఉన్నాయి. కేంద్రీయ, నవోదయ విద్యాలయాలను మినహాయిస్తే మన రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు 935 ఈ పథకానికి ఎంపికయ్యాయి. ఉత్తర్‌ప్రదేశ్ 1,725 పాఠశాలలతో అత్యధికంగా ప్రయోజనం పొందిన రాష్ట్రంగా 1వ స్థానంలో ఉంది. ఈ ఏడాది 80 పాఠశాలలను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. గ్రీన్ స్కూల్స్‌గా అభివృద్ధి చేయడం, సౌర విద్యుత్తు ఉత్పత్తి, నీటి సంరక్షణ, వ్యర్థాల నిర్వహణ వంటి పర్యావరణ అనుకూల చర్యలను ప్రోత్సహిస్తున్నారు. పీఎంశ్రీ, ఆటిజం కేంద్రాలు, నో బ్యాగ్ డే, స్కౌట్స్, పర్సనలైజ్ అడాప్టివ్ లెర్నింగ్ లాంటి వాటితో ఏపీ విద్యా వ్యవస్థకు ప్రభుత్వం కొత్త నిర్దేశం చేస్తోందని ఎస్ఎస్ఏ ఎస్పీడీ బీ.శ్రీనివాసరావు చెప్పారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా రాష్ట్రం పయనిస్తోందని విద్యార్థుల సంపూర్ణ విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మొబైల్ యాప్ ద్వారా నిధుల వినియోగం, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. ప్రతి పాఠశాలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా రూ.50 వేల నుంచి రూ.1.50 లక్షల వరకు ఏటా పాఠశాల నిర్వహణ నిధులు అందిస్తున్నారు. పీఎంశ్రీ కింద ఈ ఏడాది రూ.494 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. తాజాగా ఇచ్చిన 80 పాఠశాలలకు అదనంగా మరో రూ.87 కోట్లు విడుదల చేసింది. ఈ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

## అధికారంలోకి వచ్చిన 16 మాసాల వ్యవధిలోనే హామీలన్నింటిని అమలు చేస్తున్నాం: మంత్రి కొలను పార్ధసారధి

**విజయవాడ.సెప్టెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అన్నింటినీ అధికారంలోకి వచ్చిన 16 మాసాల కాల వ్యవధిలోనే సూపర్ హిట్ గా కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరిగిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. బుధవారం అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్" సభ విజయవంతం అవ్వడమే కాకుండా సభా ప్రాంగణాన్ని దాటిపోయి దాదాపు 12 కి.మి. వరకు ప్రజలు బారులు తీరి నిల్చుండిపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. అత్యల్ప కావలవ్యవధిలోనే తమ కూటమి ప్రభుత్వం మోగించే విజయదుందుభిని తట్టుకోలేక ప్రధాన ప్రతిపక్ష నాయకులు అక్కస్సుతో చేసే విమర్శలలో ఏమాత్రం నిజం లేదని ఆయన తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉన్న వయస్సును, అనుభవాన్ని గౌరవించకపోగా, వారిపై శాపనార్థాలు పెట్టే విధంగా ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాట్లాడటం వారి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని గత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు పర్చకపోగా, అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేయడమే కాకుండా రాష్ట్రం అప్పుల ఊబిలో దింపడం జరిగిందన్నారు. అయితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దడంలోనే నాలుగైదు మాసాలు గడిచిపోయాయని, మిగిలిన ఏడాది కాలంలోనే తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్నింటినీ విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు.



## రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అక్టోబర్ 31దాకా అవకాశం

- మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ, సెప్టెంబర్ 11:** విజయవాడ,రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెలా 29,796 రేషన్ షాపుల ద్వారా తెల్లరేషన్ కార్డులదారులకు పారదర్శకంగా బియ్యం, తదితర సరుకుల పంపిణీ చేయడం జరుగుతుందని వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కానూరులోని సివిల్ సప్లైస్ భవన్ లో గురువారం పాత్రికేయుల సమావేశంలో వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ నూతన సాంకేతికతతో క్యూర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులను కొన్ని చోట్ల 85 శాతం, మరికొన్ని చోట్ల 95 శాతం షెడ్యూల్ లో పేర్కొన్న ఆయా జిల్లాల్లో రేషన్ షాపులు వద్ద, గ్రామ, వార్డు సచివాలయాల్లో అందించడం జరిగిందన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా వృద్ధులకు ఇళ్లకు వెళ్లి ఇస్తున్నామన్నారు. నాలుగు దశల్లో 1 కోటీ 45 లక్షల స్మార్ట్ కార్డుల పంపిణీ ఆయా రేషన్ కార్డుల దుకాణాల వద్ద, గ్రామ, వార్డు సచివాలయాల వద్ద పంపిణీ చేస్తున్నామన్నారు. రెండు విడతలుగా ప్రజలకు ఈకెవైసీ ఆధారంగా ఈ కార్డులు అందిస్తున్నామన్నారు. దేశంలోనే 96.5 శాతం ఈకైవైసి చేసిన ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. ఈనెల 15 నుంచి అన్ని జిల్లాల్లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుందన్నారుస్మార్ట్ కార్డుల్లో కొన్ని చోట్ల తప్పులు ఉన్నట్లు మా దృష్టికి వచ్చాయని, అయితే ఈకెవైసీ, ఆధార్ ఆధారంగా మేము కార్డులను ముద్రించామని, పేర్ల మార్పు, చిరునామాల మార్పులు చేసుకోకపోవడం వల్లే ఈ తప్పులు జరిగినట్లు సమాచారం ఉందన్నారు. పోర్టబులిటీ ఉన్నందున సరుకులు ఏ రేషన్ షాపు నుంచైనా తీసుకునే అవకాశం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇప్పుడు కార్డులు ప్రజలకు అందిస్తున్నారన్నారు.

## వరసిద్ధునికి వైభవంగా అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకం



**కాణిపాకం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం జరిగిన కల్పవృక్షవాహనసేవ సందర్భంగా ఉభయదారులచే స్వామివారికి అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకంను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఉభయదారులైన దేవస్ధానం కార్యనిర్వహణాధికారి, అర్చకులు మరియు ఆలయ సిబ్బంది స్వామివారికి అష్టోత్తర శత కలశ క్షీరాబిషేకంను నిర్వహించారు.ఈమేరకు ఆలయ ఈఓ పెంచల కిషోర్,ఆలయ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు వందలాది మంది మంగళవాయిద్యాలు, కేరళవాయిద్యాలు,నవదుర్గ వేషధారణలు,విచిత్ర వేషాలు, తత్పెట గుళ్ళు వంటి ప్రత్యేక వైవిధ్యభరితమైన సాంస్కృతిక ప్రదర్శనల నడుమ మణికంఠేశ్వరాలయం నుండి అష్టోత్తర శత కలశాలను గ్రామపురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం ఆలయంలో అర్చకులు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అష్టోత్తర శత కలశాలలోని పాలతో ఘనంగా అభిషేకించారు. అలాగే పలు రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి చతుర్వేద పారాయణం గావించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకరించి ప్రత్యేక పూజలు చేసి ధూపదీపనైవేద్యాలను సమర్పించారు. అనంతరం వేదపండితులు మంత్రపుష్పం గావించారు. ఈకార్యక్రమంలో ఈఓ పెంచల కిషోర్, డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు,ఏఈఓ రవీంద్రబాబు,సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబులతో పాటు ఆలయ, ఉత్సవ ఉభయదారులు, భక్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారుల కోసం ప్రత్యేక కాల్‌సెంటర్

ప్రారంభించిన మంత్రి

పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలు, సందేహాల నివృత్తి కోసం హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం టోల్‌ఫ్రీ కాల్ సెంటరు, హెల్ప్ డెస్క్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాల్ సెంటర్ ఫోన్ నెం 1800599 5991ను ఆవిష్కరించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఈ కాల్ సెంటర్ ప్రతి రోజూ ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటలవరకు పనిచేస్తుందని. ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుంచి ఫిర్యాదు లను స్వీకరించడంతోపాటు,వాటిని, పరిష్కరించడంలో జాప్యం చూడడానికి ఈ కాల్ సెంటర్ను వినియోగించు కోవడ్డన్నారు లబ్ధిదారుల ఫోన్ నెంబరు, ఆధార్ నెంబరు ఆధారంగా వివరాలను పరిశీలించి సమస్యను పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకుంటారని నిర్ణీత గడువులోగా బిల్లులు జమ కాకపోవ డం, ఎక్కడైనా ఎవరైనా సిబ్బంది ఫోటోలను అప్‌లోడ్ చేయడంలో ఆలస్యం చేయడం, ఇతర సాంకేతిక సమస్యలు, అవినీతి ఆరోపణలు తదితర అంశాలపై ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వాటిని సంబంధిత అధికారుల వద్దకు తీసుకెళ్లి చర్యలు తీసుకుని లబ్ధిదారులకు కూడా ఆ వివరాలను తెలియచేస్తారని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ పూర్తి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నామని, ఇప్పటికే ఇందిరమ్మ యాప్ ద్వారా మంచి ఫలితాలు సాధించామని, కృత్రిమ మేధను కూడా వినియోగి స్తున్నామని, ఈ కాల్ సెంటర్ ద్వారా లబ్ధిదా రులకు మరింత చేరువ అవుతున్నామని మంత్రి పేర్కొన్నారు. అవినీతికి ఎటువంటి ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం 5 లక్షల రూపాయల సబ్సిడీతో పేదలకు ఇండ్ల నిర్మాణానికి సహాయం అందిస్తోందని తెలిపారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ ఎండి విపి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.




## కార్మికుల భద్రతకు ప్రాధాన్యం

కేస్ స్టడీగా సిగాచీ ఘటన

రూ.20 లక్షలు ఖర్చయ్యే భద్రతపై కానరాని దృష్టి

అధికారుల సమీక్షా సమావేశంలో

మంత్రి వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త: అధికారులు కార్మికుల భద్రతపైనే ప్రధానంగా దృష్టి సారించాలని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి అధికారులకు సూచించారు. గురువారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాశమైలా రంలోని సిగాచి పరిశ్రమలో సంభవించిన ప్రమాదాన్ని కేస్ స్టడీగా తీసుకోవాలని సూచించారు. ఈ ఘట నలో 53 మంది కార్మికులు మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థ యాజమాన్యం కేవలం రూ.20 లక్షల ఖర్చుతో అయ్యే సేఫ్టీకి సంబం ధించిన రక్షణ చర్యలు తీసుకోకపోవడంతోనే ప్రమాదం సంభవించినట్టు చెప్పారు. కంపెనీలో సేఫ్టీ ఎన్విరాన్‌మెంట్ ఉన్నప్పుడే వర్కర్లు పని చేయగలుగుతారని అన్నారు. జీరో యాక్సిడెంట్ ఫ్యాక్టరీస్‌గా తీర్చిదిద్దేం దుకు కృషి చేయాలని సూచించారు. మేనేజ్‌మెంట్ వర్కర్స్ ఇన్షియేటీవ్ కంటే సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే డిపార్ట్‌మెంట్ బద్నాం చేస్తారని అన్నారు. ఈనేపథ్యంలో పూర్తి స్థాయిలో సేఫ్టీ మీద దృష్టి పెట్టి మార్పులు వేయాలని అధికారులకు సూచించారు. పరిశ్రమల్లో భద్రతపై సంస్కరణలు తీసుకువద్దామని అన్నారు. ప్రతి నెలా వర్కర్లకు సేఫ్టీపై ఒక రోజు శిక్షణ ఇవ్వాలని సూచించారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు నీతిమాలిన చర్యలు మానుకోవాలి

బిజెపి శాసనసభ్యుడు పాల్వాయి హరీశ్‌బాబు

హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త: కాంగ్రెస్, బిఆర్ఎస్ అవినీతి కుటుంబ పార్టీలను ప్రజలు అసహ్యించు కుంటున్నారని, ఆ రెండు పార్టీలకు తెలం గాణలో స్థానం లేదని, కాంగ్రెస్ బిఆర్ఎస్ లను భూస్థాపితం చేసే అవకాశం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, అందుకే కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు నీతి మాలిన చర్యలు మానుకోవాలని బిజెపి శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు అన్నారు. గురువారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రోత్సాహంతో బిఆర్ఎస్ అనధికారిక సోషల్ మీడియాలో తాను, పాయల్ శంకర్ మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వాన్ని కూల్చడానికి ప్రయత్నం చేస్తున్నారు ఇందుకోసం గోవ, ఢిల్లీలో రహస్య మంతనాలు చేస్తున్నారని తాము పత్రికా ప్రకటనలు విడుదల చేశామని తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు.

## కామారెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయండి

మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త: విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని తెలిపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలను ప్రజలకు వివరించేందుకు రాష్ట్రంలోని బీసీలంతా సెప్టెంబర్ 15వ తేదీన కామారెడ్డికి లక్షలాదిగా తరలిరావాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించామని, అనంతరం బీసీలకు న్యాయం చేసేందుకు కృషి చేశామని గుర్తు చేశారు. గురువారం మంత్రుల నివాస సముదాయంలోని రాష్ట్ర రెవెన్యూ, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసంలో ఈ నెల 15 తేదీన కామారెడ్డి లో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, శాసనసభ్యులు మదన్ మోహన్ రావు తదితరులతో మంత్రి సురేఖ సమావేశం అయ్యారు. కామారెడ్డి సభను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని... పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నట్టు చెప్పారు. దాంతోపాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు సభ నిర్వహిస్తున్నట్టు వివరించారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అందుకే స్థానిక సంస్థల్లో 42 రిజర్వేషన్లను బీసీ ల కోసం కృషి చేస్తుంటే కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ అడ్డుకుంటున్నాయని సమావేశంలో మంత్రులంతా సమిష్టిగా అభిప్రాయ పడ్డారు. కామారెడ్డి వేదికగా ఇచ్చిన బీసీ కులగణన హామీని సాధించామని వివరించారు. ఈ నెల 15న కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ చాలా ప్రతిష్టాత్మకమైందని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించడానికి అవలంభించాల్సిన కార్యా చరణపై సుదీర్ఘంగా చర్చించినట్టు వివరించారు.

## హరీశ్, సంతోష్‌లకు లైడిటెక్టర్ పరీక్ష ముందు చేయాలి

తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీమ్

హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త: లై డిటెక్టర్ టెస్ట్ మొదటగా హరీష్ రావు,సంతోష్ రావు కు చేస్తే అక్రమాలు అన్ని బయట పడుతాయని తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీమ్ అన్నారు. గురువారం గాంధీ భవన్ ప్రెస్ మీట్ మాట్లాడుతూ కెటిఆర్ క్యాబినెట్ ఆమోదం లేకుండా 45 కోట్లు వేరే అకౌంట్ కి తరలించారని ఆరోపించారు. మంత్రిగా పని చేసిన కెటిఆర్‌కు తెల్వాదా విచారణ సంస్థలు నీ దగ్గరకు వస్తాయా? లేక నువ్వు వెళ్లి హాజరవ్వాలా? అని ఆయన ప్రశ్నించారు.ఎంక్వైరీకి రాను చేయను అంటే ఎవరు రావాలో వాళ్ళు వచ్చి వాళ్ల పని చేసుకుంటూ వెళ్తారని హెచ్చ రించారు. కెటిఆర్.. ముందు కవిత వ్యాఖ్యలకు సమాధానం ఇవ్వు అని సలహా ఇచ్చారు. కెటిఆర్ ముందుభక్వాస్ మాటలు బంద్ చెయ్ అన్నారు. కెటిఆర్ సవాల్ విసురుతారు విచారణంటే కోర్టుకు పోతారని ఎద్దేవా చేశారు.



## గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ విఓలకు రూ. 20 వేలు వేతనం చెల్లించాలి

హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 11, ప్రభాతవార్త: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (ఐకెపి)లో పనిచేస్తున్న వేలాది మంది విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్‌లకు (విఓఎ) కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం కనీస గౌరవ వేతనం నెలకు రూ. 20 వేలకు పెంచాలని, జిఒ నెంబరు 58ని తక్ష ణమే రద్దుచేయాలని తెలంగాణ ఐకెపి విఓఎ జెఎసి సేర్ప్ అధ్యక్షుడు నాగుల ప్రభాకర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు పర్చ పవన్, ప్రధాన కార్యదర్శి కేతావత్ శరత్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ నెల 25వ తేదీలోగా ప్రభుత్వం తగిన నిర్ణయాన్ని తీసుకోవాలని, లేని పక్షంలో ఏ నిముషం లోనైన సేర్ప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో 17,667 విఓఎలు రెండుదశాబ్దాలుగా మహిళా సంఘాలను ఆర్థికంగా, సామాజికంగా బలోపే తం చేస్తూ పనిచేస్తున్నారని చెప్పారు.



జయదేవ్‌ను సత్కరిస్తున్న వై.విజయ, సాంబశివరావు, రూపాదేవి, దేవికృష్ణ తదితరులు

## తెలుగు సినీదర్శకుల్లో మకుటాయమానం సిఎస్ రావు

ఘనంగా ప్రముఖ సినీదర్శకుడి శతజయంతి వేడుకలు

హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 11, ప్రభాతవార్త : లవకుశ, ఏకవీర, శాంతి నివాసం వంటి ఎన్నో బ్లాక్‌బస్టర్ సినిమాలకు దర్శకత్వం వహించి సినీచరిత్రలో రికార్డులు సృష్టించిన గొప్పదర్శకుడు సి.ఎస్.రావు అన్న ప్రముఖ సీనియర్ నటి వై.విజయ ఆయన తెలుగు సినీదర్శకుల్లో మకుటాయమానమని కొనియాడారు. 70 సినిమాలకు దర్శకత్వం వహించి లవకుశ, దేశమంటే మనుషులోయ్ సినిమాలకు 50 యేళ్ల క్రితమే జాతీయ పురస్కారం అందుకున్న ఘనత ఆయనకే సొంతమన్నారు. సిఎస్ రావు తన 12వ యేటనే తండ్రి సి.పుల్లయ్య దర్శకత్వంలో 1936లో అనసూయ సినిమాతో బాలనటుడుగా సినీరంగానికి వచ్చారని, ప్రముఖ సినీనటి, నర్తకీమణి రాజసులోచన సతీమణి అని వివ రించారు. నృత్య గాన లయ ట్రస్ట్-చెన్నై, రోటరీ సంప్రదాయ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో అలనాటి నటుడు, దర్శకుడు చిత్తజల్లు శ్రీనివాసరావు (సిఎస్ రావు) శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సిఎస్ రావు చిత్రపటానికి కుమార్తె దేవికృష్ణ, నటి వై.విజయ, సినీదర్శకుడు పి.సాంబశివరావు, నటి రూపాదేవి, నటుడు సుబ్రహ్మణ్యం, కృష్ణరౌతు, వడ్ల మాని జవహర్, సంగీత దర్శకుడు నరహరి, రచయిత తులసి బాలకృష్ణ తది తరులు పూలమాలవేసి ఘననివాళులర్పించి ప్రసంగించారు. ఒక్క ఎన్టీఆర్‌తోనే తన తండ్రి సిఎస్ రావు 22 సినిమాలు తీశారని దేవికృష్ణ గుర్తుచేశారు. సిఎస్ రావు జీవితం, సినిమాలకు సంబంధించిన లఘుచిత్రంతోపాటు వారి సిని మాల్లోని పాటల మెలోడీని వీడియో రూపంలో ప్రదర్శించారు. చివరిగా సీనియర్ సినిమా జర్నలిస్టు రెంటాల జయదేవ్‌ను ఘనంగా సత్కరించారు.

## ఇందిరమ్మ ఇళ్ల విషయంలో తప్పుచేస్తే చర్యలు

మంత్రి జూపల్లి కృష్ణారావు



ఇందిరమ్మ మోడల్‌హౌస్‌ను ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

బోథ్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త: మండలంలోని రిసోర్స్ సెంటర్ ప్రాంగణంలో నిర్మించిన ఇందిర మ్మ మోడల్ హౌస్‌ను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారం భించారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలను పరిశీలించారు. ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి మండలానికి ఒక మోడల్ హౌస్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం టిజిడబ్ల్యుఆర్‌జెసి రెసిడెన్షి యల్ స్కూల్ జూనియర్ కళాశాల (బాలికల)లో 4 కోట్ల 15 లక్షలతో నిర్మించిన డార్మెటరీ భవనాన్ని ఎక్సైజ్, పర్యాటకం, సంస్కృతి, పురావస్తు శాస్త్ర ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభిం చారు. విద్యార్థులతో మాట్లాడుతూ కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని తెలిపారు. అంతకుముందు విద్యార్థులతో మాట్లాడుతూ, పాఠశాలలో మౌళిక వసతులతో పాటు మెనూ ప్రకారం భోజనం, విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు చూపిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే స్థానిక పరిచయ గార్డెన్ లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్ల మంజూరు పత్రాలను, మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ, నూతన రేషన్ కార్డులు పంపిణీ, చేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరైనా లంచం అడిగిన ఇందిరమ్మ ఇళ్లకు సంబందించి డబ్బులు అడిగితే 9848014089 నెం బర్‌కు మేసేజ్ చేయాలని, ఆయా శాఖల లో వచ్చిన దరఖాస్తులు ఏ అధికారి దగ్గర పెండింగ్ ఉంచ కుండా వారం, పక్షం రోజుల్లో పరిష్కరించాలని అన్నారు.

ప్రజాపాలనలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్ల మంజూరు పత్రాలు స్వయం సహకార సంఘాల లబ్ధిదారులకు అందజేశారు. మహిళా వికాస జిల్లా సమైక్య సంఘాలకు 41,91,96,267 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, శాసన సభ్యుడు అనిల్ జాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రజాకార్ల దాడులు, అరాచకాల వాస్తవాలకు దృశ్యరూపం

సినిమాను వీక్షించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త: రజాకార్ సినిమాను కమర్షియల్ ఎలవెంట్స్ లేకుండా, నిజాం పాలనలో రజాకార్లు ప్రజలపై చేసిన దాడులు, అరాచకాల గురించి వాస్తవంగా కళ్ల ముందు కనిపించిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ప్రసాద్ లాబ్స్‌లో రజాకర్ సినిమా వీక్షించారు. ఈ సందర్భంగా రజాకర్ చిత్ర నిర్మాత గూడూరు నారాయణ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. బైరాన్ పల్లి, గుండ్రాంపల్లి, పరకాల, నిర్మల్ వెయ్యి ఉరుల చెట్టు, జోడేఘాట్ వంటి చారిత్రక ప్రదేశాలు, ఆ ప్రాంతాల్లో జరిగిన పోరాటాలు వివరంగా చూపించారు. భావితరాలకు చరిత్రను తెలియజేయడం ముఖ్య లక్ష్యం అన్నారు. హైదరాబాద్ సంస్థానానికి స్వాతంత్రం ఎలా లభించిందో, గ్రామీణ ప్రాంతాల్లో నిజాం పాలనలో జరిగిన అత్యాచారాలు, అరాచకాలను తెలియజేసే విధంగా, అలాగే ఆర్యసమాజ్ వంటి సంస్థలు రజాకర్లకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటాన్ని స్పష్టంగా చూపించారని అన్నారు. గతంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం రజాకర్ల సినిమాకు అవార్డు ప్రకటించిందని అన్నారు. గూడూరు నారా యణరెడ్డి చారిత్రాత్మకంగా మంచి సినిమా తీశారని అన్నారు. అన్ని జిల్లాల్లో బిజెపి కార్యకర్తల ద్వారా ప్రజలకు సినిమా చూపించే ప్రయత్నం చేస్తామన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్స్, సికింద్రాబాద్‌లో వేడుకలు జరగనున్నాయని అన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాను.

## హైదరాబాద్‌లో నవంబర్ 20 నుంచి తెలంగాణ-నార్త్‌ఈస్ట్ కనెక్ట్ ఫెస్టివల్

హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త: రాష్ట్రంతో ఈశాన్య రాష్ట్రాలమధ్య శాస్త్ర, సాంకేతిక, సాంస్కృతిక పరమైన బంధాన్ని మరింతగా పటిష్ఠపర్చేందుకుగాను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ ఆలోచనల మేరకు తెలంగాణ - నార్త్‌ఈస్ట్ కనెక్ట్, టెక్నో, కల్చరల్ ఫెస్టివల్ అనే పేరుతో రెండు విడతలుగా మూడు రోజులు చొప్పున హైదరాబాద్‌లో పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ తెలంగాణ - నార్త్‌ఈస్ట్ కనెక్ట్, టెక్నో, కల్చరల్ ఫెస్టివల్ కార్యక్రమాల నిర్వ హణపై గవర్నర్ కార్యాలయ ముఖ్యకార్యదర్శి దానకిషోర్ గురవారం సంబం ధిత ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, సెర్ప్ సి.ఈ.ఓ దివ్య, కె. లక్ష్మీ, డైరెక్టర్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీ మరియు ఛీఫ్ ఫెస్టివల్ కోఆర్డినేటర్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సి.హెచ్. ప్రియాంక, పంచాయితీ రాజ్ శాఖ డైరెక్టర్ శ్రీజన, స్పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి సోని బాల దేవి, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. గవర్నర్ కార్యాలయ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ, తెలంగాణా, ఈశాన్య రాష్ట్రాల మధ్య శాస్త్ర, సాంకేతిక, వైద్య, మహిళా సాధికారిత, సాంస్కృతిక, క్రీడలు తదితర కార్యక్రమాలలో భాగంగా రెండు విడతలలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నవంబర్ 20, 21, 22 తేదీలలో మొదటి విడత, నవంబర్ 25, 26, 27 తేదీలలో రెండవ విడత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు వివరించారు. దీనిలో భాగంగా, తెలంగాణా, ఈశాన్య రాష్ట్రాల లకు సంబంధించిన సాంస్కృతిక, సాహిత్య, మ్యూజికల్ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా, ఇరు వైపులకు సంబందించిన ప్రముఖ సినిమాల ప్రదర్శన, మాహిళా సాధికారత, అభివృద్ధి తదితర అంశాలపై చర్చా వేదికలు, ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్టు అన్నారు. హైదరాబాద్‌లో మొట్టమొదటి సారిగా నిర్వహించే ఈ కార్యక్రమాలను విజయ వంతం చేయడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

# నారాయణపూర్‌లో దొంగల బీభత్సం



ఆరు ఇళ్లలో చోరీ.. నగలు, డబ్బులు అపహారణ

రంగంలోకి క్లూస్ టీం.. ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు

నర్సాపూర్ సెప్టెంబరు 11, ప్రభాతవార్త: నర్సాపూర్ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో బుధవారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు తాళాలు వేసి ఉన్న 6 ఇళ్లలో జొరబడి బంగారు వెండి నగలు ఇతర వస్తువులు అందినకాడికి ఎత్తు కెళ్లిపోయారు. నారాయణపూర్ గ్రామానికి చెం దిన నీరుడు బాలమని ఇంటికి తాళం వేసి లింగా పూర్ గ్రామానికి వెళ్లారు. ఈ క్రమంలో దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి చొరబడి అల్మారా తెరిచి అందులో ఉన్న నాలుగు తులాల బంగారు నగల ను, ఇరవై తులాల వెండి పట్టగొలు సులు, కొంత డబ్బులు ఎత్తుకెళ్లారు అదేవిధంగా పక్కన ఉన్న మరో ఇల్లు నీరుడు చిన్న బాలమని ఇంట్లో మరియు పిచ్చకుంట్ల కుమార్ వీరు కూడా ఇంటికి తాళాలు వేసి బంధువుల వద్దకు వెళ్లారు. ఈ ఇద్దరు ఇండ్లలో దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న వస్తువు లను చిందర వందరగా పడేశారు. అనం తరం ఎడ్ల పోచయ్య కొత్త ఇంటిలో దొంగలు చొరబడి బీరువాలో ఉన్న వస్తువులను చిందరవందరగా పడవేసి బీరువాలో ఉన్న పదివేల నగదు రూపా యలను 8 తులాల వెండిని తీసుకెళ్లి పోయారు. ఇంటి ముందు ఉన్న రోటం ప్రభాకర్ ఇంటి తాళాలు సైతం పగలగొట్టి ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్, బియ్యం ఎత్తుకెళ్లారు. అదే విధంగా పిచ్చకుంట్ల నర్సింలు ఇంటి తాళాలు కూడా పగలగొట్టి ఇంట్లో చొరబడి వస్తువులను చిందర వందరగా పడవేసిన ఏమి దొరకలేదు నారా యణపూర్ గ్రామంలో ఆరు ఇళ్లలో దొంగలు చొర బడి అందిన కాడికి దోచుకెళ్లారు. ఈ సమాచారం తెలుసుకున్న తూప్రాన్ డి.ఎస్.పి నరేందర్‌గౌడ్‌తో పాటు ఎస్సై బి.లింగం పోలీసు బృందంతో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలిం చారు. బాధి తులను అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్లూస్‌టీం రప్పించి అందరి ఇళ్లల్లో వివ రాలను వేలిముద్రలను సేకరించారు.

## శ్రీ చైతన్య విద్యాసంస్థల ఇన్ఫినిటీ లెర్న్ నుంచి ఏఐఎన్ఏ ఆవిష్కరణ

హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త: శ్రీచైతన్య విద్యాసంస్థల భాగమైన దేశంలోని అగ్రగామి హైబ్రిడ్ లెర్నింగ్ ప్లాట్ఫారమ్ ఇన్ఫినిటీ లెర్న్ తన విప్లవాత్మక నూతన ఆవిష్కరణ ఏఐఎన్ఏ (ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్సీ న్యూటర్నింగ్ అసిస్టెంట్)ను అధికారికంగా గురువారం విడుదల చేసింది. ఏఐఎన్ఏ భారతదేశపు మొట్టమొదటి వాయిస్ ఫస్ట్, ఏఐ ఆధారిత మెంటార్. ఏఐఎన్ఏ సాధారణ చాట్ బాట్ కాదు. విద్యార్థులకు తక్షణ సందేహ నివృత్తి, లోతైన కాన్సెప్ట్ క్లారిటీ, టెస్ట్ అనాలిటిక్స్, ప్రోత్సాహక సహకారం, వ్యక్తిగత ప్రణాళిక ఇవన్నీ ఒకే వేదికలో, ఎప్పుడైనా, ఎక్కడైనా అందించే ప్రత్యేక ఏఐ మెంటార్గా రూపొందించబడింది. ఈ సందర్భంగా శ్రీచైతన్య ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సీఈఓ డైరెక్టర్ సుష్మ బొప్పన మాట్లాడుతూ...సరైన సాధనాలు, వ్యక్తిగత పద్ధతి, సాంకేతిక మద్దతు కలిసివచ్చినప్పుడు నేర్చుకోవడం నిజమైన మార్పుని తెస్తుందన్నారు.ఏఐఎన్ఏతో ప్రతి విద్యార్థికి ఒక విశ్వసనీయ మెంటార్ లభిస్తాడని తెలిపారు.సమాధానాలు మాత్రమే కాదు. ఆత్మవిశ్వాసం, ప్రేరణ కూడా అందిస్తూ విద్యార్థుల అసలైన సామర్థ్యాన్ని వెలికి తీయడమే మా లక్ష్యమన్నారు.ఇన్ఫినిటీ లెర్న్ వ్యవస్థాపక సీఈఓ ఉజ్వల్ సింగ్ మాట్లాడుతూ...ఏఐఎన్ఏ కేవలం ఒక ఏఐ మాత్రమే కాదని, ఇది భారతీయ విద్యార్థుల కోసం మేధస్సుతో కూడిన, మానవకేంద్రీకృత మార్గదర్శకత్వంలో కొత్త శకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. గూగుల్ క్లౌడ్ ఐఐటి హైదరాబాద్ సహకారంతో రూపొందిన ఈ టెక్నాలజీ ఇప్పటికే 96.7 శాతం ఖచ్చితత్వంతో సమాధానాలు ఇస్తోందని,నెలకు 2 లక్షలకు పైగా విద్యార్థుల సందేహాలను సగటున 5 సెకన్లలో పరిష్కరిస్తోందన్నారు.అదనంగా, ఇంగ్లీష్ తో పాటు 9 భారతీయ భాషల్లో కూడా సహాయం అందిస్తోంది" అన్నారు. ముఖ్యంగా 96.7శాతం సమాధానం ఖచ్చితత్వం( నీట్ 2025కు 97శాతం జేఈఈ మెయిన్స్ 2025కు 95 శాతం) ఇస్తుందన్నారు. ప్రతి నెలా 2 లక్షలకు పైగా సందేహాలకు పరిష్కారం చూపుతోందన్నారు.తక్షణ సమాధానాలు సగటు సమయం కేవలం 5 సెకనల్లో ఇస్తున్నట్లు తెలిపారు. బహుభాషా మెంటర్ ఇంగ్లీష్, ప్లస్ 9 భారతీయ భాషల్లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.ప్రస్తుతం ఇన్ఫినిటీ లెర్న్‌కు దేశవ్యాప్తంగా సుమారు 10 వేల స్కూళ్ళలో 10 లక్షల ప్రీమియం లెక్చరర్లు ఉన్నట్లు తెలిపారు. ఏఐఎన్ఐ ఇప్పుడు చెల్లింపు యూజర్లతో పాటు ఉచిత యూజర్లకు కూడా అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలతో భాగస్వామ్యాలు కూడా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.

## శ్రీపాద ఎల్లంపల్లి, శ్రీశైలంలోకి వరద వెల్లువ

హైదరాబాద్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త: గోదావరి, కృష్ణా నదులలోని ప్రాజెక్టుల్లోకి ఎగువ నుంచి నీటి ప్రవాహాలు కొనసాగుతోండటంతో శ్రీపాద ఎల్లంపల్లి, శ్రీశైలం ప్రాజెక్టుల్లోకి వరద వెల్లువెత్తుతోన్నది. గోదావరి నదిపై ఎస్సారెస్పీ రిజర్వాయర్‌లో 80.501టిఎంసిల నీరు ఉంది. రిజర్వాయర్‌లోకి 29545 క్యూసెక్కుల నీరు వస్తుండటంతో అంతే మొత్తం నీరు కిందకు వదులుతున్నారు. కడెంలో 10వేల క్యూసెక్కుల వరద వస్తుండటంతో అంతే 13,342క్యూసెక్కుల నీరు కిందికి వదులుతున్నారు.



జాతీయ వర్క్‌షాప్‌లో పాల్గొన్న ముఖ్యఅతిథులు, ఎన్ఐఆర్‌డిపిఆర్ అధికారులు

## గ్రామీణ దేశ నైపుణ్యాభివృద్ధిపై జాతీయ వర్క్‌షాప్

అత్తాపూర్ సెప్టెంబరు 11, ప్రభాతవార్త: రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ పంచాయతీరాజ్‌కు చెందిన ఎస్.ఆర్ శంకరన్ చైర్ రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్ నిర్వహించారు. డిమాండ్‌వైపు నైపుణ్య అవసరాలను నిజమైన ఆర్థిక అవకాశాలతో సమలేఖనం చేయడం, స్కేలబుల్ స్కిల్లింగ్ నమూనాలకు ఆర్థిక సంస్థాగత మద్దతును సమీకరించడం, యాక్సెస్, సామర్థ్య అంతరాలను తగ్గించడానికి సాంకేతికత ఆవిష్కరణలను ఉపయోగిం చుకోవడం, జీవనోపాధి అభివృద్ధికి సమ్మిళిత, స్థిరమైన విధానాలను ప్రోత్స హించడమే లక్ష్యంగా ఈ వర్క్‌షాప్ సాగింది. ఎన్ఆర్‌డిపిఆర్ క్యాంపస్‌లోని ఎస్‌కె కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన అతిథులు ఎన్ఐఆర్‌డిపిఆర్, సిఇడిఎఫ్ఐ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ ప్రార్థ ప్రతీమ్ సాహు, ఎన్ఐఇ ఎస్‌బియుడి డైరెక్టర్ జనరల్ డాక్టర్ పూనమ్ సిన్హా, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన,మాజీ డైరెక్టర్ జనరల్ ఉషారాణి, అప్నా కో వైస్‌ప్రెసి డెంట్ డా.ప్రీత్ దీప్‌సింగ్, తెలంగాణ వి హబ్ సిఇఓ సీతా పల్లచోళ్లలకు ఎస్ఆర్ శంకర్ చైర్, చైర్ ప్రొఫెసర్ డా.జ్యోతిస్ సత్యపాలన్ స్వాగతం పలికారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ.. మౌలిక సదుపా యాల అభివృద్ధితో పాటు నైపుణ్యాభివృద్ధి కూడా అవసరమని అన్నారు. అనేక పథకాలు ఉన్నప్పటికి మనం నైపుణ్యాభివృద్ధిని పెంచగలమా వాటిని ప్రతిబిం బించగలమా అని అడిగినప్పుడు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, డిజిటల్ ఆర్థికవ్యవస్థ జ్ఞాన,ఆర్థిక వ్యవస్థల సృష్టికి ప్రాముఖ్యత ఉందన్నారు.

# “లిటిల్ హార్ట్స్‌తో ” మరిన్ని మంచి చిత్రాలు..



మౌళి తనూజ్, శివానీ నాగరం జంటగా నటించిన “లిటిల్ హార్ట్స్” సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చి ఘన విజయాన్నిసొంతంచేసుకుంది. ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. ఆదిత్య హాసన్ నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను అద్భుతంగా ప్రమోట్ చేసి నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్స్ బన్నీ వాస్ తన బీవీ వర్క్స్, వంశీ నందిపాటి తన వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా థియేట్రికల్‌గా రిలీజ్ చేశారు. ఈ సినిమా థ్యాంక్స్ మీట్‌ను ఈ రోజు హైదరాబాద్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోనటుడు నిఖిల్ మాట్లాడుతూ, ఈ చిత్రంలో మౌళి ఫ్రెండ్ క్యారెక్టర్‌లో నటించాను. మా మూవీని పెద్ద హిట్ చేసిన ఆడియెన్స్ కు కృతజ్ఞతలు. నేను మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ ఫ్రెండ్స్. మేము కలిసి సినిమా చేయాలని అనుకునేవాళ్లం. “లిటిల్ హార్ట్స్”తో కలిసి వర్క్ చేశాం అన్నారు.నటుడు హరి మాట్లాడుతూ “ కిషోర్ క్యారెక్టర్ కు కథలో ఇంపార్టెన్స్ ఇచ్చారు. నాకు మంచి గుర్తింపు వస్తోంది. ఈ టీమ్ లోని వారు మంచి ఫ్రెండ్స్ అయ్యారు అన్నారు.నటి పద్మినీ మాట్లాడుతూ, ఈ చిత్రంలో అంజలిగా మీ ముందుకు వచ్చాను. నేను గతంలో అనేక చిత్రాలకు ఆడిషన్స్ ఇచ్చాను. కానీ చాలాసార్లు రిజల్ట్ ఏంటనేది చెప్పేవారు కాదు. కానీ “లిటిల్ హార్ట్స్” కు ఆడిషన్ ఇచ్చాక అంజలి పాత్రకు తీసుకుంటున్నామని డైరెక్టర్ మార్తాండ్ వెంటనే చెప్పాడు. ఈ రోల్ నాకు దక్కడం సంతోషాన్నిచ్చింది అన్నారు. . “లిటిల్ హార్ట్స్” తర్వాత . హీరోయిన్ శివానీ నాగరం మాట్లాడుతూ, “లిటిల్ హార్ట్స్” సినిమాను మిగతా మీడియాతో పాటు మీమర్స్ బాగా ప్రమోట్ చేస్తున్నారు. మా సినిమాను ఒక్కొక్కరు రెండు మూడు సార్లు చూశామని చెబుతుండటం హ్యాపీగా ఉంది. డైరెక్టర్ సాయి మార్తాండ్ మాట్లాడుతూ, ఈ సినిమాకు ప్రీమియర్స్ నుంచే ప్రేక్షకుల్ని రప్పించింది మౌళి. అతను ఈ సినిమా తర్వాత కాదు సినిమాకు ముందే స్టార్. “లిటిల్ హార్ట్స్” థియేట్రికల్ గా బాగుంటుందని ఫస్ట్ నమ్మింది మౌళి.బన్నీవాస్, వంశీ నందిపాటి గ్రాండ్ గా రిలీజ్ చేశారు. బన్నీవాస్‌రోజూ మా మూవీని ఫాలో చేస్తూ ఎంత కలెక్షన్స్ ఏంటనేది చెబుతూ మమ్మల్ని సంతోషపెడుతున్నారు. అన్నారు.హీరో మౌళి తనూజ్ మాట్లాడుతూ మేము ఊహించినదానికంటే పెద్ద విజయాన్ని అందించిన ప్రేక్షకులకు థ్యాంక్స్. ప్రీమియర్స్ నుంచే ఆదరణ చూపించారు, మొదటి రోజే 2.5 కోట్లరూపాయల వసూళ్లు వచ్చాయి. అది మా మూవీ బడ్జెట్ కంటే ఎక్కువ. ఒక్క వారం కాదు ఈ వారం వచ్చేవారం..అలా మా మూవీ ప్రదర్శితమవుతూనే ఉంటుంది. ఇకపైనా మీకు నచ్చే చిత్రాలే చేస్తాను, నిర్మాతలకు లాభాలు తీసుకొచ్చే కంటెంట్ తోనే వస్తాను అన్నారు.ఇలాంటి కథను నమ్మి సినిమా చేసిన ఈటీవీ విన్ సాయి కృష్ణ, నితిన్‌ను అప్రిషియేట్ చేయాలి. మేము హీరోలతో వెళ్లాలని అనుకుంటాం,. డైరెక్టర్‌గా సాయి మార్తాండ్ తన ప్రతిభ చూపించాడు. క్లోజ్ షాట్స్ తో తను చేసిన సీన్స్ కొత్తగా ఉన్నాయి. మౌళి గొప్ప స్థాయికి వెళ్తాడు. తన పర్ ఫార్మెన్స్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. శివానీకి కూడా ఇంకా మంచి అవకాశాలు రావాలని కోరుకుంటున్నా. ఆదిత్య హాసన్ తన తొలి చిత్రంతో నిర్మాతగా పెద్ద సక్సెస్ అందుకున్నాడు. బన్నీ వాస్ అన్నతో కలిసి ఈ సినిమా డిస్ట్రిబ్యూట్ చేయడం హ్యాపీగా ఉంది. అన్నారు. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ బన్నీ వాస్ మాట్లాడుతూ కంటెంట్ బాగున్న సినిమాను తప్పకుండా ప్రేక్షకులు ఆదరిస్తారు అని నమ్మే వాళ్లం మేమంతా. ప్రేక్షకుల మీదున్న ఆ నమ్మకంతోనే “లిటిల్ హార్ట్స్” చేశాం. ఈ రోజు మా అంచనా నిజమైంది. ప్రేక్షకులు “లిటిల్ హార్ట్స్” చిత్రాన్ని బాగా ఆదరిస్తున్నారు. అరవింద్ కూడా మూవీ చూశారు. ఈ చిత్రంతో వచ్చే ప్రతి రూపాయి నాకు కోటి రూపాయలతో సమానం. ఎందుకంటే నా బీవీ వర్క్స్ బ్యానర్ మీద రిలీజ్ చేసిన ఫస్ట్ మూవీ ఇది. బన్నీ యంగ్ టీమ్ ను ప్రిపేర్ చేసుకోండని చెబుతుంటారు. నాకు అలాంటి యంగ్ టీమ్ “లిటిల్ హార్ట్స్” రూపంలో దొరికింది. ఈ సినిమా చూస్తున్నప్పుడే గట్టి సక్సెస్ కొడుతున్నామనే ఫీల్ కలిగింది. ఈ సినిమా నాకు ఇచ్చిన కాన్ఫిడెంట్ తో మరిన్ని చిత్రాలు చేస్తాను. మా వంశీ నందిపాటి ప్రమోషన్, రిలీజ్.. ప్రతిదీ దగ్గరుండి చూసు కున్నా డు. మౌళిని స్క్రీన్ మీద చూస్తూ ప్రేక్షకులు ఈలలు వేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా అంతగా రీచ్ అయ్యాడు మౌళి. . డైరెక్టర్ సాయి నాతో నెక్స్ట్ సినిమా కాకపోయినా ఎప్పుడైనా ఒక మూవీ చేయమని కోరుతున్నా.

# అద్భుతమైన సినిమా అనుభవాన్ని ప్రేక్షకులకు ఇస్తుంది




**సూపర్ హీరో తేజ** సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా విజువల్ వండర్ మిరాయ్. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. రితికా నాయక్ హీరోయిన్ గా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా హీరో తేజసజ్జా విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**హనుమాన్ కి ఇప్పటికి మీలో వచ్చిన మార్పు ఏమిటి?**

మార్పు ఏమీ లేదండి. సినిమాకి పడే కష్టంలో ఎలాంటి తేడా లేదు.

**మిరాయ్ లో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఒక మామూలు కుర్రాడు తన ధర్మాన్ని తెలుసుకొని, తనకి యోధులు కి ఉన్న అనుబంధాన్ని తెలుసుకుని, ఒక పెద్ద ఆపదని ఆపడానికి తను ఎంత దూరం వెళ్తాడు? తన తల్లి ఆశయం కోసం ఎంత దూరం వెళ్తాడు? ఇతిహాసాల్లో ఉన్న సమాధానం కోసం జర్నీ చేసే క్యారెక్టర్ లో కనిపిస్తాను.

**ఇందులో ఛాలెంజింగ్ అనిపించిన యాక్షన్ బ్లాక్ ఏమిటి?**

మొత్తం దాదాపు 9 యాక్షన్ బ్లాక్ ఉన్నాయి. ప్రతి యాక్షన్ సీక్వెన్స్ దేనికదే చాలెంజ్. ఎన్ని రిస్కులు ఛాలెంజ్లో తీసుకున్న సరే.. ఆడియన్స్ రిలీజ్ రోజు ఎంత థ్రిల్ అవుతారు...అదొక్కటే గుర్తొస్తుంటుంది.

**శ్రీయ, జగపతిబాబుతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

శ్రియ జగపతిబాబుతో నేను చిన్నప్పుడు కలిసి నటించాను. వాళ్ళందరితో మళ్ళీ ఇప్పుడు కలిసి పని చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**మనోజ్ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

మనోజ్ చాలా పవర్ ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నారు. ఒక జీవితాన్ని చూసి వచ్చిన పాత్ర.ఆ పాత్రకిఒక ఫిలాసఫీ ఉంటుంది.

**ట్రైలర్ రిలీజ్ అయిన తర్వాత ఇండస్ట్రీ నుంచి వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్ ఏమిటి?**

చిరంజీవి ఒక పెద్ద మెసేజ్ పెట్టడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. అలాగే నాని అన్న కూడా ఒక మంచి మెసేజ్ పెట్టారు. చాలామంది దర్శకులు ఎన్నో మంచి కాంప్లిమెంట్స్ ఇచ్చారు.

**మిరాయ్ లో శ్రీరాముల వారి నేపథ్యం ఎలా ఉంటుంది?**

మన ఇతిహాసాలతో చాలా ఆర్గానిక్ గా బ్లెండ్ అయిన కథ ఇది.

**.మిరాయ్ గురించి ఆడియన్స్ కి ఏం చెప్తారు?**

మిరాయ్‌వెరీక్లీన్ ఫ్యామిలీ ఫిలిం. అందరికీ నచ్చే సినిమా అవుతుంది. ముఖ్యంగా పిల్లల్నిఎక్కువగాఆకట్టుకునే సినిమాఅవుతుంది. ఆడిటోరియంఎక్స్పరియన్స్ ఉన్నఫిల్ ఇది. థియేటర్స్ లోఎక్స్ట్రార్డినరీ ఎక్స్పరియన్స్ ఇస్తుంది.

# తెలుసు కదా అక్టోబర్17 విడుదల

**స్టార్ బాయ్** సిద్ధు జొన్నలగడ్డ, శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా, ఎస్ థమన్, నీరజా కోన, టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెలుసు కదా రిఫ్రెషింగ్ స్టైలిష్ లవ్ డ్రామా టీజర్ రిలీజ్ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ “తెలుసు కదా” అక్టోబర్ 17న విడుదలకు సిద్ధమవుతోంది. ప్రముఖ స్టైలిస్ట్‌ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం దాని ప్రోమోలతో చాలా బజ్ క్రియేట్ చేసింది. ఫస్ట్ సింగిల్ మల్లికా గంధ మ్యూజిక్ చార్టులలో అగ్రస్థానంలో ఉంది. ఇప్పుడు మేకర్స్ సినిమా టీజర్‌ను రిలీజ్ చేశారు. టీజర్ ఒక ట్రైయాంగిల్ ప్రేమకథను అద్భుతంగా ప్రజెంట్ చేసింది. సిద్ధు పాత్ర రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి పాత్రలతో కాంప్లెక్స్ రిలేషన్ ఆసక్తికరంగా వుంది. “లవ్ యు2” అనే ట్యాగ్‌లైన్ మరింత క్యూరియాసిటీని పెంచింది.హ్యాపీ నెస్, లవ్, కాన్ఫ్లిక్ట్, ఎమోషనల్ మూమెంట్స్ తో టీజర్‌అదిరిపోయింది. నీరజ కోన నెరటివ్ ని చాలా మెచ్యూర్ గా ప్రజెంట్ చేశారు. ఫన్, డ్రామాఅద్భుతంగా వర్క్ అవుట్ అయ్యాయి. సిద్ధు జొన్నలగడ్డ డిజే టిల్లు పాత్రకు భిన్నంగా న్యూ ఛార్మింగ్ అవతార్ లో కనిపించారు. చాలా స్టైలిష్‌గా ఆకట్టుకున్నారు. ఇద్దరు హీరోయిన్స్ తో కెమిస్ట్రీ చాలా కొత్తగా వుంది. రాశి ఖన్నా ట్రెడిషనల్ మోడరన్ లుక్స్‌లో కనిపిస్తుంది. శ్రీనిధి శెట్టి పాత్ర కూడా కట్టిపడేసింది. ఇద్దరూ సిద్ధుతో లవ్ మూమెంట్స్ షేర్ చేసుకున్నారు. సిద్ధు ఫ్రెండ్ గా వైవా హర్ష తనదనై హ్యూమర్ తో ఆకట్టుకున్నాడు,టీజర్ లో విజువల్స్ అద్భుతంగా వున్నాయి. జ్ఞాన శేఖర్ జుళీ అద్భుతమైన సినిమాటోగ్రఫీ కాపర్ ఫుల్ గా వుంది. ఎస్ థమన్ మ్యూజిక్ న్యూ ఏజ్ లవ్ స్టోరీ మూడ్ ని సెట్ చేసింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణ విలువలు ఉన్నంతగావున్నాయి.టీజర్ సినిమాపై మరిన్ని అంచనాలు పెంచుతుంది.



# ఎప్పటికీ గుర్తుండిపోయే చిత్రం..

**నేను నటించిన** మంచి సినిమాల్లో ఒకటిగా నిలిచిపోయే చిత్రం నేనెవరు?. దర్శకుడు చిరంజీవి ఈ కథ నాకు చెప్పినప్పుడు లిటరల్ గా షాక్ అయ్యాను. ఇంత గొప్ప కథను కరెక్ట్ గా తెరకెక్కించగలడా అని సందేహపడ్డాను కూడా. కానీ షూటింగ్ కి వెళ్ళాక కానీ... అతను ఎంత జీనియస్ అన్నది అర్థం కాలేదు. నిర్మాతలు కూడా ఎంతో తపన, నిబద్ధత కలిగిన వ్యక్తులు.వాళ్ళకునేనెవరు? ..చిత్రంతో ఘన విజయం సొంతం కావాలిఅన్నారు !!ఇటీవల కాలంలో చాలా సెలెక్టివ్ గా సినిమాలు చేస్తున్న నటకిరీటి డా:రాజేంద్రప్రసాద ముఖ్య పాత్రపోషించిన నేనెవరు?చిత్రం అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని, దసరా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ఆడియో, టీజర్ విడుదలకార్యక్రమం హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ లో ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ మాజీ మేయర్ మాజీ శాసనసభ్యులు ప్రముఖ విద్యావేత్త తీగల కృష్ణారెడ్డి, ప్రముఖ దర్శకులు వి.సముద్ర ముఖ్య అతిధులుగా హాజరైన ఈ వేడుకలో రాజేంద్రప్రసాద్ పాల్గొని, ఈ చిత్రంలో నటించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసి, దర్శకుడిగా చిరంజీవికి ఉజ్వల భవిష్యత్‌ఉందని పేర్కొన్నారు. నువ్వేకావాలి, ప్రేమించు వంటి సూపర్ హిట్ ఫిల్మ్స్ ఫేమ్ సాయికిరణ్, జోగిని శ్యామలముఖ్యపాత్రల్లో యువ ప్రతిబాశాలి చిరంజీవి తన్నీరు దర్శకత్వంలో సందేశభరిత వినోదాత్మకంగా “నేనెవరు?చిత్రం జై చిరంజీవ మూవీ మేకర్స్ పతాకంపై సరికొండ మల్లిఖార్జున్ సమర్పణలో అండేకర్ జగదీష్ బాబు సకినాన భూలక్ష్మి సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రంతో వైజాగ్ సత్యానంద్‌శిష్యులుఅభిలాష్,సాయిచెర్రి హీరోలుగా పరిచయమవుతున్నారు. దీపిక సోనాక్షి జబర్దస్త్ రాజమౌళి ఇతర పాత్రలు పోషించారు. రాజేంద్రప్రసాద్ వంటి లెజెండరీ ఆర్టిస్టుతో నేనెవరు? చిత్రం రూపొందించే అవకాశం లభించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని దర్శకనిర్మాతలు అన్నారు.దసరా కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.



ఇంత గొప్ప చిత్రంలో పార్ట్ అవ్వడం గర్వంగా ఉందని నటీనటులు, యూనిట్ సభ్యులు అన్నారు!! ఈ చిత్రానికి పి.ఆర్.ఒ: ధీరజ్ అప్పాజీ, మాటలు: శ్రీనివాస్, పాటలు: ఎస్.ఎస్.వీరు, మ్యూజిక్: చిన్నికృష్ణ, ఎడిటర్: నందమూరి హరి తారకరామారావు, సినిమాటోగ్రఫీ: నాయుడు ప్రసాద్ కొల్లి, సమర్పణ: సరికొండ మల్లిఖార్జున్, నిర్మాతలు: అండేకర్ జగదీష్ బాబు సకినాన భూలక్ష్మి, రచన దర్శకత్వం: చిరంజీవి తన్నీరు.


# విజయ్ ఆంటోనీ 25వ చిత్రం భద్రకాళి

విజయ్ ఆంటోనీ, అరుణ్ ప్రభు, రామాంజనేయులు జవ్వాజీ, సర్వంత్ రామ్ క్రియేషన్స్, విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్ భద్రకళి గ్రిప్పింగ్ ఇంటెన్స్ ట్రైలర్ రిలీజ్ విజయ్ ఆంటోనీ 25వ చిత్రం భద్రకాళి అతని కెరీర్‌లో మైల్ స్టోన్ గా రూపుదిద్దుకుంటోంది. అరువి ఫేమ్ అరుణ్ ప్రభు దర్శకత్వం వహించిన ఈ నియోనోయిర్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ సెప్టెంబర్ 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. తాజాగా విడుదలైన గ్రిప్పింగ్ ఇంటెన్స్ ట్రైలర్ అదిరిపోయింది. తాత తన మనవడికి జీవిత పాఠాలను నేర్పడంతో ట్రైలర్‌ప్రారంభమవుతుంది. ఆ తర్వాత కథ నేరుగా వెయ్యి కోట్ల రాజకీయ స్కామ్ లోకి వెళుతుంది. ఆ స్కామ్ వెనక ఒక మిస్టీరియస్ మ్యాన్. విజయ్ ఆంటోనీ పాత్రే ఆ పజిల్. సర్వెంట్, పొలిటికల్ ఫిక్సర్, పవర్ ప్లేయర్ అన్నీ అయి కనిపిస్తాడు. కానీ అతని అసలు ఐడెంటిటీ మాత్రం మిస్టరీగానే వుండటం సస్పెన్స్‌ను ఎలివేట్ చేస్తోంది.భద్రకాళి నారేషన్ స్ట్రైట్ ఫార్వర్డ్‌గా కాకుండా, అరుణ్ ప్రభు లేయర్డ్, గ్రిటీగా చూపిస్తూ ఆడియెన్స్‌ని ఎంగేజ్ చేశారు. ట్రైలర్ మొత్తం విజయ్ ఆంటోనీ ప్రెజెన్స్ తో అదిరిపోయింది. అతని కాంప్లెక్స్ పెర్ఫార్మెన్స్ సినిమాకు మెయిన్ పిలర్‌గా ఉంటుందనే హింట్ ఇస్తుంది. టెక్నికల్‌గా కూడా సినిమా స్ట్రాంగ్‌గా ఉంది. షెల్లీ కాలిస్ట్ సినిమాటోగ్రఫీ సినిమాకి గ్రౌండెడ్ టోన్ ఇస్తే, విజయ్ ఆంటోనీ స్వయంగా చేసిన మ్యూజిక్, బీజీఎం స్కోర్‌తో టెన్షన్‌ని పెంచుతుంది. ప్రొడక్షన్ వాల్యూస్ కూడా అంబిషస్‌గా వున్నాయి తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్, రాణా దగ్గుబాటి స్పిరిట్ మీడియాతో కలిసి రిలీజ్ చేయబోతోంది. ఇదే స్ట్రాటజీతో విడుదలైన మార్గన్ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ట్రైలర్ చూస్తుంటే భద్రకాళి కేవలం ఒక పొలిటికల్ థ్రిల్లర్ మాత్రమే కాకుండా, పవర్, డెసెప్షన్ చుట్టూ తిరిగే క్యారెక్టర్ డ్రివన్ జర్నీగా అనిపిస్తోంది. ఈ గ్రిప్పింగ్ ట్రైలర్ తో అంచనాలు మరింతగా పెరిగాయి. నటీనటులు: విజయ్ ఆంటోని, వాగైచంద్రశేఖర్, సునీల్ కృపలానీ, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బోట్, రియా జిత్తు, మాస్టర్ కేశవ్ సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం అరుణ్‌ప్రభు నిర్మాతరామాంజనేయులు జవ్వాజి (సర్వంత్ రామ్ క్రియేషన్స్) సమర్పకులు విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పొరేషన్ మీరా విజయ్ ఆంటోని .



# ‘కాంత’ చిత్రం రిలీజ్ వాయిదా

మలయాళ హీరో దుల్కర్ సల్మాన్‌కు తెలుగులోనూ సాలిడ్ క్రేజ్ ఏర్పడింది. ఆయన నటించే సినిమాలకు తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ క్రియేట్ అయ్యింది. ఇక ఆయన స్ట్రెయిట్ తెలుగు చిత్రాల్లో నటిస్తూ కూడా బిజీగా ఉన్నాడు. అయితే, ఆయన ప్రస్తుతం ‘కాంత’ చిత్రంతో పాటు డీక్యూ 41 చిత్రంలో నటిస్తూ బిజీగా ఉన్నాడు.‘కాంత’ సినిమా పూర్తి పీరియాడిక్ డ్రామాగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ సినిమాలో దుల్కర్ సల్మాన్ పర్ఫార్మెన్స్ మరోసారి ప్రేక్షకులను మెప్పించడం ఖాయమని ఇప్పటికే రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్ నిరూపించింది. కాగా, ఈ చిత్రాన్ని తొలుత సెప్టెంబర్ 12న గ్రాండ్ రిలీజ్ చేయాలని మేకర్స్ భావించారు. కానీ, కొన్ని కారణాల వల్ల ఈ సినిమా రిలీజ్ వాయిదా పడినట్లు మేకర్స్ తాజాగా వెల్లడించారు. ప్రేక్షకులకు మరింత మెరుగైన అనుభూతిని కలిగించేందుకు చిత్ర యూనిట్ శ్రమిస్తుందని.. ఇందుకోసం తాము మరికొంత సమయం తీసుకుంటున్నట్లు.. అందుకే ‘కాంత’ చిత్ర రిలీజ్ వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ సినిమాలో అందాల భామ భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్‌గా నటిస్తుండగా సముద్రఖని మరో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాను సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తుండగా రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ ప్రొడ్యూస్ చేస్తున్నారు






# ‘కిష్కింధపురి’ సినిమా తో సాయికి హిట్ రావాలని కోరుకుంటున్నా: అనిల్ రావిపూడి

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ కిష్కింధపురి. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. డైరెక్టర్ అనిల్ రావిపూడి, బుచ్చిబాబు సాన, నిర్మాత సుస్మిత కొణిదెల ముఖ్యఅతిథులు హాజరైన ఈ ప్రీరిలీజ్ వేడుకచాలా గ్రాండ్ గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ,ఇక్కడికి విచ్చేసిన ప్రేక్షకులకు, మీడియాకు, నన్ను, సినిమాను ప్రేమించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. ఈ వేడుకకు అతిథులుగా వచ్చిన అనిల్ రావూడికి బుచ్చిబాబుకి సుస్మితకి ధన్యవాదాలు.

వారు మా సినిమాని సపోర్ట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ తెలుగు ఆడియన్స్ కి ఒక కొత్త ఎక్స్పీరియన్స్ ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ సినిమాని చాలా హార్డ్ వర్క్ చేసి చేసాం. కిష్కింధపురి సెప్టెంబర్ 12న మీ ముందుకు వస్తోంది. భయ పెట్టడం కూడా ఒక ఆర్ట్. ఈ సినిమాతో ఆడియన్స్ ని భయపెడతాం. ఆడియన్స్ కు ఒక మంచి విజువల్, సౌండ్ ఎక్స్పీరియన్స్ తో పాటు ఒక మంచి కథ చూశామనే శాటిస్ఫాక్షన్ ఉంటుంది. అద్భుతమైన కథ చేసిన మా డైరెక్టర్ కౌశిక్ గారికి థాంక్యూ సో మచ్. కౌశిక్ ఈ సినిమాతో చాలా మంచివి స్థాయికి వెళ్తారు. చిన్మయి గ్రేట్ విజువల్స్ ఇచ్చారు. చైతన్ భరద్వాజ్ తన మ్యూజిక్ తో బద్దలు కొట్టేశారు. సెప్టెంబర్ 12న థియేటర్ దద్దరిల్లిపోతుంది. ఫస్ట్ ఫ్రేం నుంచి లాస్ట్ ఫ్రేమ్ వరకు ఆడియన్స్ లీనమైపోతారు. ఒక సినిమాకి ఎంతోమంది కష్టం ఉంటుంది. ఎన్నో కలల తోటి చాలా కష్టపడి ఒక సినిమా చేస్తాం. మీ అందరికీ ఒక మంచి ఎక్స్పీరియన్స్ ఇవ్వాలనుకుంటాం. మీరందరూ మా టీమ్ అందర్నీ సపోర్ట్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మా సినిమానే గూస్ బంప్. కిష్కింధపురి మీ అందరికీ దద్దరిల్లిపోయే ఎక్స్పీరియన్స్ ఇస్తుంది. నేను చాలామంది ప్రొడ్యూసర్స్ చూశాను. సాహు గారు చాలా మంచి ప్రొడ్యూసర్. ఇంత మంచి ప్రొడ్యూసర్ ఇండస్ట్రీలో ఉండాలి. మాలాంటి వాళ్ళకి ప్రోత్సాహం ఉంటుంది. పది మంచి సినిమాలు వస్తే ఇండస్ట్రీ బాగుంటుంది. ఆయన నాతో ఒక కమర్షియల్ సినిమా తీయాలని కోరుకుంటున్నాను. అర్చన గారు చాలా సపోర్ట్ చేశారు. ఈ టీంకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. అనుపమ నేను రాక్షసుడు తో మంచి హిట్ కొట్టాం. అందరూ రాక్షసుడు 2 ఎప్పుడు అని అడిగారు. కానీ దానికి మించిన సినిమా చేసాం. అదే కిష్కిందపురి. ఈ సినిమా చూశాక కిష్కింధపురి 2 ఎప్పుడని అడుగుతారు

. అంత కాన్ఫిడెంట్ గా ఉన్నాము. ఈ సినిమాని అందరూ సపోర్ట్ చేసి ఒక మంచి స్థాయిలో నిలబెట్టాలని కోరుకుంటున్నాను. నేను ఇండస్ట్రీకి వచ్చి పదేళ్ల అయింది. చాలా హ్యాపీగా ఉంది. చాలా గర్వంగా ఉంది. కొంచెం వెలితిగా కూడా ఉంది. అది కిష్కింధపురి తీరుతుందని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మీ అందరి సపోర్ట్ తో అది అవుతుందని గట్టిగా నమ్ముతున్నాను. డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ... ఈ సినిమా ప్రమోషన్స్ తో కూడా భయపడుతున్నారు. డైరెక్టర్ కి ఆల్ ది వెరీ బెస్ట్. అనుపమ డిఫరెంట్ జాన్రస్ ట్రై చేస్తున్నారు. సాయి చాలా వెరీ హార్డ్ వర్కింగ్ మెంటాలిటీ ఉన్న హీరో. తను ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న బిగ్ సక్సెస్ ఈ సినిమాతో రావాలని కోరుకుంటున్నాను. నిర్మాత సాహు గారితో నాకు ఎనిమిదేళ్లుగా జర్నీ. ఆయనతో కలిసి భగవంతుకేసరి సినిమా చేశాను. మేము కలిసి చేసిన ఫస్ట్ సినిమానే మా జీవితంలో ఒక మెమొరబుల్ మూవీ అయింది. ఇప్పుడు చిరంజీవి గారితో సినిమా ఆయన నిర్మాణంలోనే చేస్తున్నాను. మా సినిమా రిలీజ్ అయిన సక్సెస్ అయ్యే ముందే కిష్కింధపురి సినిమా హిట్ అయి నాకు మంచి గిఫ్ట్ ఇస్తారని కోరుకుంటున్నాను. నాకు హారర్ సినిమాలు అంటే భయం. కానీ ఈ సినిమా మా నిర్మాత సాహు గురించి చూస్తాను. అందరికీ ఆల్ ది బెస్ట్. డైరెక్టర్ బుచ్చిబాబు సాన మాట్లాడుతూ, అందరికి నమస్కారం. సాహు ఎప్పుడూ సినిమా గురించే మాట్లాడుతుంటారు. సాయి సినిమా కోసం చాలా కష్టపడతారు. ఈ సినిమా రాక్షసుడులానే పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను.

అనుపమ ఒక సినిమా ఒప్పుకున్నారంటే కచ్చితంగా అందులో కంటెంట్ ఉంటుందని నమ్మకం. డైరెక్టర్ చాలా కాన్ఫిడెంట్ గా మాట్లాడారు. కచ్చితంగా హిట్ అవుతుందనే నమ్మకం ముందే వచ్చేస్తుంది. ఈ సినిమా హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. సాహుతో ఇది నాకు రెండో సినిమా. వారి ప్రొడక్షన్లో పని చేయడం చాలా ఆనందంగా ఉంటుంది. చాలా మంచి ఫుడ్ పెడతారు. సినిమాని ద బెస్ట్ క్వాలిటీ తో తీస్తారు. డైరెక్టర్ అద్భుతంగా తీశారు. ఈ సినిమాకి ప్రతి ఒక్కరు చాలా హార్ట్ వర్క్ చేశారు. అది మీకు స్క్రీన్ మీద కనిపిస్తుంది. సాయితో ఇది నా సెకండ్ ఫిలిం. మేము కలిసి చేసిన ఫస్ట్ సినిమా రాక్షసుడు చాలా పెద్ద హిట్ అయింది. ఆ సినిమాలో ఒక డిఫరెంట్ సాయి ని చూశారు. ఈ సినిమాలో కూడా అంత డిఫరెంట్ గా ఉంటుంది. రాక్షసుడు లాగే ఇది కూడా మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. తప్పకుండా అందరూ థియేటర్స్ లో సినిమా చూడాలని కోరుకుంటున్నాను ప్రొడ్యూసర్ సాహు గారపాటి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సుస్మితకి, బుచ్చిబాబు గారికి, అనిల్ రావు పూడి గారికి థాంక్యూ సో మచ్. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. హారర్ సినిమాలో చాలా వస్తుంటాయి. కానీ ఇందులో హారర్ ఎలిమెంట్స్ తో పాటు ఒక బ్యూటిఫుల్ సోల్ ఉంది. సౌండ్ ఎఫెక్ట్స్ విజువల్ ఎఫెక్ట్స్ అన్ని టెక్నికల్ చాలా పర్ఫెక్ట్ గా ఉంటుంది. సినిమా హాలీవుడ్ మూవీ స్టాండర్డ్ లో ఉంటుంది. సినిమా మీద పూర్తి నమ్మకం ఉంది. అందుకే షోస్ ముందే ప్లాన్ చేస్తున్నాం. మాతో పాటు మిరాయ్ సినిమా కూడా వస్తుంది. తేజ, టీంకి ఆల్ ది బెస్ట్.

# మహిళల అభ్యున్నతి కోసం..



పరస్పర పొదుపు, పరపతి సంఘం... ఒక్క మాటలో చెప్పాలంటే ఇదో బ్యాంకు. మహిళలే సభ్యులు, నిర్వాహకులు, దీన్లో రుణాలు ఇచ్చేదీ, తీసుకునేదీ వాళ్లే. ఈ ఆర్థిక మార్పులో మొత్తం 8,500 మంది సభ్యులుగా చేరి, రూ.8 కోట్ల టర్నోవర్ సాధించడం విశేషం. ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిలో దశాబ్దాలుగా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)ది కీలక పాత్ర మహిళల అభ్యున్నతి కోసం కొన్నేళ్ల కిందట పొదుపు సంఘాలను ఏర్పాటు చేసింది. 20 వేల మందికి పైనే సభ్యులుగా, ఆ పొదుపు మొత్తం బ్యాంకుల్లో రూ.45 కోట్లకు చేరింది. వడ్డీ తక్కువగా వస్తుంది.... బ్యాంకు కంటే ఎక్కువ లాభాలు వచ్చేలా చేయాలనుకున్నారు ఆర్డీటీ మహిళా విభాగం అధ్యక్షురాలు విశాలా ఫెర్రర్. పరిశ్ర అధ్యయనం తిరుపతి, కర్నూలు జిల్లా ఒక్కరకల్లో వారు పొదుపు సంఘాల ప్రతినిధులను కలిశారు. సభ్యులే ఆర్థిక లావాదేవీలను నిర్వహిస్తూ, లాభాలను వాళ్లే పంచుకోవడం గమనించారు. ఆ స్ఫూర్తితో 2023లో అనంతపురం జిల్లా కూడేరులో శ్రీవిశాల ఫెర్రర్ మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు, పరపతి సంఘాన్ని రూపొందించారు. తర్వాత కళ్యాణదుర్గం, కంబదూరు, నార్పల, శెట్టూరు, వజ్రకరూరు, రాప్తాడు, శ్రీసత్యసాయి జిల్లాలో బత్తలపల్లి, నల్లమాడ మండలాల్లో సంఘాలను ప్రారంభించారు.

**ఎలా నిర్వహిస్తారంటే..** సంఘాన్ని 'మ్యాక్స్' సొసైటీ 1915 చట్టం కింద నమోదు చేసుకున్నారు. సభ్యుల్లో నుంచి ఎన్నుకున్న బేరర్లు(అధ్యక్షురాలు, ఉపాధ్యక్షురాలు, కార్యదర్శి, ఉపకార్యదర్శి, కోశాధికారి)గా, 15 మంది బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు(బీఓడీ)గా ఉంటారు. ఒక్కో సభ్యురాలు రూ.50/100తో సభ్యత్వం తీసుకుంటా. దానితోపాటు ఒక షేర్ విలువ రూ.500 చొప్పున కొనుగోలు చేస్తారు. ఎవరైనా గరిష్ఠంగా - షేర్ల వరకు కొనొచ్చు. షేర్లు, పొదుపు రూపంలో సభ్యులు పెట్టిన మొత్తంపై ఎలాంటి సెక్యూరిటీ లేకుండా మూడింతల రుణం అందజేస్తారు. రూ.100కి రూ.1.50 వడ్డీగా తీసుకుంటారు. పొదుపు మీద రూ.100కి 50పైసల వడ్డీ ఇస్తారు.

రుణాలు తీసుకున్న మహిళలు చిరు వ్యాపారాలతో ఆర్థికంగా నిలదొక్కు కుంటున్నారు. రుణాలను సక్రమంగా చెల్లిస్తూ సంఘ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. నెలకోసారి సభ్యులంతా సమావేశం వుతారు. ఏడాదికోసారి ఖర్చులు, లాభాలను లెక్కిస్తారు. లాభంలో 20 శాతం డివిడెండ్‌ను సభ్యులు పంచుకుం టారు. మొత్తం తొమ్మిది సంఘాల్లో 8,500 మంది సభ్యులు ఉన్నారు. జూన్ వరకు రూ.8 కోట్ల టర్నోవర్ ఉండగా.. రూ.45 లక్షల లాభాలు వచ్చాయి. ఈ సంఘాల నిర్వహణ గురించి తెలంగాణ, మహారాష్ట్ర నుంచి వచ్చి అభినందిస్తున్నారు.

**రుణం తీసుకుంటే బీమా ..** ఈ సంస్థల్లో సభ్యులు రుణం తీసుకుంటే బీమా వర్తిస్తుంది. రూ.25 వేలకు రూ.500 కట్టాలి ఈ డబ్బును సభ్యుల సేవింగ్స్ ఖాతాలో నిల్వ చేస్తారు. ప్రమాదవశాత్తూ సభ్యురాలు మృతిచెందితే ఇతరులు నష్టపోకుండా ఇన్సూరెన్స్ డబ్బుతో ఆ రుణం చెల్లిస్తారు.

# వేల మంది చిన్నారులు గ్రీన్ వారియర్స్‌గా..



వంటలు ఎలా వండుతాయి?, కాయగూరల్ని ఎలా సాగు చేస్తారు?, ఏ కాయగూరలో ఏ పోషకాలుంటాయి? అవి ఆరోగ్యానికి ఎలా ఉపయోగకరం?, వ్యర్థాల్ని ఎలా రీసైక్లింగ్ చేయాలి? ఇవన్నీ పుస్తకాల్లో చదువుకున్నా.. నిజ జీవితంలో చాలామంది ఆచరించరు. ఇక చిన్నారులైతే వీటి గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి చూపించరు. అయితే బాల్యం నుంచే ఇలాంటి మంచి విషయాలను పిల్లలకు నేర్పిస్తే వాళ్లు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యాన్ని గ్రహించగలుగుతారు. ఎకోలైజర్ అయిన ఆమె.. పిల్లల్లో పర్యావరణ స్పృహ, ఆరోగ్యం పట్ల శ్రద్ధను పెంచాలని కంకణం కట్టుకుంది. తన కెరీర్‌ని సైతం వదులుకొని ఓ సంస్థను ప్రారంభించింది. ప్రస్తుతం ఈ వేదికగా ఢిల్లీ వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో పర్యావరణహిత కార్యక్రమాలను నిర్వహిస్తూ, వేలాది మంది చిన్నారులను గ్రీన్ వారియర్స్ గా మారుస్తోన్న.. ప్రగతి స్ఫూర్తిదాయక ప్రయాణమిది!


చక్కటి ఉద్యోగాలను సైతం వదిలేసి.. సమాజంలో మార్పు దిశగా అడుగులు వేస్తున్న వారు ఎంతోమంది ఉన్నారు. ప్రగతి కూడా ఇదే కోవకు చెందుతుంది. సుమారు దశాబ్ద కాలం పాటు అడ్వర్టైజింగ్ కెరీర్‌లో రాణించిన ఆమె.. పలు ప్రముఖ ఏజెన్సీలకు వినూత్నంగా క్యాంపెయిన్స్ రూపొందించారు. తన క్రియేటివిటీతో ఈ రంగంలో మంచి పేరు సంపాదించుకుంది. అయితే తన బిజీ లైఫ్ స్టైల్ కారణంగా వ్యక్తిగత జీవితాన్ని చాలా మిస్సయ్యేదామె. ఈ ఉద్దేశ్యంతోనే తన కోసం కాస్త సమయం కేటాయించుకోవడానికి, తన కొడుకుతో సంతోషంగా గడపడానికి కొన్నేళ్ల పాటు కెరీర్‌కు విరామమివ్వాలనుకుంది ప్రగతి. ఈ ఆలోచనతోనే 2013లో తన ఉద్యోగానికి రాజీనామా చేసింది. జీవితం భోజనం చేసేటప్పుడు ఉల్లిపాయ వచ్చినా, కరివేపాకు తగిలినా పక్కన పెట్టేస్తుంటారు. చాలామంది. ఇక పిల్లలైతే మరీనూ! నచ్చదంటూ కొన్ని కాయగూరల్ని పూర్తిగా పక్కన పెట్టేస్తుంటారు. కాయగూరలు ఎలా పండుతాయి? వాటిని తినడం వల్ల ఆరోగ్యానికి చేకూరే ప్రయోజ నాలేంటి? ఈ విషయాలన్నీ ప్రయోగాత్మకంగా పిల్లలకు వివరించాలనుకున్నా. ఈ విధంగానే డాబాపై దాదా 35 రకాల పండ్లు, కాయగూరలు, ఆకుకూరలు.. స్థిరాస్తి సేంద్రియ పేరుతో శిక్షణలో సాగు చేయడం ప్రారంభించింది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది.

**మూడేళ్ల ప్రోగ్రామ్ !** అంతేకాదు.. చిన్నారులు మాటల కంటే చేతల ద్వారా ఎన్నో విషయాలు గుర్తుపెట్టుకుంటారని చెబుతున్న ప్రగతి.. ఆయా అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ఓ పాఠ్య ప్రణాళిక రూపొందించారు. మూడు సూత్రాలతో డిజైన్ చేసిన పూర్తి ప్రణాళిక ఇది. 'ఆలోచన, ప్రవర్తన, అవగాహన.. ఈ మూడు ప్రధాన సూత్రాలతో ఓ పాఠ్య ప్రణాళికను డిజైన్ చేశాను. మూడేళ్ల పాటు సాగే ఈ పాఠ్యాంశాల్లో భాగంగా.. తొలి ఏడాదంతా పర్యావరణం గురించి పిల్లలు లోతుగా ఆలోచించేలా, తెలుసుకునేలా చేస్తాం. వృక్షాలు, వాటి సీజనల్ దశలు, కీటకాలు, పర్యావరణ వ్యవస్థను సమన్వయం చేయడంలో వాటి పాత్రలు, సీజనల్‌గా పెరిగే మొక్కలు, నేల సారాన్ని పెంచడంలో వానపాములు.. వంటి విషయాలన్నీ చిన్నారులకు ప్రయోగాత్మకంగా బోధిస్తాం. ఇక రెండో ఏడాది వాళ్లే మొక్కలు నాటేలా, వాటిని సంరక్షించేలా, చీడపీడల నుంచి రక్షించేలా.. ఇలాంటివన్నీ వాళ్లే స్వయంగా చేసేలా శిక్షణ ఇస్తాం. అలాగే వ్యర్థాల కంపోస్ట్, డ్రిప్ ఇరిగేషన్. వంటి నేర్పును నేర్పిస్తాం. ఆపై మూడో దశలో పిల్లలే ఎడ్యుకేటర్‌గా మారతారు. మొదటి రెండు దశల్లో వారు నేర్చుకున్న సమాజంలో, తోటి పిల్లల్లో అవగాహన పెంచడమే మూడో దశ పాఠ్య ప్రణాళిక ముఖ్యోద్దేశం. ఇందులో భాగంగా స్కూళ్లు, కాలేజీలు, ఇతర వేదికలపై వర్క్‌షాప్‌లు, క్యాంపెయిన్స్, ప్రజెంటేషన్‌లు వంటి వాటిని ఏర్పాటుచేసి వాళ్లను ఈ దిశగా ప్రోత్సహిస్తాం. ఇలా చిన్నారులు మట్టి, నీళ్లు, పర్యావరణ ప్రాముఖ్యం.. మొదలైన అంశాల గురించి లోతుగా తెలుసుకోవడం వల్ల పెద్దయ్యాక వాళ్లే ఈ భూమిని రక్షించే బాధ్యత తీసుకోగలుగుతారు.. అంటూ తమ పాఠ్య ప్రణాళిక గురించి చెబుతారు.

**72 వేల మంది చిన్నారుల్లో.. !**
అయితే ఈ మూడేళ్ల పాఠ్య ప్రణాళికను 3-5 తరగతుల చిన్నారులకు మాత్రమే రూపొందించిన ప్రగతి.. ప్రకృతితో మమేకమయ్యేలా తాము నిర్వహించే ఇతర వర్క్‌షాప్‌లు, క్యాంపెయిన్స్‌లో అన్ని వయసుల చిన్నారులు పాల్గొనే అవకాశం కల్పిస్తోంది. ప్రస్తుతం ఢిల్లీలో సుమారు 22 స్కూళ్లతో కలిసి పనిచేస్తున్న ఆమె.. తన వేదికగా దాదాపు 72 వేల మంది చిన్నారుల్లో పర్యావరణ స్పృహ పెరిగింది.

# సిస్టమ్ వెలుతురు కళ్లపై ..

ప్రతి గంటకోసారి కుర్చీలోంచి లేచి అలా నాలుగు అడుగులు వేయాలన్నది తెలిసిందే కదా! కానీ చాలామంది ఉద్యోగినులు రోజు మొత్తంలో మరీ అవసరమైతే తప్ప సీటులోంచి లేవడానికి ఇష్టపడటం లేదట. తదేకంగా సిస్టమ్‌ని చూసీచూసీ సాయంత్రానికి కళ్లు లాగడం, మంటలు వగైరా! మీదీ అదే ఇబ్బందా? అయితే 20-20-20 సూత్రాన్ని పాటించేయండి. అసలు కళ్లార్పుతున్నారా.. గమనించుకోండి. పని హడావుడిలో ఇవేం పట్టించుకుంటాం అంటారా? సిస్టమ్ చూసేప్పుడు సాధారణంగానే కళ్లు ఆర్పడం మార్చిపోతుంటాం. దీంతో అవి పొడిబారి నొప్పులు, మండటం లాంటివి కనిపిస్తాయి. ప్రతి 20 నిమిషాలకు ఓసారి పని పక్కన పెట్టండి. కనీసం 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్లపాటు కళ్లార్పకుండా చూడండి. ఇలా చేస్తూ ఉంటే కళ్లకూ వ్యాయామం, విశ్రాంతీ దొరుకుతుంది. సమయం గుర్తుండదు అనిపిస్తే అలారం పెట్టుకున్నా సరే!". తరచూ తలనొప్పి, పనిపై దృష్టి పెట్టలేకపోవడం, మెడనొప్పి.. వగైరా వచ్చినప్పుడు తెగ ఇబ్బంది పడతాం కదా! నిజానికి కళ్లు మూసుకోండి. తర్వాత నెమ్మదిగా తెరిచి, అర నిమిషంపాటు ఆపకుండా కళ్లార్చాలి. అప్పుడు తేమ అంది ఉపశమనం కలుగుతుంది. . ప్రతి అరగంటకు ఓసారి సిస్టమ్ నుంచి కళ్లు మరల్చి, వేరే పనిమీద దృష్టిపెట్టండి. వీలుంటే గంటకోసారి అలా పక్కకు వెళ్లినా మంచిదే. కళ్లతోపాటు శరీరానికీ మేలు కలుగుతుంది. సమయం వృథా అనుకుంటాం కానీ, ఇలా చేయడం వల్ల మెదడూ శాంతపడుతుంది. కనీసం అయిదు నిమిషాలైనా అలా నడుస్తూ ఉండండి మరి. సిస్టమ్ నుంచి వచ్చే వెలుతురు, సన్నని అక్షరాలు కూడా కళ్లపై ప్రభావం చూపేవే ! కాబట్టి, వెలుతురు మరీ ఎక్కువ కాకుండా చూసుకోండి. అలాగే అక్షరాల సైజును పెంచుకోండి. చాలా వరకూ వాటిపై భారం తగ్గుతుంది.



# షాంపూ మారుస్తున్నారా ?

ప్రకటన చూసో.. ఫ్రెండ్స్ చెప్పారనో మార్చే ఉత్పత్తుల్లో షాంపూ కూడా ఒకటి. మీరూ తరచూ అలాగే చేస్తుంటారా? మరి ఈ తీరు మంచిదేనా?

ల కొంతమంది చూడండి.. ఒక్కసారి వేరే షాంపూతో తలస్నానం చేస్తే చాలు.. జుట్టంతా ఊడిపోతోంది అంటారు. ఒకేదాన్ని తలకు అలవాటు చేయడం వల్ల వచ్చే సమస్యే ఇది. అందుకే వేరేవీ అలవాటు చేయాలి. అలాగని తరచూ మారుస్తున్నా సమస్యే! తల పొడిబారడం, దద్దుర్లు వగైరా ఇబ్బంది పెడతాయి.

- ఈ షాంపూ పడట్లేదు. రెండు మూడుసార్లు వాడగానే ఈ నిర్ణయానికి వచ్చేస్తారు చాలామంది. కొత్తదానికి అలవాటు పడటానికి మాడుకీ కాస్త సమయం పడుతుంది. కాబట్టి, వాడినరోజే ఫలితం కనిపించాలన్న తొందరొద్దు. కొద్దిరోజులు వాడాక కానీ ఏ నిర్ణయానికీ రావొద్దు.
- మాటిమాటికీ షాంపూలు మారిస్తే, మాడుపై చర్మంలో పిహెచ్ స్థాయులు పడిపోతాయి. సహజనూనె ఉత్పత్తిలో ఇబ్బంది ఏర్పడుతుంది. ఫలితమే తలలో యాక్నే, చుండ్రు, దురద వంటి సమస్యలు. అంతేకాదు కురులూ నిర్జీవంగా తయారవుతాయి. కాబట్టి, కొనే ముందే అవసరాలను ఓసారి గమనించుకోండి. ఒక్కోసారి కాలాన్ని బట్టి, చుండ్రు, కురులకు వేసిన రంగు పోకుండా ఉండటం వంటి ప్రత్యేక కారణాల రీత్యా అవసరాలు మారుతుంటాయి. అలాంటప్పుడు మార్చొచ్చు. అయితే ఎంచుకున్నదేదైనా కృత్రిమ పరిమళాలు, సల్ఫేట్లు, పారాబెన్స్ లేని రకాలకే ప్రాధాన్యమిస్తే మంచిది.



# అభిరుచులు కలిస్తేనే పెళ్లి !

ఒకప్పుడు పెళ్లంటే అటు ఏడు తరాలు... ఇటు ఏడు తరాలు చూసేవారట. రానురానూ అంతస్తులు, అభిరుచులు, అలవాట్లు... ఇలా ఎన్నో చేరుతూ వచ్చాయి. తాజాగా అమ్మాయిలు కోరుకుంటున్నారో తెలుసా? తినే ఆహారమూ కలవాలి అనుకుంటున్నారు. దానిలో కొత్త, చర్యం ఏముంది అనుకుంటున్నారేమో! వాళ్లేమీ శాకాహారం, మాంసాహారం, వీగన్... ఇలా విస్తేనే చాలనుకోవట్లేదు. ఇప్పుడు వాళ్ళు మాంసాహారులనుకోండి... సోమవారం తినరనుకోండి. రోజు చేసుకోబోయే వ్యక్తీ తినకూడదు. కొన్నిరకాల కూరలు తినరనుకోండి... వాళ్లూ తినొద్దు. క్షుణ్ణంగా చూస్తున్నారట. ఎందుకిలా అంటే.. ఖినాకు నచ్చిందొకటి, భర్తకోసం మరొకటి మాలి. ఇంకా అతని అమ్మానాన్నలూ ఉంటే వాళ్లకోసమూ చేయాలి. అన్నీ చేయలేను అనిపిస్తే ఇష్టాలను కాదనలేం కదా! అందుకోసం నాకు నచ్చినవే పక్కన పెట్టాలి. అప్పుడు నన్ను నేను 'తాను కదా' అని సమాధానం ఇస్తున్నారు. అంతేకాదు, భోజన సమయమంటే కుటుంబమంతా ఒక్కచోట చేరే ప్రదేశం. అందరూ ఆస్వాదించినప్పుడే ఆనందం. నిజానికి దీన్ని అనుబంధాలను పెంచుకునే సమయంగానూ చెబుతారు. అలాంటప్పుడు నచ్చని వాసనలు పక్కనుంచి వస్తోంటే ప్రేమగా మాటలు ఎం చెప్పగలం? అంటే తెలియకుండానే దూరం పెరుగుతున్నట్లేగా అంటున్నారు. అదే అంతా చక్కగా కలిసి వండుకోవచ్చు. కొత్త రుచులు వెతకొచ్చు, ఊసులూ కలబోసుకోవచ్చు. వీరి మధ్య అనుబంధమూ పెరుగుతుంది. లేదంటే గొడవలే కదా! చిన్న అంశమే అని మనం తోసిపుచ్చేది ఎన్ని సమస్యలకు కారణమవుతుందో! అలాంటప్పుడు దాన్ని పట్టించుకోకుండా ఉండగలం అంటున్నారు నేటి యువతులు. నిజమే అనిపించట్లేదూ?



# కొన్ని పూలు పూజకు అనర్హం

మొగలి, బంతి, కేతకి పుష్పాలు పూజకు పనికిరావు. వీటికి శాపం ఉందనేది పురాణ కథను యజమాని అనుమతి తీసుకోకుండా వారి ఇళ్లు లేదా తోటల నుంచి కోసిన, కింద పడిన, చూసిన, కడిగిన, ఎడమచేత్తో కోసిన, రేకలు విడదీసిన, వాడిపోయిన, పాడైపోయిన, పొర ఒకసారి ధరించిన కుసుమలను పూజకు ఉపయోగించకూడదని పౌరాణిక గ్రంథాలు పేరొందిన కుసుమలను పూజించకూడదని పౌరాణిక గ్రంథాలు పూజించకుండా నేల రాలిన తర్వాత చెట్టు నుంచి కొయ్యకు నేల రాలిన తర్వాత పూజించాలి. పారిజాత చెట్టును శ్రీకృష్ణుడు స్వర్గం నుంచి తీసు కొచ్చాడని, ఈ దేవతా వృక్షాలు కోయకూడదని పెద్దలు చెబుతారు. ఆకర్షణీయంగా అందంగా కనిపించని పూలను పూజకు వినియోగించకూడదు. ఇలాంటి పూలతో పూజించినా ఆ పూజ ఫలితాన్నివ్వదు. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాల తర్వాత పుష్పయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పాదాల నుంచి హృదయం వరకూ వివిధ రకాల పూలను శాస్త్రోక్తంగా సమ పూజించే ప్రక్రియనే పుష్పయాగం అంటారు. ఆ ఏడు కొండల స్వామికి ప్రతి గురు వారం పూజానంతరం ఆపాద మస్తకం పూల దండలతో వెంకరించి పూలంగి సేవ చేస్తారు. మంత్రాలనే అంశాలను స్తుతించడమే మంత్రపుష్పం. చేతినిండా కుసుమాలతో వేద మంత్ర పఠనం చేస్తారు. కాబట్టి దీనికి మంత్ర పుష్పం అనే పేరు స్థిరపడింది. తర్వాత మనసులోని కోరికలను వ్యక్తీకరిస్తూ పుష్పాలను భగవంతుడికి సమర్పిస్తారు. దైవం మనకు ప్రసాదించిన అనేక సంపదలు, ఆశీస్సులకు ప్రతిగా కృతజనక్షతలు తెలపడమే మంత్రి పుష్ప పఠన ఉద్దేశం. కేరళ వాసుల ఓనం పండుగలో వివిధ ప్రాంతాల నుంచి అనేక రంగుల పువ్వులను సేకరించి తివాచీలా అమర్చడం ఆనవాయితీ. బతుకమ్మ పండుగలో పూల అమరిక, అలంకరణలదే ప్రధాన ప్రాత. సంక్రాంతి పండుగలోనూ ఇళ్లూ వాకిళ్లూ, ద్వారబంధాలు, ముంగిళ్లు, అరుగులు.. ఎటు చూసినా పుష్పాలు శోభిస్తూ భక్తిని ప్రేరేపి స్తాయి. అయ్యప్ప పడిపూజ, గౌరమ్మ సంబరాలు, వీరభద్రుని వేడుకలు.. ఏ ఆధ్యాత్మిక సందర్భమైనా పూలకే పెద్దపీట. దైవానికి పువ్వులు సమరినపంచడం అంటే.. హృదయాన్ని నివేదించ డమే. భగవంతుడికి ఏమిచ్చినా తక్కువే నన్న అపారభక్తితో దైవికమైన పూలను అర్పించి

ఆధ్యాత్మికం

# సిజేరియన్ తర్వాత జాగ్రత్తలు!



ఈ రోజుల్లో సిజేరియన్ డెలివరీలు సర్వసాధారణమైపోయాయి. నార్మల్ డెలివరీలో నొప్పుల్ని భరించలేకో, ఇతర అనారోగ్యాల వల్లో.. ఇలా కారణమేదైనా సి-సెక్షన్ డెలివరీల వైపే మొగ్గు చూపుతున్నారు కొందరు మహిళలు. అయితే సిజేరియన్ తర్వాత కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని, ఆ తర్వాత కూడా దీర్ఘకాలంలో పలు అనారోగ్యాలు తలెత్తే అవకాశాలు ఉంటాయని కొంతమంది భావిస్తుంటారు. కానీ డెలివరీ తర్వాత కొన్ని జాగ్రత్తలు పాటిస్తే సిజేరియన్ నొప్పుల నుంచి త్వరగా కోలుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**విశ్రాంతిని మించింది లేదు...** సిజేరియన్ తర్వాత తల్లులు ఎంత విశ్రాంతి తీసుకుంటే అంత త్వరగా కోలుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. కుట్లపై ఒత్తిడి పడకుండా అవి త్వరగా మానిపోవడానికి ఇది దోహదం చేస్తుందట! అయితే కొత్తగా తల్లైన వారికి రోజులో చాలా సమయం పాపాయితోనే సరిపోతుంది. వారికి పాల్విడం, డైపర్లు/దుస్తులు మార్చడం, వారిని నిద్రపుచ్చడం, ఇలా వారు నిద్రపోయినప్పుడు ఇంటిపని ఏదైనా ఉంటే చేసుకోవడం.. ఇలా ఈ పనులతోనే రోజంతా బిజీబిజీగా గడిచిపోతుంది. ఇక నిద్రపోవడానికి సమయమెక్కడిది? అని చాలామంది తల్లులు ఆందోళన చెందుతుంటారు. దీంతో వారిలో మానసిక ఒత్తిడి పెరుగుతుంది. ఇది ఇటు బాలింతలకు, అటు శిశువుకు.. ఇద్దరికీ మంచిది కాదు. కాబట్టి తల్లైన తొలినాళ్లలో నిద్రలేమిని, ఒత్తిడిని జయించాలంటే ఇతర పనులు పక్కన పెట్టి పాపాయి నిద్రపోయినప్పుడే తల్లులూ నిద్రకు ఉపక్రమించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఇలా ఈ సమయంలో ఎక్కువ సమయం విశ్రాంతి తీసుకోవడం వల్ల దీర్ఘకాలంలో నడుం నొప్పి సమస్య కూడా రాకుండా జాగ్రత్తపడచ్చట!

**పాలిస్తే కోలుకుంటారు...** పాలిచ్చే ప్రక్రియ కొత్తగా తల్లైన మహిళలకు ఎంతో ప్రయోజనకరం అంటున్నారునిపుణులు. ప్రసవానంతరం పెరిగిన బరువు తగ్గడం దగ్గర్నుంచి కుట్లు త్వరగా మానిపోవడానికి, తిరిగి సౌందర్యాన్ని పెంపొందించుకోవడానికి, వెంటనే మళ్లీ గర్భం ధరించకుండా ఉండడానికి.. ఇలా ఎలా చూసినా బ్రెస్ట్ ఫీడింగ్ బాలింతలకు ఎంతో మేలు చేస్తుంది. అయితే పిల్లలకు పాలిచ్చే క్రమంలో తల్లులు కూర్చునే పొజిషన్ కూడా ఇక్కడ కీలకమే అంటున్నారు నిపుణులు. ఇందులో భాగంగా ముందుకి, వెనక్కి వంగిపోకుండా నిటారుగా కూర్చొని చిన్నారికి పాలివ్వాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల సిజేరియన్ కారణంగా దీర్ఘకాలంలో నడుంనొప్పి రాకుండా జాగ్రత్తపడచ్చట! ఇక ఈ క్రమంలో మీకు, మీ చిన్నారికి సౌకర్యవంతంగా ఉండడం కోసం నిపుణుల సలహా మేరకు ఫీడింగ్ పిల్లోను కూడా వాడచ్చట!



**పోషకాహారం కావాల్సిందే...** సిజేరియన్ తర్వాత ఇది తినకూడదు. అది తాగకూడదు. అన్న నియమనిబంధనలు ఇప్పటికీ చాలా ఇళ్లలో ఉండడం మనం చూస్తూనే ఉంటాం. అయితే పాలిచ్చే తల్లులకు ఎలాంటి పథ్యాలు అవసరం లేదని డాక్టర్లు చెబుతున్నారు. గర్భిణిగా ఉన్న సమయంలో సంపూర్ణ పోషకాలు లభించే పదార్థాలన్నీ ఎలాగైతే తీసుకుంటారో ప్రసవానంతరం కూడా అవే ఆహార నియమాలు పాటించాలని, తద్వారా సిజేరియన్ నొప్పుల నుంచి త్వరగా కోలుకోవచ్చని సలహా ఇస్తున్నారు. అలాగే పాలు ఎక్కువగా ఉత్పత్తి కావడం కోసం ఆకుకూరలు, వెల్లుల్లి, కోడిగుడ్లు, పాలు, పాల పదార్థాలు, మాంసం, ఓట్‌మీల్, సోంపు.. వంటివన్నీ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ముఖ్యం. ఇక సిజేరియన్ కారణంగా శరీరం కోల్పోయిన నీటి స్థాయుల్ని తిరిగి భర్తీ చేసుకోవడానికి పాల ఉత్పత్తికి బాలింతలు రోజుకు ౦ండు నుంచి మూడు లీటర్ల నీరు తాగడం మంచిదట!

# బజ్జీ బోండా పౌడర్ ఇలా !

మిర్చి బజ్జీ, అరటికాయ బజ్జీ లాంటివి పిల్లలూ పెద్దలూ అందరికీ నచ్చేస్తాయి. అందుకోసం పిండి సిద్ధంగా ఉందనుకోండి. పని మరింత సులువవుతుంది. ఈ మిక్స్ కోసం శనగపిండి కప్పు, బియ్యప్పిండి అర కప్పు, సోంపూ పొడి చెంచా, కశ్మీరీ రెడ్ పౌడర్ 2 చెంచాలు, పసుపు, డ్రై జింజర్ పౌడర్, బేకింగ్ సోడా అర చెంచా చొప్పున, ఇంగువ పావు చెంచా, రుచికి తగినంత ఉప్పు తీసుకోవాలి. మిక్సింగ్ బౌల్‌లో శనగ పిండి, బియ్యప్పిండి, కారం, ఉప్పు, సోంపు పొడి, పసుపు, డ్రై జింజర్ పౌడర్, బేకింగ్ సోడా, ఇంగువ వేసి మిక్స్ సాయంతో బాగా కలపాలి. ఈ పౌడర్‌ను తడిలేని సీసాలో భద్రం చేసుకోవాలి. ఈ కొలతల ప్రకారం ఎక్కువ మోతాదులోనూ కలపవచ్చు. రెండు మూడు వారాలు నిలవుంటుంది. ఇంకా ఎక్కువ కాలం కావాలనుకుంటే ఫ్రిజ్‌లో ఉంచాలి. తగినన్ని నీళ్లతో మరీ గట్టిగా, మరీ జారుగా లేకుండా పిండి కలపాలి. ఇక బంగాళదుంప, వాముకు, తమలపాకు, అరటికాయ.. ఇలా వేటితోనైనా బజ్జీలు వేసుకోవచ్చు.



# ఉమన్స్ ఛాంపియన్స్ లీగ్‌లో తూర్పు బెంగాల్ డ్రా



**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి ఉమన్స్ ఛాంపియన్స్ లీగ్ 2025-26లో గ్రూప్ బి లో తూర్పు బెంగాల్ డ్రా అయింది. గురువారం జరిగిన ఈ డ్రాలో నాలుగు గ్రూపులుగా విభజించబడిన 12 క్లబ్‌లు పాల్గొన్నాయి. వుహాన్ జియాంగ్డా ఉమెన్స్ ఎఫ్‌సి (చైనా), హో చి మిన్ సిటీ ఉమెన్స్ ఎఫ్‌సి (వియత్నాం), మరియు ఐఎస్‌పిఇ డబ్ల్యుఎఫ్‌సి (మయన్మార్) గ్రూప్ దశకు ఆతిథ్య జట్లుగా నిర్ధారించబడ్డాయి. తూర్పు బెంగాల్ గ్రూప్ మ్యాచ్‌లను వుహాన్‌లో ఆడుతుంది. గత నెలలో కంబోడియాలోని నమ్ పెన్‌లో జరిగిన ప్రాథమిక దశలో కోల్‌కతా జట్టు గ్రూప్ ఇ లో అగ్రస్థానంలో నిలిచి అర్హత సాధించింది. ఉగాండా ఫార్వర్డ్ ఫాజిలా ఇక్వాపుట్ చేసిన స్ట్రైక్ తో ఫ్నోమ్ పెన్ క్రౌన్ ఎఫ్‌సి పై 1-0 తేడాతో విజయం సాధించి తమ ప్రచారాన్ని ప్రారంభించిన రెడ్ అండ్ గోల్డ్ బ్రిగేడ్, హాంకాంగ్ చైనాకు చెందిన కిచీ ఎస్సిని 1-1 తో డ్రాగా ముగించింది. ఆ మ్యాచ్ తొమ్మిదవ నిమిషంలోనే సంగీత బాస్ఫోర్ గోల్ చేసి, తూర్పు బెంగాల్ వారికి అవసరమైన పాయింట్‌ను సాధించింది. గత సీజన్‌లో తొలిసారిగా ఆడిన ఎఎఫ్‌సి ఉమెన్స్ ఛాంపియన్స్ లీగ్‌లో ఇది కేవలం రెండవ ఎడిషన్ మాత్రమే. ఒడిశా ఎఫ్‌సి ప్రారంభ ఎడిషన్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించినా, గ్రూప్ దశకు చేరుకుని నిష్క్రమించింది. ఆసియాలోనే అతిపెద్ద మహిళా ఫుట్‌బాల్ వేదికపై భారత క్లబ్‌లు వరుసగా రెండుసార్లు ఆడటం తూర్పు బెంగాల్‌కు గుర్తింపు తెచ్చింది.




# వరల్డ్ బాక్సింగ్‌లో.. సెమీస్‌కు పూజా

**న్యూఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ బాక్సర్ పూజా రాణి సెమీస్‌కు చేరి పతకం ఖాయం చేసుకుంది. ఇదే సమయంలో క్వార్టర్ ఫైనల్స్‌లో అభినాష్ జామ్వాల్, జార్జియాకు చెందిన ఒలింపిక్ కాంస్య పతక విజేత లాషాపై ఓడిపోవడంతో భారత్ పురుష బాక్సర్ల ప్రచారం ముగిసింది. మహిళల 80 కిలోల విభాగంలో పోలాండ్‌కు చెందిన ఎమిలియా కోటర్స్కాపై ఘన విజయం సాధించి పూజా సెమీ ఫైనల్‌కు చేరుకుంది. మొదటి రౌండ్‌లో బై పొందిన 34 ఏళ్ల పూజా క్వార్టర్ ఫైనల్స్‌లో టీనేజర్ కోటర్స్కను 3-2 తేడాతో ఓడించడానికి తన అపారమైన అనుభవాన్ని ఉపయోగించింది. ఈ విజయంతో, రెండుసార్లు ఆసియా ఛాంపియన్ అయిన పూజా, జైస్మిన్ లంబోరియా (57 కిలోలు), నూపూర్ షెయోరాన్ (80+కిలోలు)లతో కలిసి ఈ టోర్నమెంట్‌లో భారతదేశానికి పతకాలు ఖాయం చేసింది.



# భారత్‌పై టి20ల్లో అత్యల్ప స్కోరుకు ఆలౌట్

## యుఎఇతో పాటు, న్యూజిలాండ్, ఐర్లాండ్..

## మూడు జట్లు డబుల్ డిజిట్‌కే ఔట్

**న్యూఢిల్లీ:** ఆసియా కప్-2025, దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో యునైటెడ్ ఆరబిక్ ఎమిరేట్స్ (యుఎఇ) బ్యాటింగ్‌పై బౌలర్లు ఆధిపత్యం చెలాయించడంతో టీమ్ ఇండియా తమ ఆసియా కప్ 2025 ప్రయాణాన్ని బలమైన ప్రదర్శనతో ప్రారంభించింది. టీమిండియా బౌలర్ల దెబ్బతో కేవలం 13.1 ఓవర్లలో 57 పరుగులకు యుఎఇ ఆలౌట్ అయింది. పురుషుల టి20ల్లో భారత్‌పై చేసిన అత్యల్ప స్కోరుగా ఇది రికార్డయింది. యుఎఇ 26/0 నుండి 57 పరుగులకే ఆలౌట్ కావడంతో, భారత్ కేవలం 31 పరుగులు మాత్రమే ఇచ్చి అన్ని 10 వికెట్లను తీసింది. కుల్దీప్ యాదవ్, శివం దుబే కలిసి ఏడు వికెట్లు పడగొట్టగా, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా కూడా తలో వికెట్ పడగొట్టారు. భారత్ 58 పరుగుల లక్ష్యాన్ని చేరుకునే సమయానికి ఇంకా 93 బంతులు మిగిలి ఉన్నాయి. అయితే భారత్‌పై టీ20ల్లో అత్యల్ప స్కోరుకు ఆలౌటైన జట్లు మరికొన్ని ఉన్నాయి. ఇవి కూడా కేవలం డబుల్ డిజిట్‌కే పరిమితమయ్యాయి. యుఎఇ తో పాటు, ఇలా టీ20ల్లో భారత్‌పై ఇప్పటి వరకూ మూడు జట్లు న్యూజిలాండ్, ఐర్లాండ్ కూడా స్వల్ప స్కోరుకే పరిమితమయ్యాయి. దీనికి ముందు భారత్‌పై జరిగిన అత్యల్ప టీ 20 స్కోరు 2023 ఫిబ్రవరిలో అహ్మదాబాద్‌లో న్యూజిలాండ్ చేసిన 66 పరుగులకే పరిమితమైంది. ఆ మ్యాచ్‌లో ప్రస్తుత వైస్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ అజేయంగా 126 పరుగులు చేశాడు. హార్దిక్ పాండ్యా నాలుగు వికెట్లు తీసి కివీస్‌ను కేవలం 66 పరుగులకే ఆలౌట్ చేయడంలో సహాయపడ్డాడు. అలాగే భారత్, ఐర్లాండ్ మధ్య జరిగిన సిరీస్‌లో మూడో అత్యల్ప స్కోరు నమోదైంది. మొదటి టీ20 టీమిండియా, ఐర్లాండ్ మధ్య స్పష్టమైన తేడాను చూపించింది, కానీ రెండవ మ్యాచ్ ఆ తేడా ఎంత పెద్దదో చూపించింది. పూర్తి మలాహైడ్ స్టేడియంలో 9,000 మంది అభిమానుల ముందు, ఐర్లాండ్ భారత బౌలర్ల చేతిలో కుప్పకూలిపోయింది. దీంతో ఐర్లండ్ మూడవ అత్యల్ప టీ20 స్కోరుకు ఆలౌట్ అయింది.

# మహిళల హాకీ ఆసియా కప్‌లో భారత్ తొలి ఓటమి



**న్యూఢిల్లీ:** మహిళల హాకీ ఆసియా కప్-2025, సూపర్ 4లో భారత్ అజేయ ప్రస్థానానికి చైనా ముగింపు పలికింది. మహిళల ఆసియా కప్‌లో భాగంగా హాంగ్జౌలో గురువారం జరిగిన రెండో సూపర్ 4 పూల్ మ్యాచ్‌లో భారత మహిళల హాకీ జట్టు 1-4 తేడాతో ఆతిథ్య చైనాతో ఓడిపోయింది. భారత్ తరపున ముంతాజ్ ఖాన్ (38వ నిముషం) ఏకైక గోల్స్ సాధించగా, చైనా తరపున జూ మీరోంగ్ (4,56), చెన్ యాంగ్ (31), టాన్ జిన్జువాంగ్ (47) గోల్స్ చేశారు. ఉత్కంఠభరితంగా సాగిన మొదటి క్వార్టర్ 4వ నిమిషం ప్రారంభంలోనే జూ మీరోంగ్ (4) భారత్ సేవ్ తర్వాత రీబౌండ్‌ను సాధించడంతో చైనా తొలి గోల్‌ను సాధించింది. భారత్ సమం చేయడానికి ప్రయత్నించి విఫలమైంది. మొదటి పెనాల్టీ కార్నర్ 10వ నిమిషంలో వచ్చినా చైనీస్ రషర్లు దాన్ని విఫలం చేశారు. రెండవ క్వార్టర్‌లో ఎండ్ టు ఎండ్ యాక్షన్‌లో ఇరు జట్లు గోల్ చేయలేకపోయాయి. 27వ నిమిషంలో మరో పెనాల్టీ కార్నర్ గెలిచినప్పటికీ, భారత్ బ్రేక్‌లోకి ఒక గోల్ వెనుకబడి వెళ్ళింది. మూడవ క్వార్టర్ మొదటి నిమిషంలో చైనా గోల్‌తో ఆధిక్యాన్ని పెంచుకుంది. బంతిని చెన్ యాంగ్ (31) కు భారత్ సులభంగా అందించింది. ముంతాజ్ ఖాన్ (38) భారత్ తరపున అద్భుతమైన ఫీల్డ్ గోల్ చేసి లోటును తగ్గించింది. చివరి క్వార్టర్‌ను చైనా డిఫెండర్ స్టిక్ నుండి డిఫ్లెక్షన్ ద్వారా టాన్ జిన్జువాంగ్ (47) ద్వారా పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చింది. 56వ నిమిషంలో జూ మెయిరోంగ్ (56) మరో ఫీల్డ్ గోల్ చేసి మ్యాచ్‌ను ముగించి, మహిళల ఆసియా కప్ ఫైనల్‌కు చేరుకుంది.

# లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ




**ముంబయి, సెప్టెంబరు 11:** దేశీయ బెంచ్ మార్క్ సూచీలు గురువారం లాభాల్లో ముగిశాయి. ఆగస్టు 21 తర్వాత తొలిసారిగా నిఫ్టీ 25వేల పాయింట్ల ఎగువన ముగిసింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,217.30 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత కోలుకుంది. ఈ క్రమంలో ఇంట్రాడేలో 81,216.91 పాయింట్ల కనిష్టానికి చేరుకున్న సెన్సెక్స్.. 81,642.22 పాయింట్ల గరిష్టానికి చేరుకుంది. చివరకు 123.58 పాయింట్ల లాభంతో 81,548.73 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 32.40 పాయింట్లు లాభపడి.. 25,005.50 వద్ద ముగిసింది. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఫ్లాట్ నోట్‌లో ముగిశాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, పవర్ గ్రిడ్ నిఫ్టీలో ప్రధాన లాభాలను ఆర్జించగా, బజాజ్ ఆటో, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, విప్రో, టైటాన్ కంపెనీ నష్టాలను చవిచూశాయి. ఇంధనం, పీఎస్‌యూ బ్యాంక్, ఫార్మా, చమురుగ్యాస్, మీడియా 0.5శాతం నుంచి ఒకశాతం వరకు పెరిగాయి. ఐటీ ఇండెక్స్ 0.5శాతం పతనం కాగా ఆటో ఇండెక్స్ 0.3శాతం దిగజారింది. రంజిత్‌నగర్ ప్లాంట్‌లో గ్యాస్ లీక్ సంఘటన కారణంగా గుజరాత్ ఫ్లోరోకెమికల్స్ షేర్లు 3శాతం తగ్గాయి. కల్పతరు ప్రాజెక్ట్స్ షేర్లు 2.4శాతం లాభపడ్డాయి. రూ.2,720 కోట్ల విలువైన ఆర్డర్లు వచ్చాయి. ఇన్ఫోసిస్ షేర్లు 1.4శాతం పడిపోయాయి. బైబ్యాక్ కోసం బోర్డు సమావేశం జరగడానికి ముందే ఎంపీపీఎంసీఎల్ నుంచి అనుమతులు అందుకున్నప్పటికీ అదానీ పవర్ షేర్లు 1.5శాతం తగ్గాయి.

# ఆల్‌టైమ్ కనిష్టానికి డాలర్ వర్సెస్ రూపాయి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:** డాలరుతో రూపాయి మారకం విలువలు ఇప్పటికీ ఆల్‌టైమ్ కనిష్టంలోనే కొనసాగుతునాననయి. గురువారం రూపాయి మారకం విలువలు 0.39శాతం క్షీణించి 88.4425 వద్ద నడిచాయి. అంతకుముందురోజు డీల్‌లో 88.10గా నడిచిన రూపాయి గత శుక్రవారం అత్యంత కనిష్టంగా 88.36 రూపాయలుగా చెలామణి అయితే గురువారం మాత్రం 88.44 రూపాయలుగా నడిచింది. భారత ఉత్పత్తులపై అమెరికా సుంకాలు ఇందుకు ప్రభావం చూపించాయి. దీనికితోడు ఇన్వెస్టర్లలో నమ్మకం క్షీణించడం కూడా తోడయింది. ఆసియా కరెన్సీలతో పోలిస్తే భారత్‌రూపాయి గణనీయంగా క్షీణించింది. విదేశీ ఇన్వెస్టర్లు 11.7 బిలియన్ డాలర్లు భారత్ డెట్, ఈక్విటీ మార్కెట్లనుంచి విత్‌డ్రాచేయడం కూడా రూపాయి క్షీణతపై ప్రభావంచూపించింది. భారత్ వాణిజ్య ఔట్‌లుక్‌పై ట్యారిఫ్ ఎఫెక్ట్ తీవ్రంగా ఉంటుందన్నది అంచనా. వీటినుంచి అధిగమించేందుకు పిఎం మోడీ వినియోగరంగ పన్నులను తగ్గించారు. జిఎస్టీని హేతుబద్ధీకరించారు. భారత ఎగుమతిదారులు తమ ఫ్యూచ్‌ఆర్డర్లపైనే ఎక్కువ కలవరం వ్యక్తంచేస్తున్నారు. రూపాయి క్షీణతను కట్టడిచేసేందుకు ఆర్బీఐ రంగంలోకి దిగింది. డాలర్ల విక్రయానికి ప్రత్యేక కౌంటర్ తెరిచింది.

# 66.7% క్షీణించిన పతంజలి ఫుడ్స్



**చెన్నై, సెప్టెంబరు 11:** పతంజలి ఫుడ్స్ షేర్లు 66.7శాతం క్షీణించాయి. కంపెనీ 2:1 బోనస్ ప్రకటన ప్రభావం షేర్లపై చూపించింది. అయితే ఇది కేవలం సాంకేతిక సర్దుబాటువల్లనే జరిగిందని, బోనస్ జారీకి సంబంధించి కూడా కొంత తోడయినట్లు మార్కెట్‌నిపుణులు చెపుతున్నారు. ఈ క్షీణత కంపెనీ విలువపైనా, మార్కెట్ విలువలపైనా చూపించదని ధీమా. వాటాదారులకు ప్రనతి ఒక్కషేరుకు మూడు షేర్లు లభిస్తాయి. దీనితో షేర్‌కౌంట్‌లో ఈ ప్రభావంచూపించిందని, అందువల్లనే తొలుతకొంత క్షీణతనమోదుచేసిందని అంచనావేస్తున్నారు. అయితే పతంజలి ఫుడ్స్ మార్కెట్ విలువలపై ఎలాంటి ప్రభావం లేదని, యధాతథంగా కొనసాగుతున్నట్లు కంపెనీ వివరించింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఎక్కువమంది చేరడం, స్టాక్ లభ్యతను పెంచడంకోసమే ఇలా షేర్లను విభజించినట్లు తెలుస్తోంది. కంపెనీ పరంగా ఇన్వెస్టర్లను గణనీయంగా పెంచుకోవాలని, ప్రత్యేకించి రిటైల్ ఇన్వెస్టర్లను ప్రోత్సహించాలనిచూస్తోంది. అయితే మార్కెట్ విశ్లేషకులు మాత్రం కార్పొరేట్‌ప్రణాళికల్లో సర్వసాధారణమని, ఇన్వెస్టర్లలోఆసక్తిని పెంచేందుకు కంపెనీలు ఈ విధానం అనుసరిస్తాయని చెపుతున్నారు. ఇలా భారీ ఎత్తున దీర్ఘకాలిక ప్రణాళికల్లో స్వల్పకాలిక అనిశ్చితి అంచనా ట్రేడింగ్ తప్పదని చెపుతున్నారు. పతంజలి ఫుడ్స్ దీర్ఘకాలిక పరిస్థితులను పరిశీలించాలని, మార్కెట్ వ్యూహాలు కూడా ఇందుకు ముఖనయంగా చెపుతున్నారు.

# 4.61 ఎకరాలు రూ.3472 కోట్లు

## విస్తరణకోసం కొనుగోలుచేసిన ఆర్బీఐ

**ముంబయి, సెప్టెంబరు 11:** దేశ ఆర్థిక రాజధానిలో ఆర్బీఐ తన స్థిర ఆస్తుల వ్యూహాన్ని మరింతగా విస్తరించుకుంది. ముంబై మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఎంఆర్‌సిఎల్) నుండి దక్షిణ ముంబై నారిమన్ పాయింట్ వద్ద ఉన్న 4.61 ఎకరాల భూమిని రూ.3,472 కోట్ల భారీ



మొత్తం చెల్లించి కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. ఈ ఏడాది దేశంలో జరిగిన అతిపెద్ద భూ ఒప్పందాలలో ఇది ఒకటిగా చెప్పుకోవచ్చు. ఈ భూమి ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వ సచివాలయం, బాంబే హైకోర్టు, అనేక ప్రముఖ కార్పొరేట్ కార్యాలయాలకు సమీపంలో వ్యూహాత్మక పాయింట్ గా ఉంది. దీని దీర్ఘకాలిక సంస్థాగత విలువ అధికంగా ఉండటమే ఈ ఒప్పందాన్ని విశేషంగా మార్చిందని చెప్పుకోవచ్చు. 1970ల ప్రారంభం నుండి వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నారిమన్ పాయింట్‌లో ఈ భూమిని మొదటిసారిగా బ్లాక్‌లో వేలం వేయడం గతంలో అరుదైన విషయం. గత సంవత్సరం ఈ భూమిని గ్లోబల్ టెండర్ ద్వారా విక్రయించాలని మెట్రోరైల్ నిర్ణయించింది. అయితే 2023 జనవరిలో కేంద్ర బ్యాంకు తన ప్రధాన కార్యాలయ విస్తరణకు ఈ ప్లాట్‌ను కొనుగోలు చేయాలనే ఆసక్తిని వ్యక్తం చేయడంతో మెట్రోరైల్ ఆ టెండర్ ప్రక్రియను రద్దు చేసింది. దీనిపై అధికారిక ప్రక్రియలు త్వరితంగా పూర్తయ్యాయి. ఆర్బీఐ మ్యాట్రిక్స్ ద్వారా అందిన పత్రాలు ప్రకారం.. ఈ లావాదేవీకి రూ.208 కోట్లకు పైగా స్టాంప్ డ్యూటీ కూడా చెల్లించడం జరిగింది. ఇప్పటికే ముంబైలో మింట్ రోడ్ ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉండటమే కాక, నూతనంగా పొందిన నారిమన్ పాయింట్ ప్లాట్‌ను సంస్థాగత అవసరాల కోసం అభివృద్ధి చేయాలని ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత ఆర్బీఐ దేశ ఆర్థిక కేంద్రంలోని ప్రాముఖ్యతను మరింత బలోపేతం చేయనున్నది.ఎంఎఆర్‌సిఎల్ ఈ ఒప్పందంతో తన వ్యూహాన్ని అమలు చేస్తూ, ముంబైలోని ముఖ్యమైన భూభాగాలను వాణిజ్య ఆస్తులుగా మార్చి ఆదాయాన్ని సాధించేందుకు ముందుకొచ్చింది. హైదరాబాద్ నుంచి అమరావతికి హై స్పీడ్ రైలు, మూడు నగరాలకు బుల్లెట్ రైలు కారిడార్లకు కేంద్రం సుముఖత రైల్వే విస్తరణ ప్రాజెక్టులను ప్రణాళికాబద్ధంగా అమలు చేయడంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఎంఎంఆర్‌సిఎల్, నారిమన్ పాయింట్ వంటి ప్రీమియం స్థలాలను ఖాళీగా ఉంచకుండా వాటి వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడానికి చర్యలు చేపట్టింది. ప్రస్తుతానికి ఈ ఆర్బీఐ ఒప్పందం భారత్‌లోని అత్యంత ఖరీదైన కమర్షియల్ రియల్ ఎస్టేట్ మార్కెట్లలో ఒకటిగా పరిగణించబడుతోంది. బాంద్రాకుర్లా కాంప్లెక్స్, లోయర్ పార్లే వంటి కొత్త వ్యాపార జిల్లాలు అభివృద్ధి చెందుతున్నప్పటికీ, నారిమన్ పాయింట్ ప్రీమియం తన స్థానాన్ని దృఢంగా నిలబెట్టుకుంటోంది.







Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.